Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

సంపుటి : 01 సంచిక : 66 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 06-3-2025 పేజీలు : 12 వెల : 2/-

## ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?: వైసీపీపై షర్మిల ఫైర్

- పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అంటూ షర్మిల వ్యాఖ్యలు
- ఈ కుట్రకు కర్త, కర్మ, క్రియ జగనే అంటూ విమర్శలు
- పోలవరంపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టీకరణ



హైదరాబాద్ : పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అయితే... కర్త, కర్మ, క్రియ జగనే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు ఒప్పుకున్నది మీరు కాదా? అని నిలదీశారు. నాడు ప్రధానమంత్రికి రాసిన లేఖల్లోనూ 41.15 మీటర్లకు నిధులు విడుదల చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా

మిగతా 2లో

## ఆత్మహత్యాయత్నం చేసినట్టు వార్తలు.. స్పందించిన గాయని కల్పన

- తాను ఆత్మహత్యాయత్నం చేయలేదన్న కల్పన
- కూతురుతో మనస్పర్ధల వల్ల నిద్రపట్టక అధిక మొత్తంలో నిద్రమాత్రలు వేసుకున్నట్లు వెల్లడి
- ఈ ఘటనలో ఎవరి ప్రమేయం లేదని కల్పన చెప్పారన్న పోలీసులు



హైదరాబాద్ : తన కూతురు విషయంలో తాను ఆత్మహత్యాయత్నం చేశానని జరుగుతోన్న ప్రచారంపై ప్రముఖ గాయని కల్పన స్పందించారు. తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడలేదని ఆమె తెలిపారు. తన కూతురు విషయంలో చోటు చేసుకున్న మనస్పర్ధల వల్ల నిద్ర పట్టకపోవడంతో అధిక మొత్తంలో నిద్రమాత్రలు వేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కూకట్పల్లి హసింగ్ బోర్డు పోలీసులు ప్రెస్ నోట్ విడుదల చేశారు. తాను ఆత్మహత్యాయత్నం చేయలేదని, ఈ ఘటనలో ఎవరి ప్రమేయం లేదని కల్పన చెప్పినట్లు

మిగతా 2లో



## రేవంత్ కావాలనే నన్ను సస్పెండ్ చేయించారు

- తీన్మార్ మల్లన్న

హైదరాబాద్: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడున్నారనే కారణంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ కొద్ది రోజుల క్రితం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై మల్లన్న బుధవారం సోమాజిగూడలోని ప్రెస్క్లబ్లో మీడియాతో మాట్లాడారు. 'కులగణన సర్వే పత్రాలను తగలబెడితే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా?' అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ తల ఎత్తుకునేలా సర్వే జరగాలని ముఖ్యమంత్రికి సూచించిన విషయాన్ని ఆయన వెల్లడించారు. అందుకే రేవంత్ రెడ్డి తనను సస్పెండ్ చేయాలని చాలాకాలంగా అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు గట్టి మద్ధతు లభించిందని..

మిగతా 2లో





మనిషిని మనిషి చంపుకోవటమే దారుణం.. అలాంటిది అయినవాళ్లు తమ ఆత్మీయులను, కుటుంబసభ్యులను దారుణంగా కడతేర్చటం.. ఇంకా గుండెల మీద వేసుకుని పెంచిన కన్నతల్లిని చంపిన కన్నకొడుకు.. జన్మనిచ్చిన తండ్రిని అతి కిరాతకంగా హత్య చేసిన పుత్రరత్నం.. ఎంతో అనురాగంతో పెంచి పెద్దచేసిన తాతయ్యను కసితీరా కత్తిపోట్లతో కడతేర్చే మనుమడు.. ఇంకా నాతిచరామి అంటూ ఏడడుగులు వేసిన భర్తను పైలోకాలకు పంపే భార్య.. అలాగే ఇంటి దీపాన్ని ఆర్పేసుకునే మరో ఇలా ఒకటేమిటి కన్నవారిని, కట్టుకున్నవారినీ, ఇంకా చెప్పాలంటే అయినవారినీ, తమవారినే పొట్టనపెట్టుకుంటున్న కిరాతకులు రోజుకొకరు కనిపిస్తున్నారు.. అసలు మనిషనేవాడు మాయమైపోతున్నాడనే కవి మాటను నిజం చేస్తున్నారు. చికెన్ కోసం కోడిని చంపినంత ఈజీగా, మటన్ కోసం మేక గొంతు కోసినంత ఈజ్గా.. సాటి మనిషిని చంపేస్తున్నారు. ఒక దగ్గర చెరువులో బాడీ పార్ట్స్ కనిపించాయి.

- పరాయి మగాడి కోసం.. రాత్రికి రాత్రే రక్త చరిత్ర..
- నా అనుకున్న వాళ్లే నరకం చూపిస్తున్నారు..

# మాయమైపోతున్నాడు... మనిషి...



మనిషి ఆకారంలో వచ్చేంత వరకు ఎక్కడెక్కడో పడేసిన ఆ శరీర భాగాలను తీసుకొచ్చి కలిపితే.. మొత్తం ఐదు ముక్కలుగా నరికి పడేశారని అర్థమైంది. కారకులు ఎవరా అని ఆరా తీస్తే.. భార్యే ఆ పని చేసిందని తేలింది. ఎందుకు చంపావ్ అని పోలీసులు తమ స్టైల్లో అడిగితే.. 'పరాయి మగాడి కోసం' అని చెప్పింది. భర్త స్నేహితుడితోనే వివాహేతర సంబంధం పెట్టుకున్న ఆ ఇల్లాలు.. అడ్డుగా ఉన్నాడని ఇంటాయన్నే కిరాతకంగా చంపేసింది. ఉత్తరప్రదేశ్లోని పిలిభిత్లో జరిగిందీ ఘోరం. 'ఇలాంటోళ్లు కూడా ఉంటారా' అనే సంఘటన నెల క్రితం జరిగింది. దేశవ్యాప్తంగా సెన్సేషన్ అయిందా వార్త..

**నీఛం.. ఎన్నో ఘటనలు..**

'అప్పులున్నాయ్.. పిల్ల చదువుకు డబ్బులు కావాలి, అందుకు ఓ పని చేయగలవా' అని అడిగింది ఇంటావిడ. 'కిడ్నీ అమ్మితే 10 లక్షలు వస్తాయ్' అని చెప్పే సరికి.. 'సరే అప్పులు తీరతాయి కదా' అని కిడ్నీ ఇచ్చేశాడా భర్త. అంతే.. 10 లక్షలు చేతిలో పడగానే సోషల్ మీడియాలో పరిచయమైన ప్రియుడితో కలిసి వెళ్లిపోయింది ఆ భార్య. పశ్చిమ బెంగాల్లో జరిగిందీ సీన్. చెప్పడానికే అసహ్యం అనిపించే ఘోరం ఒకటి జరిగింది. తాగడానికి డబ్బుల్లేవని.. తన స్నేహితులతోనే

మిగతా 3లో



## భారతదేశంపై సుంకాలు విధిస్తామన్న ట్రంప్.. ఏప్రిల్ 2 నుంచి అమలు..!

అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా కాంగ్రెస్(పార్లమెంటు)ను ఉద్దేశించి ప్రసంగించారు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికా కాంగ్రెస్ను ఉద్దేశించి చేసిన తొలి ప్రసంగం ఇది. ప్రపంచం మొత్తం ట్రంప్ ప్రసంగాన్ని చూస్తోంది. ఈ తరుణంలో ఆయన సుంకాలపై సంచలన ప్రకటన చేశారు. తమ నుంచి ఎవరు సుంకాలు వసూలు చేసినా, వారి నుంచి సుంకాలు వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం(మార్చి 4) అమెరికా కాంగ్రెస్ను ఉద్దేశించి ప్రసంగించారు. అతను సుంకాల విషయంలో భారతదేశం మరియు చైనాలను ఇరుకున పెట్టాడు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా నుంచి ఎవరు సుంకాలు వసూలు చేసినా, వారి నుంచి సుంకాలు వసూలు చేస్తామని ట్రంప్ అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ తన ప్రభుత్వ పనితీరు గురించి వివరించారు. అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ జాయింట్ సెషన్లో డొనాల్డ్ ట్రంప్ ప్రసంగించారు. జనవరి 20న

మిగతా 2లో



## జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారు

హైదరాబాద్ : ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ సోదరుడు, జనసేన నేత నాగబాబు పేరు ఖరారైంది. ఆయన పేరును జనసేన అధినేత పవన్ ఫైనల్ చేశారు. దీంతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు త్వరలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి....ఏపీలోని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానానికి అభ్యర్థి ఖరారయ్యారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన సోదరుడు నాగబాబు పేరును జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంపిక చేశారు. ప్రస్తుతం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగబాబుకు దక్కే పదవిపై కొంతకాలంగా అనేక రకాలు ఊహాగానాలు వినిపించాయి. అయితే తాజాగా నాగబాబును మండలికి పంపాలని పవన్ నిర్ణయించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని నాగబాబుకు పార్టీ సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇటీవల సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. దాదాపు గంటపాటు సాగిన ఈ భేటీలోనే నాగబాబు అభ్యర్థిత్వంపై నిర్ణయం జరిగినట్టు

మిగతా 2లో

## ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవాలి.. లేదంటే చరిత్ర క్షమించదు : హరీశ్‌రావు



సిద్దిపేట : కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయిని అని.. కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు ప్రశ్నించారు. కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయిని అని.. కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవండి.. లేదంటే చరిత్ర మిమ్ములను క్షమించదు అని హరీశ్రావు పేర్కొన్నారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టును హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ.. రంగనాయక సాగర్లోకి కాళేశ్వరం పంప్ హౌస్ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి

మిగతా 2లో

## అప్పులు తప్పని నాడు రాద్ధాంతం చేశారు..



2లో

## కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు



2లో

- ఓటమి తేలడంతో కౌంటింగ్ హాలు నుండి వెళ్లిపోయిన నరేందర్ రెడ్డి
- బీజేపీ నేతలు, కార్యకర్తలు కలిసి తనను గెలిపించారన్న అంజిరెడ్డి
- మోదీ ప్రభావంతో బీజేపీ అభ్యర్థులం విజయాలు సాధిస్తున్నామని వ్యాఖ్య
- కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైందన్న బండి సంజయ్



2

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీని జగన్‌కు కల్పిస్తున్నాం: నారా లోకేశ్

- జగన్‌కు జడ్ ప్లస్ సెక్యూరిటీని కల్పిస్తున్నామన్న లోకేశ్
- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం కుదరదని వ్యాఖ్య
- ప్రభుత్వం వ్యక్తిగత కక్షలకు వెళ్లడం లేదన్న లోకేశ్

# రేవంత్ కావాలనే నన్ను సస్పెండ్ చేయించారు

భవిష్యత్తులో మరింత బలంగా పోరాడుతామని అన్నారు. తనను సస్పెండ్ చేస్తే బీసీలు ప్రశ్నించరనే భ్రమ నుంచి రేవంత్ బయటకు రావాలని అన్నారు. అంతేకాక.. సమగ్ర కుటుంబ సర్వేను కెసిఆర్ పకడ్బందీగా నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కులగణన సర్వేలో అగ్రవర్ణాలను ఎక్కువగా.. బీసీలను తక్కువ చూపించారని ఆరోపించారు. కులగణన సర్వే చేస్తానని హామీ ఇచ్చారు కాబట్టే తాను కాంగ్రెస్ చేరానని తెలిపారు.
కెసిఆర్‌పై తాను పోరాటం చేసినప్పుడు కాంగ్రెస్ నేతలంతా ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పరోక్షంగా బిజెపికి సహకరిస్తున్నారని అన్న మల్లన్న.. సంవత్సరం లోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకు వస్తుందో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. 2028లో బీసినే తెలంగాణ ముఖ్యమంత్రి అవుతాడని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి తనను రేవంత్ సస్పెండ్ చేయించారని మండిపడ్డారు. తనను సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగిపోతుందననే భ్రమల్లో నుంచి రేవంత్ బయటకు రావాలని అన్నారు.
బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో చూస్తామని చెప్పారు. రేవంత్ కు నచ్చకపోయినా... 2028లో బీసీ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతోనే కులగణనను తప్పుగా చూపారని చెప్పారు. 90 ఏళ్ల తర్వాత కులగణన చేస్తే చప్పట్లు కొట్టేవాడు ఒకడు కూడా లేడని అన్నారు. కులగణనపై రేవంత్ తో చర్చకు తాను సిద్ధమని చెప్పారు. పక్కనున్న వాళ్లు బానిసలుగా బతకాలనేది రేవంత్ వ్యక్తిత్వమని విమర్శించారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే అంతర్గత ప్రజాస్వామ్యం ఉందని మల్లన్న అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఒక న్యాయం... తనకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. వి. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ వంటి నేతలకు కాంగ్రెస్ లో స్వేచ్ఛ లేదని అన్నారు. పప్పు, బెల్లం మాదిరి రెడ్లు కార్పొరేషన్ పదవులను పంచుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీ ఒకరికొకరు సహకరించుకుంటున్నారని మల్లన్న ఆరోపించారు. చేవెళ్ల, మహబూబ్ నగర్, మల్కాజిగిరి ఎంపీ స్థానాలను బీజేపీ గెలుచుకోవడానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. మహబూబ్ నగర్, మల్కాజిగిరి స్థానాల నుంచి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ రెడ్డి... తనను గెలిపించారా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బలమైన కేసీఆర్ తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. రేవంత్ కూర్చున్న ముఖ్యమంత్రి కుర్చీకి పునాది పడటానికి తానే కారణమని చెప్పారు.

# భారతదేశంపై సుంకాలు విధిస్తామన్న ట్రంప్.. ఏప్రిల్ 2 నుంచి అమలు..!

అధికారంలోకి వచ్చిన తర్వాత తన ప్రభుత్వం ఏమి చేసిందో, భవిష్యత్తు ప్రణాళికలు ఏమిటో ఆయన వివరించారు. ఈ సందర్భంగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించడానికి ప్రయత్నిస్తూనే ఉంటానని ట్రంప్ అన్నారు. అమెరికా త్వరలోనే తిరిగి అగ్రస్థానానికి వచ్చిందని అన్నారు. అమెరికా గర్వం తిరిగి వచ్చిందని ట్రంప్ అన్నారు. విశ్వాసం తిరిగి వచ్చిందన్నారు. నాలుగేళ్లు, ఎనిమిదేళ్లలో సాధించిన దాని కంటే ఎక్కువగా తాను ఈ 43 రోజుల్లోనే సాధించినట్లు తెలిపారు. 6 వారాల్లో 400 కి పైగా నిర్ణయాలు తీసుకున్నానన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. అమెరికాను మళ్ళీ గొప్పగా మార్చడానికి అందరూ కలిసి పనిచేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు.
WHO నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. తన మొదటి పదవీకాలంలో చాలా నియమ నిబంధనలు రూపొందించానని, ఈసారి కూడా అదే చేస్తున్నానన్నారు. అమెరికాకు వాక్ స్వాతంత్ర్యం తిరిగి వచ్చింది. అమెరికా అధికారిక భాషగా ఇంగ్లీషును చేస్తూ ఒక ఉత్తర్వుపై సంతకం చేశానని ట్రంప్ తెలిపారు.
ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలకు నియామకాలు చేపడతామని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. బిడెన్‌ను లక్ష్యంగా చేసుకుని ట్రంప్ మాట్లాడుతూ, తన ప్రభుత్వ హయాంలో గుడ్ల ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. కానీ ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతున్నామన్నారు. ఒక విద్యుత్ ప్లాంట్ నిర్మిస్తున్నామని, తమ ప్రభుత్వం అలాస్కాలో గ్యాస్ పైప్‌లైన్‌పై కూడా పని చేస్తోందన్నారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేయడానికి, %ణూ+జు%ని ఏర్పాటు చేసామన్నారు. దాని బాధ్యతను ఎలోన్ మస్క్‌కి అప్పగించానని, అతను ఇక్కడ ఉన్నట్లు తెలిపారు.
భారీ పన్ను కోతలను ప్రకటించారు డోనాల్డ్ ట్రంప్. చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలు మన నుంచి సుంకాలు వసూలు చేస్తున్నాయని, ఇది మంచిది కాదన్నారు. ఏ దేశం మన నుండి సుంకాలు వసూలు చేసినా, మనం కూడా వారి నుంచి వసూలు చేస్తామని ఆయన అన్నారు. ఇది ఏప్రిల్ 2 నుండి ప్రారంభమవుతుంది. అమెరికాను మళ్ళీ ధనవంతులుగా మార్చడానికే సుంకాలు అని ట్రంప్ అన్నారు. తన ప్రసంగంలో, ట్రంప్ పోలీసుల కోసం ఒక కీలక ప్రకటన చేశారు. అమెరికాలో పోలీసు అధికారిని చంపడం మరణశిక్ష అని ఆయన అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి తాను అన్ని ప్రయత్నాలు చేస్తానని ట్రంప్ అన్నారు. ఉక్రెయిన్‌ను రక్షించడానికి డబ్బు ఖర్చు చేసామని, అలాగే శాంతి కోసం కృషి చేస్తూనే ఉంటామన్నారు. యుద్ధంలో సామాన్యులు చనిపోతారని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు.
అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత మంగళవారం ట్రంప్ తొలిసారిగా కాంగ్రెస్ (పార్లమెంట్)ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా, ఆయన భార్య మెలానియా సాధారణ నేపథ్యాల నుండి చాలా మందిని ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. వారిలో గత సంవత్సరం తుపాకీదారుడి చేతిలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది కుటుంబాన్ని, రష్యా ప్రభుత్వం బందీగా ఉంచిన అమెరికన్ టీచర్‌ను, అక్రమ వలసదారుడి దాడిలో మరణించిన యువ నర్సింగ్ విద్యార్థి కుటుంబాన్ని అమెరికా ప్రథమ మహిళ మెలానియా ఆహ్వానించారు.

# ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవాలి.. లేదంటే చరిత్ర క్షమించదు : హరీశ్‌రావు

ధన్యవాదాలు. సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుంది. పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని విజ్ఞప్తి చేయగా, అనంతసాగర్ నుండి 1 టిఎంసి నీళ్లను రంగనాయక సాగర్‌కు పంపినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు. నా కోరిక మేరకు ఒక్క టిఎంసి నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారని హరీశ్‌రావు తెలిపారు.
**గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం..**
గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తుంది.. ప్రజలకు నష్టం చేయకూడదు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఎస్సారెస్పీ నీరు తగ్గినప్పటికీ, కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశాం. కాళేశ్వరంలో 15 రిజర్వాయర్లు బాగున్నాయి, 23 కిలోమీటర్ల టన్నెల్స్ బాగున్నాయి, 19 సబ్ స్టేషన్లు బాగున్నాయి, 21 హౌసులు బాగున్నాయి, ప్రెజర్ మైన్లు బాగున్నాయి. మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయింది. కానీ గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారు. అధికారంలోకి వచ్చారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.
**పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి..**
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. ఈ 15 నెలల్లో మేడిగడ్డ పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదు. నేడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. ఆ నీళ్లను లిఫ్ట్ చేసి లక్షల ఎకరాల పంటను కాపాడే అవకాశం ఉంది. కేసీఆర్ మీద కోపంతోనే, బీఆర్ఎస్ మీద కోపంతోనే, తెలంగాణ రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ ప్రాంతంలో 500-1000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదు.
ఈరోజు రంగనాయక సాగర్ కింద, అనంతసాగర్ కింద, మల్లన్న సాగర్ కింద పండే పంట కాళేశ్వరం పంట కాదా? కళ్లు ఉండి కల్లు లేని కబోధుల్లా.. చెవులు ఉండి చెవిటివాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి. రైతులతో పాటు మత్స్య సంపద కూడా పెరిగి, మత్స్యకారులకు ఆదాయం వస్తుంది. అన్ని వర్గాలకు మంచిచేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకూడదు అని హరీశ్‌రావు సూచించారు.

# అప్పులు తప్పని నాడు రాద్ధాంతం చేశారు..

**హైదరాబాద్ :** 15 నెలల్లోనే 1.65లక్షల కోట్ల అప్పు చేశారు.. కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజం అప్పు చేసి, పప్పు కూడు అనేది నాటి సామెత.. అప్పు చేసి, చిప్ప కూడు అనేది నేటి కాంగ్రెస్ ఏడాది పాలన ఘనత అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం అప్పులు తప్పని నాడు రాద్ధాంతం చేశారు.. 15 నెలల్లోనే 1.65లక్షల కోట్ల అప్పు చేశారు.. కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజం అప్పు చేసి, పప్పు కూడు అనేది నాటి సామెత.. అప్పు చేసి, చిప్ప కూడు అనేది నేటి కాంగ్రెస్ ఏడాది పాలన ఘనత అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందించి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్ధాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి.. కరెంటుకు కోతలు వేసి.. గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వరాన్ని ఎండబెట్టి.. పాలమూరు రంగారెడ్డిని పడావుపెట్టి.. శ్రీశైలం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప.. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు.. నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

# కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు

కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై విజయం సాధించారు. తన ఓటమి తేలడంతో నరేందర్ రెడ్డి కౌంటింగ్ హాలు నుండి బయటకు వెళ్లిపోయారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మూడు రోజుల పాటు ఉత్కంఠగా సాగింది. బీజేపీ అభ్యర్థి విజయాన్ని ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా, రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. 63,404 ఓట్లతో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మూడో స్థానంలో నిలిచారు.
**అందరూ కలిసి నన్ను గెలిపించారు: అంజిరెడ్డి**
బీజేపీ నేతలు, కార్యకర్తలంతా కలిసి తనను గెలిపించారని గెలుపొందిన అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. విజయం కోసం కృషి చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభావంతో బీజేపీ అభ్యర్థులం విజయాలు సాధిస్తున్నామని అన్నారు.
**కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది: బండి సంజయ్**
అంజిరెడ్డి గెలుపు కోసం చాలామంది కష్టపడ్డారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇక్కడ గ్రాడ్యుయేట్, టీచర్స్ రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థులే గెలిచారని, ఇది చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. కిషన్ రెడ్డి నేతృత్వంలో ఇది తమకు నాలుగో విజయమన్నారు.
అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, లోక్ సభ ఎన్నికల్లో ఎనిమిది మంది ఎంపీలు, నిన్న టీచర్, నేడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. మోదీ నీతి, నిజాయతీతో కూడిన పాలనను గుర్తించి ప్రజలు పట్టం గడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు ఇన్నాళ్లు ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్నారని, ఇప్పుడు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ మొదలైందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటూ బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.
ఆరు గ్యారెంటీల అమలు, ఉద్యోగాల భర్తీ, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అంజిరెడ్డి గెలుపు నేపథ్యంలో కరీంనగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. అక్కడకు వచ్చిన బండి సంజయ్‌కి అంజిరెడ్డి స్వాగతం పలికారు. బండి సంజయ్, అంజిరెడ్డిలను కార్యకర్తలు తమ భుజాలపై కూర్చోబెట్టుకొని ఊరేగించారు.

# ఆత్మహత్యాయత్నం చేసినట్టు వార్తలు.. స్పందించిన గాయని కల్పన

పోలీసులు పేర్కొన్నారు. నిద్రమాత్రలు అధికంగా వేసుకోవడం వల్ల ఇలా జరిగిందని వెల్లడించారు. కల్పన ఐదేళ్లుగా భర్తతో కలిసి హైదరాబాద్‌లో నివాసముంటున్నారని పోలీసులు వెల్లడించారు. కూతురు దయా ప్రసాద్‌కి, కల్పనకు చదువు విషయంలో మనస్పర్థలు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్‌లోని ఇంటికి కల్పన ఒక్కరే వచ్చారని వెల్లడించారు. భర్త ప్రసాద్... కల్పనకు పలుమార్లు ఫోన్ చేశారని, ఆమె ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో కాలనీ వెల్ఫేర్ సభ్యులకు ఫోన్ చేశారని పోలీసులు వెల్లడించారు. వెల్ఫేర్ సభ్యులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారని తెలిపారు. పోలీసులు, కాలనీ వెల్ఫేర్ సభ్యులు కలిసి తలుపు తెరిచేందుకు ప్రయత్నించారని, ఫలితం లేకపోవడంతో వెనుక వైపు ఉన్న కిచెన్ డోర్ నుండి లోనికి ప్రవేశించి, అపస్మారక స్థితిలో ఉన్న కల్పనను ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

# జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారు

సమాచారం. నాగబాబును కేబినెట్‌లోకి తీసుకుంటామని గతంలో సీఎం చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో.. ఆయన ఎమ్మెల్సీగా ఎంపిక కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పేరు ఖరారు కావడంతో.. మిగతా నాలుగు స్థానాలకు అభ్యర్థులు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నాలుగు స్థానాలు టీడీపీకే దక్కుతాయా ? లేక బీజేపీకి ఒక స్థానం కేటాయిస్తారా ? అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు టీడీపీ నుంచి ఎమ్మెల్సీ స్థానాల కోసం అనేక మంది నేతలు పోటీ పడుతున్నారు. ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే టికెట్ దక్కని నేతలతో పాటు పలువురు ముఖ్యనాయకులకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని టీడీపీ నాయకత్వం హామీ ఇచ్చింది. దీంతో వారిలో చాలామంది ఇప్పటికే చంద్రబాబు, లోకేష్‌ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీని జగన్‌కు కల్పిస్తున్నాం: నారా లోకేశ్

**అమరావతి :** వైసీపీ అధినేత జగన్ కు ఏపీ ప్రభుత్వం సరైన భద్రతను కల్పించడం లేదని ఆ పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. కుట్రలో భాగంగానే జగన్ భద్రతను నిర్లక్ష్యం చేశారని ఆరోపిస్తూ, జగన్ కు కేంద్ర బలగాలతో భద్రతను కల్పించాలని కోరుతూ కేంద్ర హోం శాఖకు వైసీపీ నేతలు లేఖ కూడా రాశారు.
ఇదే అంశంపై మంత్రి నారా లోకేశ్ తాజాగా అసెంబ్లీ సమావేశాల్లో స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ భద్రతను జగన్ కు కల్పిస్తున్నామని చెప్పారు. జగన్ కు జడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీని కల్పిస్తున్నామని తెలిపారు. వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం వ్యక్తిగత కక్షలకు వెళ్లడం లేదని లోకేశ్ అన్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలను లాగేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా పోతుందని శాసనసభ సాక్షిగా గతంలో జగన్ అన్నారని గుర్తు చేశారు. సంఖ్యాబలం లేకపోతే ప్రతి పక్ష హోదా ఇవ్వడం కుదరదని చెప్పారు. ఎవరు ఎక్కడ ఉండాలో ప్రజలు నిర్ణయిస్తారని అన్నారు. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరిగితేనే ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని డిస్టర్బ్ చేసి పోయారని విమర్శించారు. గతంలో తాము నిరసన తెలియజేసినప్పుడు బెంచీల వద్దే ఉండి ధర్నా చేశామని... పోడియం వద్దకు రాలేదని గుర్తు చేశారు. ప్రతిపక్ష హోదాకు ఎంత బలం ఉండాలో పార్లమెంట్ 121సీ నిబంధనలో స్పష్టంగా ఉందని అన్నారు.

# దేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?: వైసీపీపై షర్మిల ఫైర్

పచ్చి అబద్ధాలు చెబుతూ, మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 41.15 మీటర్ల ఎత్తు... రూ.30,436 కోట్ల బడ్జెట్ అంచనాలకు కేంద్రం ఆమోద ముద్ర వేస్తే.... 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు కడతామని అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం చెబుతున్నవి అవాస్తవాలు కాదా? అని షర్మిల ప్రశ్నించారు. ఎత్తు తగ్గింపు విషయం అవాస్తవం అయితే దానిపై కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

# బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలా మాట్లాడుతున్నారు: తీన్మార్ మల్లన్నపై మంత్రి సీతక్క విమర్శలు

**- కులగణనపై అభ్యంతరాలు ఉంటే మండలిలో మాట్లాడవచ్చన్న సీతక్క**
**- బీఆర్ఎస్ చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేసినందుకు అభినందించాలని వ్యాఖ్య**
**- కులగణనకు 50 రోజుల సమయమిచ్చామన్న మంత్రి**

**హైదరాబాద్ :** కొంతమంది బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై మంత్రి సీతక్క విమర్శలు గుప్పించారు. ఈరోజు తీన్మార్ మల్లన్న మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఆయన వ్యాఖ్యలకు సీతక్క కౌంటర్ ఇచ్చారు. కులగణనపై అభ్యంతరాలు ఉండి ఉంటే శాసనమండలిలో మాట్లాడవచ్చని సూచించారు. బీఆర్ఎస్ చేయలేనిది తమ ప్రభుత్వం చేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శించడం సరికాదని ఆమె అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమతో అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని తెలిపారు.

# థైరాయిడ్‌తో బాధపడుతున్నారా..? ఈ ఆహారాలను తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..!

మన శరీరంలో ఉన్న గ్రంథుల్లో థైరాయిడ్ గ్రంథి కూడా ఒకటి. ఇది గొంతు మీద సీతాకోక చిలుక ఆకారంలో ఉంటుంది. ఇది అనేక విధులను నిర్వహిస్తుంది. శరీర మెటబాలిజంను, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది. థైరాయిడ్ పనితీరులో అసమతుల్యతలు ఉంటే తద్వారా శరీరం మొత్తంపై ప్రభావం పడుతుంది. మన శరీర మెటబాలిజం, నిర్మాణం, శక్తి స్థాయిలకు అవసరం అయిన అనేక క్రియలను థైరాయిడ్ నిర్వహిస్తుంది. ఈ క్రమంలోనే శరీరంలో థైరాయిడ్ గ్రంథి పనితీరు కొందరికి మందగిస్తుంది. దీంతో థైరాయిడ్ వచ్చిందని అంటారు. శరీరంలో ఐయోడిన్ స్థాయిలు తగ్గితే థైరాయిడ్ సమస్య వస్తుంది. అందుకనే అయోడిన్ ఉన్న ఉప్పును తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది.
**పప్పు దినుసులు, బీన్స్..** పప్పు దినుసులు, బీన్స్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో అయోడిన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తుంది. వీటిని రోజువారి ఆహారంలో సలాడ్స్ లేదా సూప్స్‌లో తీసుకోవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అలాగే మీరు తినే ఆహారంలో అయోడైజ్డ్ ఉప్పు ఉండేలా చూసుకోవాలి. ప్రస్తుతం చాలా వరకు కంపెనీలు అయోడైజ్డ్ ఉప్పును తయారు చేస్తున్నాయి. ఉప్పులో కచ్చితంగా అయోడిన్‌ను కలపాలని ఎప్పటి నుంచో ప్రభుత్వం ఆదేశాలు అమలులో ఉన్నాయి. కనుక అన్ని కంపెనీలు అయోడైజ్డ్ సాల్ట్‌ను మాత్రమే తయారు చేస్తున్నాయి. కాబట్టి మీరు వాడుతున్న ఉప్పు అయోడైజ్డ్ సాల్ట్ అవునా, కాదా.. అన్న విషయాన్ని నిర్ధారించుకుని వాడాలి. అయోడిన్ ఉన్న ఉప్పు వాడితే ఈ పోషక పదార్థ లోపం రాకుండా చూసుకోవచ్చు.



**పాలు, పాల ఉత్పత్తులు..** పాలు, పాల ఉత్పత్తుల్లోనూ అయోడిన్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా చీజ్, పెరుగు, పాలలలో అయోడిన్ ఉంటుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి కావల్సినంత అయోడిన్ లభిస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో అనేక జీవక్రి యలు సాఫీగా నిర్వహించబడతాయి. కోడిగుడ్లలోనూ అయోడిన్ అధికంగానే ఉంటుంది. కోడిగుడ్లలో అయోడిన్‌తోపాటు జింక్, సెలీనియం కూడా అధికంగానే ఉంటాయి. ఇవి థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తాయి. కోడిగుడ్లను మీరు రోజూ ఉడకబెట్టి తింటే ఎంతో మేలు జరుగుతుంది.
**చేపలు..** చేపల్లో అనేక పోషక పదార్థాలు ఉంటాయి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతోపాటు అయోడిన్ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. బెర్రీ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా థైరాయిడ్ సమస్య రాకుండా చూసుకోవచ్చు. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీలు ఇందుకు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ బెర్రీ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. జీవక్రియల వేగం పెరుగుతుంది. థైరాయిడ్ వల్ల వచ్చే అనేక సమస్యలను తగ్గించుకోవచ్చు.

# మాయమైపోతున్నాడు... మనిషి...

పడక పంచుకోమన్నాడో దుర్మార్గపు భర్త. 'ఛీ.. నువ్వూ ఓ భర్తవేనా' అని ఛీత్కరించుకున్నందుకు ఆ స్నేహితులతోనే రేప్ చేయించాడు. అక్కడితో ఆగలేదు ఆ దారుణం. ఎలాగూ రేప్ చేశాం కదా అని.. పదేపదే అత్యాచారం చేయడం మొదలుపెట్టారు. అయినా భర్త అడ్డుకోలేదు. చివరికి.. పోలీసుల దగ్గరికెళ్లి రక్షించాలని వేడుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిందీ దారుణం. 5 రూపాయలకు ఫ్యాక్షన్ హత్య జరిగిందని త్రివిక్రమ్ సినిమా తీస్తే.. 5 రూపాయలకు హత్య ఏంటని కొందరు నవ్వుకున్నారు. కాని, గుట్కా కొనుక్కోడానికి 10 రూపాయలు ఇవ్వలేదని కన్నతండ్రినే చంపేశాడో కొడుకు. అది కూడా ఎంత దారుణంగా చంపేశాడో తెలుసా. కత్తితో తండ్రి తల నరికి.. దాన్ని తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. ఒడిశాలో జరిగిందీ ఘోరం. 70 ఏళ్ల వయసున్న తండ్రిని.. 40 ఏళ్ల వయసున్న కొడుకు 10 రూపాయలు అడగడం, తండ్రి ఇవ్వకపోవడం, ఆవేశం లో తలనరకడం. మనుషులేనా వీళ్లు అనిపిస్తోంది కదా. కొడుకు పుట్టగానే.. వాడే తమను పున్నామ నరకం తప్పిస్తాడని మురిసిపోతారు తల్లిదండ్రులు. ఆ కొడుకే.. కిరాతకంగా కత్తితో పొడుస్తుంటే.. 'చంపకురా అని చేతులెత్తి మొక్కడం' తప్ప ఏం చేయలేకపోతున్నారు. హైదరాబాద్ తెల్లాపూర్‌లో తల్లిని, కుషాయిగూడలో తండ్రిని చంపేసిన ఘటనలు కూడా ఇవే కదా. కన్నకూతురు శరీరాన్ని ఎవరైనా తాకుతున్నారంటేనే రగిలిపోతాడు తండ్రి. అలాంటిది.. కోరిక తీర్చమని హింసించాడు. ఒప్పుకోకపోయే సరికి.. కూతురి నగ్నవీడియోలు తీసి బెదిరించాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో నమోదైందీ కేసు. ఇవన్నీ.. వింటుంటేనే జుగుప్సాకరంగా, అత్యంత అసహ్యంగా ఉన్నాయి కదా. ఏం చేస్తాం.. లోకం పోకడ అలా మారింది. వావివరసలు మరిచి, కన్నపేగు అంటే అర్థం తెలి యని, ఏడడుగులు వేసిన బంధాన్ని కాదని.. ఇలా పేట్రేగిపోతున్నారు మనుషులు. ఇంతకీ.. మనిషి లో మానవత్వం, ఆత్మీయత, అనురాగాలు కనుమరుగవడానికి కారణాలేంటి? అలాంటి దారుణాలకు దారితీస్తున్న పరిస్థితులేంటి? అలా జరిగిన ఇంకొన్ని సంఘటనల గురించి డిటైల్డ్‌గా చూడండి..



**సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య..**

ఒక భర్త.. ఉదయాన్ని పొలానికి వెళ్లి, కష్టపడి పనిచేసి, ఇంటికొచ్చాడు. కారణమేంటో తెలీదు గానీ.. ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. చూస్తే ప్రాణం లేదు. తనతో ఏడడుగులు వేసిన భర్త.. నాతి చరామి అంటూ జీవితాంతం తోడుంటానని హామీ ఇచ్చిన భర్త.. ఇక లేడని తెలియగానే.. ఆ భార్య కూడా చనిపోయింది. ఈ సోమవారం హిందూపురంలో జరిగిందిది. విడదీయరాని అనుబంధం అంటే అదీ. కొన్ని గంటల క్రితం మనమంతా ఓ న్యూస్ చూశాం. 'సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య' అని. కారణం.. వరకట్న వేధింపులు. పోనీ.. అదేమైనా పెద్దలు కుదిర్చిన సంబంధమా అంటే.. అదేం కాదు. చూపులు, అభిప్రాయాలు కలిసి, ఒకరినొకరు ప్రేమించుకుని, ఇరువైపుల పెద్దలను ఒప్పించి, ఎంతో గ్రాండ్‌గా గోవాలో పెళ్లి చేసుకున్న జంట వారిది. ఇద్దరూ ఉద్యోగస్తులే.

పైగా ప్రేమ పెళ్లి. అయినా.. ఈ కట్నకానుకల గొడవేంటో..! సరే.. వాళ్లిద్దరూ బాగుంటే అదే చాలు అనుకున్న ఆ అమ్మాయి తల్లిదండ్రులు 5 లక్షల నగదు, 15 తులాల బంగారం కూడా పెట్టారు. అయినా సరిపోలేదేమో.. ఇంకా ఇంకా మానసికంగా హింసించే సరికి.. 'ఇక భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను' అని లెటర్ రాసి మరీ ఉరేసుకుంది. వికారాబాద్ జిల్లా తోర్‌మామిడి కమలాపురం ప్రాంతానికి చెందిన దేవిక.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తోంది. అదే కంపెనీలో చేస్తున్న మంచిర్యాలకు చెందిన సతీశ్ చంద్రతో ఏర్పడిన పరిచయం.. ప్రేమగా మారింది. పెద్దలను ఒప్పించి లాస్ట్ ఆగస్ట్‌లో గోవాలో అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకున్నారు. దేవిక, సతీశ్ చంద్ర.. రాయదుర్గం పరిధిలోని ప్రశాంతి హిల్స్‌లో కాపురం పెట్టారు. దారుణమైన విషయం ఏంటంటే.. వీళ్లకు పెళ్లై జస్ట్ ఆరు నెలలే అవుతోంది. పెళ్లైన రెండో నెల నుంచే గొడవలు మొదలయ్యాయి. చివరికి వరకట్న వేధింపుల వరకు వెళ్లాయి ఆ గొడవలు. హిందూపురం ఘటనలో భర్తే ప్రాణం అనుకుంది భార్య. ఆయన ప్రాణం పోయిన క్షణమే.. ప్రాణం తీసుకుంది. కాని, రాయదుర్గం ఘటనలో మాత్రం.. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తతో జీవితాంతం నడవలేనని చెప్పి ఆత్మహత్య చేసుకుంది.

**భర్త క్రూరత్వం..**

ఎంత క్రూరత్వం ఉంటే కొట్టి మరీ చంపుతారు చెప్పండి. భార్యపై ఉన్న కోపాన్ని తీర్చుకోడానికి ఆ భర్త ఎంతలా కొట్టాడంటే.. ఆ దెబ్బలకు ట్రీట్‌మెంట్ తీసుకుంటుండగానే చనిపో యింది ఆ భార్య. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్‌లో జరిగిందీ దారు ణం. భర్త శ్రీనివాస్.. భార్యపై అనుమానంతో చావబాదాడు. ఆమె వయసు 52 సంవత్సరాలు. ఈ వయసులో కూడా అనుమానం ఏంటని అనుమానించొచ్చు. అసలు.. పెళ్లి నాటి నుంచే అనుమానపు శాడిస్ట్ భర్తఅతను. అందుకే, ఇన్నేళ్లుగా కొడుతూనే వచ్చాడని చెబుతున్నారు మృతురాలి బంధువులు.

**ప్రెషర్ కుక్కర్ మర్డర్..**

కనీసం ఓ దశాబ్దం పాటు అందరూ గుర్తుంచుకుని, చర్చించుకునే హత్య.. మీర్‌పేటలో జరిగిన ప్రెషర్ కుక్కర్ మర్డర్. కంచన్‌బాగ్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా చేస్తున్న గురుమూర్తి.. భార్య వెంకట మాధవిని దారుణంగా హత్య చేసి, డెడ్‌బాడీని ముక్కలు ముక్కలుగా నరికి, కుక్కర్‌లో ఉడికించాడు. ఆమె ఎముకలను రోట్లో వేసి దంచి పొడిగా చేశాడు. ఎలాంటి ఆనవాళ్లు దొరక్కుం డా వాటిని చెరువులో విసిరేశాడు. భార్యపై అనుమానం, ఎలాగైనా వదిలించు కోవాలన్న ఆలోచనతో చేసిన ఘోరం ఇది. ఈ హత్య చేసిన తీరు విన్నాక.. 'మనిషన్నవాడు ఇంతటి ఘోరం చేయగలడా' అని ఎవరికి వారే ప్రశ్నించు కున్నారు. క్రూరత్వానికి, మనిషి లోని మృగత్వానికి ఏదైనా పేరు పెట్టాలంటే అది గురుమూర్తే అని మాట్లాడుకున్నారు. అంత దారుణమైన హత్య అది.

**కన్నతల్లిని చంపిన కసాయి..**

కన్నతల్లిని చంపుతారా అండి ఎవరైనా..! మనిషి లో మానవత్వం చచ్చిపోతోందనడానికి ఇంత కన్నా సాక్ష్యం ఇంకేం కావాలి. తాను పుట్టిందే అమ్మ పేగు తెంచుకుని అనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా.. కనిపెంచిన తల్లి అని కూడా చూడకుండా.. కిరాతకంగా పొడిచి మరీ చంపేశాడు. తెల్లాపూర్‌లోని డివినో విల్లాస్‌లో జరిగిందీ ఘోరం. మల్లారెడ్డి, రాధికారెడ్డికి దంపతుల చిన్నకొడుకు.. కార్తీక్‌రెడ్డి. వయసు 26 ఏళ్లు. చిన్నవయసులోనే దారి తప్పి, మద్యం మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. కొడుకును ఎలాగైనా మార్చాలనుకున్న ఆ తల్లి.. కోయంబత్తూరులోని రీహాబిలిటేషన్ సెంటర్‌కు కూడా పంపించారు. తన కొడుకు మారాడనుకుని ఇంటికి తెచ్చుకున్నారు. కాని, మనిషిలోని మృగం మాత్రం మారలేదు. కోట్ల విలువైన పొలం తన పేరిట రాయాలని ఒత్తిడి తెచ్చాడు. తల్లిదండ్రులతో గొడవ పడ్డాడు. ఆస్తి పంపకాలు చేయాల్సిందేని ఘర్షణకు దిగాడు. చివరికి.. తల్లిపైనే కత్తితో దాడి చేశాడు. దాదాపు 8సార్లు పొడిచాడు. అడ్డొచ్చిన తండ్రిపైనా దాడి చేయడంతో ఆయన చేతులకు గాయాలు అయ్యాయి. రక్తమోడుతున్న రాధికారెడ్డిని నలగండ్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లినా సరే.. ప్రాణం మాత్రం దక్కలేదు.బయటి రుచి కోసం, ఆస్తి కోసం, కట్నం కోసం.. ఆత్మీయులనే చంపేసే వరకు దిగజారిపోయాడు మనిషి. చివరికి పెన్షన్ తీసుకునే వయసుకు దగ్గరైనా సరే భార్యపై అనుమానంతో కొట్టి చంపుతున్నారు. ఇవే కాదు.. కూతుళ్లపై కన్నేస్తున్న తండ్రులు, ఒకరినొకరు చంపుకుంటున్న అన్నదమ్ములు, తండ్రి అని కూడా చూడకుండా నడిరోడ్డుపై కత్తిపోట్లు.. చాలా ఉన్నాయ్ ఇలాంటి ఘటనలు. ఇంతకీ.. మనిషిలోని మృగం ఎందుకు పైకొస్తుంది? ఎలాంటి సందర్భాల్లో ఇలాంటి దారుణాలకు ఒడిగడతారు?



మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు. అని ఓ కవి రాసిన మాటలు అక్షర సత్యాలవుతున్నాయి. అవును నిజమే.. మానవత్వం మంట కలుస్తోంది. బంధాలు, బంధుత్వాలూ మరిచి కొందరు పాశవికంగా ప్రవర్తిస్తున్నారు. క్షణికావేశంలో అయిన వాళ్లనే కడతేర్చుతున్నారు. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో ఈ తరహా హత్యలు సర్వసాధారణమయ్యాయి. పట్టపగలే నడిరోడ్డుపైనే దారుణానికి ఒడిగట్టిన సందర్భాలున్నాయి. మేడ్చల్‌లో పట్టపగలే అన్నను తమ్ముడు నరికి చంపిన ఘటన, ఆ తర్వాత కుషాయిగూడలో కన్నతండ్రిని కుమారుడు కడతేర్చిన ఘటన.. అంతకు ముందు ఆస్తి కోసం తాతను మర్డర్ చేసిన మనవడి ఉదంతం.. ఇలా ఒకదానిని మించి మరొకటి ఉలిక్కి పడేలా చేశాయి.

**విశాఖలోనూ దారుణ హత్య ..**

ప్రశాంతకు మారుపేరైన విశాఖలోనూ దారుణ హత్య జరిగింది. లాస్ట్ జనవరిలో.. ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దని చెప్పినందుకు.. కన్నతల్లినే కొట్టి చంపేశాడో కొడుకు. విశాఖపట్నంలో జరిగిన ఈ దారుణం.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం అయింది. ఇండియన్ నేవీలో పనిచేస్తున్న ఉద్యోగి కుటుంబం నేవీ క్వార్టర్స్‌లో ఉంటోంది. కుమారుడు అల్కాసింగ్.. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసయ్యాడు. ఇకపై గేమ్స్ ఆడొద్దని తల్లి మందలించినందుకు.. ఆమెపై కక్షపెంచుకుని, కొట్టి చంపేశాడు.

అసలు.. కొందరు కొడుకులు, కూతుళ్లను చూస్తుంటేనే వణికిపోతున్నారు కొందరు తల్లిదండ్రులు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో.. 'మా అబ్బాయి నుంచి మాకు ప్రాణహాని ఉంది' అంటూ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు పేరెంట్స్. తాడేపల్లి మండలం రాధారంగా నగర్‌కు చెందిన కామినేని శ్రీనివాసరావు, తులసి.. తమ కుమారుడు త్రినాథ్ నుంచి ప్రాణహాని ఉందంటూ డయల్ 100కు కాల్‌చేసి ఫిర్యాదు చేశారు. తనకు పిల్లలు లేకపోయినా.. త్రినాథ్‌ను కొడుకులా పెంచుకున్నానని, కాని, త్రినాథ్, ఆయన భార్య మౌనిక తమను చంపాలనుకుంటున్నారని కంప్లైంట్ చేశారు.

**తండ్రిని చంపిన కొడుకు..**

తండ్రి తాగుడుకు బానిస అయ్యాడని కొడుకే అంతమొందించాడు. అది కూడా.. పట్టపగలు, నడిరోడ్డుపై, అంతా చూస్తుండగా జరిగిన హత్య అది. సికింద్రాబాద్ లాలాపేటకు చెందిన ఆరెల్లి మొగిలి.. అతని కుమారుడు సాయి కుమార్ ఇద్దరూ ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పని చేస్తుండేవారు. మద్యానికి బానిసైన తండ్రి మొగిలి.. సంపాదించే డబ్బుల్ని తాగుడుకు ఖర్చు పెడుతూ, ఇంట్లో గొడవకు దిగేవాడు. తాగి గొడవ చేయవద్దని కుమారుడు సాయికుమార్ ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోలేదు. దీంతో కుటుంబలోనూ కలహాలు తారస్థాయికి చేరాయి. మానసికంగా వేధిస్తున్న తన తండ్రిని హతమార్చాలకున్న సాయికుమార్.. పక్కా ప్లాన్ ప్రకారం తండ్రిని బైక్‌పై వెంబడించాడు. కుషాయిగూడ బస్ స్టాప్ సమీపంలోకి రాగానే తన వెంట తెచ్చుకున్న కత్తితో పొడిచాడు. ఒకట్రెండుసార్లు కాదు. ఏకంగా 15 సార్లు పొడిచాడు. ఈ ఘటన స్థానికులను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది.

జస్ట్ అంతకు కొద్ది రోజుల ముందే మేడ్చల్‌లో పట్టపగలే సొంత అన్నను తమ్ముడితోపాటు వరుసకు తమ్ముడయ్యే మరో వ్యక్తి కత్తులతో పొడిచి చంపేశారు. ఉమేష్ అనే వ్యక్తి మద్యం మత్తులో తల్లిని కొట్టి వేధిస్తున్నాడని తన అన్నపై కోపం పెంచుకున్నాడు తమ్ముడు రాకేష్. దీంతాఓ మేడ్చల్‌లో ఉంటున్న మరో తమ్ముడు లక్ష్మణ్‌తో కలిసి రోడ్డుపైనే అన్నతో గొడవ పడ్డారు. తనను చంపడానికే వచ్చారని ఫిక్స్ అయిన ఉమేష్.. వాళ్లిద్దరి నుంచి తప్పించుకుని రోడ్డుపై పరుగులు పెట్టాడు. అయినా సరే.. వెంట తెచ్చుకున్న కత్తులతో నడిరోడ్డుపైనే దాడి చేశారు. ఈ దాడిలో ఉమేష్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.

**ఆస్తి కోసం తాతను చంపేసిన మనవడు..**

హైదరాబాద్‌లో అంతకు ముందు జరిగిన ఓ హత్య.. తెలుగు రాష్ట్రాల్లోనే సెన్సేషన్ అయింది. ఆస్తి కోసం తాతను చంపేసిన మనవడి ఘటన సంచలనం సృష్టించింది. ఉన్నత కుటుంబంలో కూడా ఇలాంటి హత్యలకు మినహాయింపు లేదని ఆ ఒక్క ఘటన చెప్పినట్లయింది. హైదరాబాద్‌లోని ప్రముఖ పారిశ్రామికవేత్త వెలమాటి చంద్రశేఖర జనార్ధనరావును మనవడు కిలారు కీర్తి తేజ దారుణంగా హత్య చేశాడు. తాతను 73సార్లు పొడిచి కడతేర్చాడు. తాత జనార్ధనరావు తనను ప్రతి రోజూ అవమానించేవాడని, ఆ అవమానాలు భరించలేకే చంపేశానని ఇంటరాగేషన్‌లో ఒప్పుకున్నాడు కీర్తితేజ. ముఖ్యంగా తనను బెగ్గర్ అంటూ అవమానించేవాడని చెప్పుకున్నాడు. ఏనాడూ తనను కుటుంబ సభ్యునిగా చూడలేదన్నాడు. చివరికి ఆస్తి కూడా ఇవ్వనని తేల్చి చెప్పడంతో ప్లాన్ ప్రకారమే చంపేసినట్లు ఒప్పుకున్నాడు.

**తెలుగు రాష్ట్రాల్లోనే సంచలనం..**

వరంగల్‌లో డాక్టర్ సుమంత్‌రెడ్డి హత్య గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలిక్కడ. ఎనిమిదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. అదే అతనికి శాపమైందో ఏమో.. ఎనిమిది రోజుల పాటు మృత్యువుతో పోరాడి పోరాడి చనిపోయాడు. ఫిబ్రవరి 20న.. సుమంత్ రెడ్డి వెళ్తున్న కారు ఇండికేటర్‌ను సుత్తితో కొట్టారు. కార్ డ్యామేజ్ అవడంతో సుమంత్ కిందకి దిగాడు. అదే సమయంలో.. శామ్యూల్, రాజ్‌కుమార్ అనే వ్యక్తులు.. అతని తలపై సుత్తితో, ఐరన్ రాడ్లతో తీవ్రంగా కొట్టారు. ఆ దెబ్బలకు చిన్న మెదడు పూర్తిగా దెబ్బతింది. సుమంత్‌లో కదలిక లేకపోవడంతో.. చనిపోయాడనుకుని వదిలేసి వెళ్లిపోయారు నిందితులు.

రక్తపుమడుగులో ఉన్న డాక్టర్ సుమంత్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్ తీసుకొచ్చి ట్రీట్‌మెంట్ చేసినా సరే.. ప్రాణం నిలవలేదు. దీనంతటికీ కారణం.. భార్య ఫ్లోరా, ఆమె నెరిపిన వివాహేతర సంబంధం. డాక్టర్ సుమంత్ కాజీపేటలో హాస్పిటల్ నడిపిస్తుంటే.. అతని భార్య ఫ్లోరా మరియా రంగశాయిపేటలో డిగ్రీ కాలేజ్ లెక్చరర్‌గా చేస్తోంది. కాకపోతే.. హాస్పిటల్ ప్రారంభించడానికి ముందు సంగారెడ్డిలో ఓ ఆస్పత్రిలో డాక్టర్‌గా చేసేవారు సుమంత్. ఆ సమయంలో.. సన్నబడడం కోసమని ఓ జిమ్‌లో చేరింది ఫ్లోరా మరియా. అక్కడే మరియాకు శామ్యూల్ అనే వ్యక్తికి పరిచయం ఏర్పడి, వివాహేతర సంబంధానికి దారితీసింది.

సుమంత్‌కు విషయం తెలిసి మందలించినా.. ఆమె ప్రవర్తన మార్చుకోలేదు. చివరికి.. అడ్డుతొలగించుకుంటే తప్ప వివాహేతర సంబంధం కొనసాగదని డిసైడ్ అయిన మరియా.. ప్రియుడు శామ్యూల్, ఏఆర్ కానిస్టేబుల్ అయిన అతని స్నేహితుడు రాజ్‌కుమార్‌ను పురమాయించింది. తన భర్తను ఎక్కడ, ఎప్పుడు చంపాలో ప్లానింగ్ కూడా ఇచ్చింది. ఫస్ట్ అటెంప్ట్‌లో రోడ్ యాక్సిడెంట్‌గా చూపించేందుకు ప్రయత్నించినా అది కుదరలేదు. సెకండ్ అటెంప్ట్‌లో.. చుట్టుపక్కల సీసీకెమెరాలు లేని ఏరియా చూపించి హత్య చేయించింది. అలా.. కాజీపేట నుంచి భట్టుపల్లి బైపాస్ రోడ్‌లో సుమంత్‌రెడ్డి వెళ్తుండగా.. ఆయన కారును అడ్డగించి, అటాక్ చేశారు. చివరికి.. తీవ్ర గాయలతో, ప్రాణాలతో పోరాడి చనిపోయాడు డాక్టర్ సుమంత్‌రెడ్డి. మొత్తానికి కుటుంబ సభ్యుల మధ్య ఉన్న కలతలు, కలహాలు, అనుమానాలు, బయటివారి పట్ల వ్యామోహాల కారణంగా.. అయినవారని, ఆత్మీయులని, కట్టుకున్నవాళ్లని కూడా చూడకుండా కడతేరుస్తున్నారు. వీటన్నిటికీ కారణం.. మానవ సంబంధాలు దెబ్బతినడమే అంటున్నారు మానసిక వైద్య నిపుణులు. ఆస్తులు, అనుమానాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతరత్రా సమస్యల పరిష్కారం చేసుకున్నప్పుడే ఇలాంటి వాటికి చెక్ పడుతుందని చెబుతున్నారు.

# విశుద్ధ భక్తులుగా మార్చే భక్తిమంత్రం దామోదర దివ్య లీల!



పరమ పవిత్రమైన కార్తీకమాసానికే 'దామోదర మాసమని' కూడా పేరు. వైష్ణవ సంప్రదాయాన్ని పాటించేవారిలో కొందరు ఈ ప్రత్యేక మాసాన్ని పౌర్ణమినుండి పౌర్ణమివరకు, మరికొందరు అమావాస్యనుండి అమావాస్య వరకు జరుపుకుంటారు. ఈ మాసం పొడుగునా భక్తులు శ్రీకృష్ణుడిని దామోదరుడిగా కొలవడం విశేషం. తల్లి యశోద చేతిలో బద్ధుడై తాడుతో రోకలికి కట్టేయించుకున్న చిన్ని కృష్ణుని లీలనే 'దామోదర లీల'గా ప్రసిద్ధి చెందింది. ఆ విశేషాలే ఈవారం ఇక్కడ.

**గోష్టే దామోదర ఇతి గోపీభిః పరిగీయత**

శ్రీకృష్ణునికిగల ఈ దామోదర నామం గొప్పతనాన్ని ఈ శ్లోకం చక్కగా వివరించింది. శ్రీకృష్ణుడు ఏ విధంగా భక్త పరాధీనుడో 'దామోదర లీల' చాటుతుంది. శ్రీకృష్ణుడు దేవాదిదేవుడైనా, దేవతామూర్తులు అందరూ వారి ఆధీనంలోనే వున్నా తన విశుద్ధభక్తురాలైన యశోదమ్మకు మాత్రం తానే బద్ధుడయ్యాడు. అదెలా అన్నదే ఇక్కడ అత్యంత ఆసక్తికరం. యశోదా కృష్ణుల మధ్యగల ఈ వాత్సల్యరసాన్ని శ్రీల ప్రభుపాదులవారు గొప్పగా వ్యాఖ్యానించారు. 'దేవదేవుడైన శ్రీకృష్ణుని లీలలతో కలిగే సంభ్రమాశ్చర్యాలకు ఇదొక ఉదాహరణ. సకల సర్వావస్థలలోనూ భగవంతుడు భగవంతుడే. తాను దేవాదిదేవుడైనా సరే, తన శుద్ధభక్తుని ముందు మాత్రం ఒక ఆటవస్తువుగా మారతాడు. విశుద్ధభక్తులైనవారు కేవలం అంతటి నిర్మలమైన ప్రేమభావనతోనే శ్రీకృష్ణునికి భక్తిపూర్వక సేవలు చేస్తారు. ఆ సమయంలో ఆ శుద్ధభక్తులు ఒక్కోసారి భగవంతుని నిజస్థితినీ మరచిపోతుంటారు. సహజ అనురాగంతో, అప్రయత్న పూర్వకంగా, ఐశ్వర్యభావ రహితంగా వారు చేసే ఆరాధనలను భగవంతుడు మరింత ప్రియంగా స్వీకరిస్తాడు.

**భగవంతుడు ఎప్పుడు అతిప్రసన్నుడవుతాడు?**

సాధారణంగా, ఎక్కువ మంది భక్తులు భగవంతుణ్ణి ఐశ్వర్యభావంతోనే సేవిస్తుంటారు. కానీ, భక్తుడు తన విశుద్ధమైన ప్రేమానురాగాల కారణంతో 'భగవంతుడు తనకన్నా అంత ముఖ్యుడు కాదని' తలుస్తుంటాడు. అప్పుడే ఆ దేవదేవుడు అతిప్రసన్నుడవుతుంటాడు. ఆదిధామమైన గోలోక బృందావనంలో ఇలాంటి భావనలోనే దామోదర లీలలు సాగాయి. కృష్ణుని స్నేహితులు అతనిని తమలో ఒకనిగానే భావించారు. మర్యాదపూర్వకమైన ప్రత్యేకతలు చూపాలని అనుకోలేదు. అదే విధంగా, విశుద్ధభక్తులైన శ్రీకృష్ణుని తల్లిదండ్రులుకూడా అతనిని తమ పిల్లాడిలానే భావించారు. తల్లిదండ్రుల చివాట్లనూ 'వేదమంత్రాల ప్రార్థనలకన్నా ప్రియంగా' విన్నాడు. జనసామాన్యాన్ని ఆకర్షించే నిమిత్తం దివ్యధామమైన గోలోక బృందావనంలోని తన నిత్యలీలలను ప్రదర్శించేందుకు ఆ దేవదేవుడైన శ్రీకృష్ణుడు ఈ భౌతిక జగత్తులో అవతరించినపుడు తన తల్లి యశోదకు సంపూర్ణ ఆధీనతనే ప్రదర్శించాడు. వెన్నకుండలను పగులగొట్టి అందులోని వెన్నను మిత్రులకు, తోటి ఆటగాళ్లకు, బృందావనంలోని భాగ్యవంతమైన కోతులకు పంచి పెట్టి, యశోదమ్మ కూడబెట్టిన వెన్నను పాడు చేసేవాడు.

**కన్నీటి పర్యంతమైన కృష్ణుడు..**

యశోదమ్మ అది చూసి, ప్రేమతో తన పుత్రునిపట్ల ఒక బూటకపు శిక్షను ప్రదర్శించాలని అనుకుంది. సాధారణంగా, ఇండ్లలో జరిగే విధంగా 'ఒక తాడు తెచ్చి బంధిస్తున్నానని' కృష్ణుడిని భయపెట్టింది. యశోదమ్మ చేతిలోని తాడును చూసి భగవంతుడు భయంతో తల దించుకొని, సామాన్య బాలుని వలె ఏడవటం ప్రారంభించాడు. ఆ కన్నీటితో కంటి కాటుక చెదరిపోయింది. కన్నీరు చిన్నిబుగ్గలపై ఏకధాటిగా కారసాగింది. శ్రీకృష్ణుని దివ్యస్థితిని గురించి తెలిసిన కుంతీదేవికి ఈ సన్నివేశం అత్యంత ప్రియంగా తోచింది. వాస్తవానికి, శ్రీకృష్ణుడు భయానికే భయం కలిగించేవాడైనా తనను శిక్షించాలనుకున్న తల్లిని చూసి భయపడ్డాడు. కుంతీదేవికి ఆ దేవదేవుని దివ్యత్వం తెలుసు.

యశోదమ్మ ఇవేవీ పట్టించుకోలేదు. ఆమె స్థితి కుంతీదేవికన్నా ఉన్నతమైంది. యశోదమ్మ భగవంతుడినే తన పుత్రునిగా పొంద గలిగింది. అయితే, తన పుత్రుడు భగవంతుడనే విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేసింది ఆ దేవదేవుడే. ఒకవేళ ఆమెకు శ్రీకృష్ణుని దివ్యత్వమే తెలిసి వుంటే అతనిని శిక్షించడానికి సంకోచించేది. కానీ, తాను తన ప్రియమైన తల్లిముందు బాల్యచేష్టలను ప్రదర్శించాలని శ్రీకృష్ణుడు తలచడం వల్ల ఆ విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేశాడు.

**ఎంతటి అదృష్టవంతురాలో..**

ఆ తల్లి తనయుల నడుమ వాత్సల్య భావన అక్షరాలకు అందనిది. అత్యంత సహజాతి సహజంగా అది వెల్లడైంది. ఈ సంఘటనను తలచుకున్న కుంతీదేవి మోహపరవశురాలైంది. ఆ తల్లీ తనయుల ప్రేమను కీర్తించడం కన్నా మరొకటి చేయలేకపోయింది. సర్వశక్తి సంపన్నుడైన శ్రీకృష్ణుడినే ప్రియపుత్రునిగా అదుపులో వుంచగలిగిన యశోదమ్మ ప్రేమస్థితి అద్వితీయం, అనిర్వచనీయం. చరాచర జగత్తులోని సమస్త ప్రాణులకూ ముక్తిని ప్రసాదించేవాడైన ఆ దేవదేవునితో బ్రహ్మదేవుడు గాని, పరమశివుడు గాని, చివరకు అర్ధాంగి సాక్షాత్తు లక్ష్మీదేవి గాని పొందని దుర్లభమైన కృప తల్లి యశోద పొందింది (శ్రీమద్భాగవతం: 10.9.20). శ్రీల ప్రభుపాదవంటి గొప్ప విశుద్ధభక్తుని మార్గనిర్దేశకత్వంలో 'మనమూ శ్రీకృష్ణునిపై అంతటి గొప్పభక్తిని కలిగివుందాం'. అంతటి నిర్మల భక్తుడు మాత్రమే కృష్ణభక్తిని జాతి, కుల, మత బేధాలకు అతీతంగా సమస్త మానవాళికీ ప్రసాదించగలడు.

**భగవంతుడు ఒక్కడే!**

ఎంతోమంది తాము భగవంతుడవ్వాలనే కోరికతో ఆధ్యాత్మికంగా అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వారికి చివరకు మిగిలేది వట్టి ప్రయాస మాత్రమే. ఎందుకంటే, జీవాత్మ ఎన్నటికీ భగవంతుడు కాలేడు గనుక. భగవంతుడనేవాడు ఎన్నటికీ ఒక్కడే. జీవాత్మలమైన మనమంతా భగవంతుని అంశా స్వరూపులం. పరమాత్మ ముందు జీవాత్మ అత్యంత అల్పం. కేవలం మనలోని అహంకారమే మనం పరమాత్మతో సమానమనే భావనను కలిగిస్తుంటుంది. ఇది మానవుని అతిపెద్ద భ్రమ. కానీ, భక్తులు మాత్రం తమకుగల విశుద్ధమైన ప్రేమతో యశోదమ్మలా భగవంతుణ్ణే జయిస్తుంటారు. ఇది శ్రీకృష్ణుడు తన భక్తులపై చూపే కారుణ్యవర్షం. యశోదమ్మ పొందిన ఈ మహద్భాగ్యాన్ని శుకముని కొనియాడిన తీరు అపురూపం.



సత్యమేవ జయతే






# అంబేద్కర్ అభయ హస్తం డబ్బులు 12 లక్షల రూపాయలు ఎక్కడ? -మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**సత్యమేవజయతేబితెలంగాణ** ాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు మరియు గిరిజనులకు అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా ఇస్తామని చెప్పిన 12 లక్షల రూపాయలు ఎక్కడ అని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దగా కోరు ఈ జుటాకోరు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అప్పుడు దళితులకు మరియు గిరిజనలకు 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేసింది అని తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేకమైన రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.స్థానికంగా ఉన్న ఎంపీ ఎమ్మెల్యే ఈ నియోజకవర్గంలోని ప్రతి గిరిజనులకి ప్రతి దళితునికి అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షల రూపాయలు మంజూరు చేయించాలని కోరారు.

గిరిజన దళిత బిడ్డలు మీ ఆటలన్నీ చూస్తున్నారు అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ భరతం పడతారు అని మిమ్మల్ని ఊర్లలో తిరగనియ్యరు అని తెలిపారు.

# ఛలో పార్లమెంట్ మార్చ్ 24,2025



**సత్యమేవ జయతే - హైదరాబాద్**

హైదరాబాద్ : 2019 మోటారు వాహనాల చట్ట సవరణ బిల్లు . ఉపసమరించుకోవాలి . రవాణా రంగా కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. సీఐటీయూ ప్రపంచంలోనే అత్యుత్తమ సేవలలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రంగం రవాణా రంగం. సమాజం అభివృద్ధిలో మనుషుల పురోగతి జీవన చక్రం రవాణా రంగం. ఇందులో ప్రజా రవాణా, వస్తు రవాణా రెండు ప్రధానమైనవి. ట్రాన్స్పోర్ట్ రంగం లో ప్రజల దైనందిక జీవితంలో మానవ మనుగడకు ప్రజా సౌకర్యార్థం ప్రజలను ఒక చోటు నుండి మరొక చోటుకు తీసుకుపోవడం ఉపాధి ఉద్యోగం కోసం ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి తరలించే సాధనమే ప్రజా రవాణా. ప్రజల నిత్యవసరాల కోసం వినిమయ వస్తువులు, నిత్యవసర వస్తువులు, పారిశ్రామిక ముడి సరుకులు శాస్త్ర సాంకేతిక ఆధునిక పరికరాలు మొదలైన వాటిని ప్రజలకు చేరువ చేయడం కోసం వస్తు రవాణా రెండవది. రవాణా రంగం లేకపోతే ప్రపంచం ఇంత అభివృద్ధి అయ్యేదే కాదు. దూరంగా ఉన్న మనుషులను దగ్గర చేయడం. ప్రజా అవసరాల నిమిత్తం ఉత్పత్తి అయిన వస్తువులు లను ప్రజలకు చేరువ చేసేది రవాణా రంగం మాత్రమే. ఇంతటి ప్రాధాన్యతా రంగంలో పనిచేస్తున్న రవాణా రంగం కార్మికులకు ఆదరణ మాత్రం శూన్యం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది పైగా రవాణా రంగా కార్మికులు ఉన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 6 కోట్లకు పైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారు. రవాణా రంగంపై ప్రత్యక్షంగా పరోక్షంగా 10 కోట్ల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. రవాణా రంగా కార్మికులు తమ జీవితాన్ని ప్రాణాన్ని పణంగా పెట్టి అనునిత్యం ప్రమాదాలతో సావాసం చేసే సాహసకుడు రవాణా రంగం కార్మికుడు. ఇటువంటి కార్మికులకు అటు కేంద్ర ప్రభుత్వా%శీ%, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన లేదు. పైగా రవాణా రంగ కార్మికులపై అనేక రకాలైన భారాలు మోపుతూ వారి బ్రతుకులను చిన్నాభిన్నం చేస్తున్నారు నేటి పాలకులు. పబ్లిక్ మరియు ప్రయివేట్ మోటార్ వాహనాలు చట్టం 1939 ని రద్దు చేసి స్వాతంత్ర అనంతరం మోటార్ వాహనాల చట్టంలో అనేక మార్పులు చేయడం జరిగింది నాటి, నేటి పాలకులు. 1961లో సవరణ చట్టం చేసారు.ఆ తర్వాత 1988-1989 మోటార్ వాహనాల చట్టం తెచ్చారు. దీనిలో కొన్ని విధి విధానాలు రూపొందించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, లైసెన్స్ నియమ నిబంధనల అమలు, నిబంధనలు పాటించని వాటిపై జరిమానాలు విధించడం ఇందులో కీలకమైన అంశాలు. రోడ్డుపై నడుస్తున్న ప్రతి వాహనానికి ఆర్టీవో రిజిస్ట్రేషన్ తప్పనిసరి ఉండాలి. కమర్షియల్, నాన్- కమర్షియల్ వాహనాలకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ట్రాఫిక్ నియమ నిబంధనలు రోడ్ భద్రత, రోడ్ సేఫ్టీ, సీట్ బెల్ట్, ఇన్సూరెన్స్, ఓవర్ స్పీడ్ గూడ్స్ ట్రాన్స్పోర్ట్, వాహనాల నియంత్రణ, కాలుష్య నియంత్రణ (పియుసి) సర్టిఫికెట్లు మరియు సాధారణ జరిమానాలు సెక్షన్-3 లైసెన్స్ తప్పనిసరి. సెక్షన్ -4, 16 సంవత్సరాల లోపు వారికి లర్నింగ్ లైసెన్, 18 సంవత్సరాలు పర్మనెంట్ లైసెన్స్ ఇవ్వబడుతుంది. సెక్షన్-39 వాహనాలు రిజిస్ట్రేషన్ తప్పనిసరి. సెక్షన్ -112 రాష్ట్రాల పరిధి లో వేగాన్ని నియంత్రించడం. సెక్షన్-140 థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్. సెక్షన్ 185 డ్రంక్ అండ్ డ్రైవ్ లేదా మాదకద్రవ్యాల రవాణా అరికట్టడం లేదా నియంత్రించడం. ఇందులోని ప్రధాన అంశాలు.ఈ చట్టం జూలై 1, 1989లో నుండి అమల్లోకి వచ్చింది. రవాణా వ్యవస్థ, రవాణా రంగం విస్తరించింది.వాహనాల రద్దీ పెరిగింది. ప్రైవేటు, ప్రభుత్వ వాహనాలు వస్తురవాణా వాణిజ్య వాహనాలు విపరీతంగా పెరిగివి. దీని మూలంగా పర్యావరణ కాలుష్యం విపరీతంగా పెరిగింది. వీటన్నింటిని నియంత్రించడం కోసమని బీజేపీ పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2019 కొత్త మోటార్ వాహనాల చట్ట (సవరణ) బిల్లు తీసుకొచ్చింది. దీనిని ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేస్తుంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 1961, 1989 మోటార్ వెహికల్ యాక్ట్ కు సవరణ చేసి 2019 జూలై 31న కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో మెజార్టీ సభ్యుల ఆమోదంతో కొత్త బిల్లుకు స్వీకారం చుట్టుంది. ఈ కొత్త చట్టం ద్వారా మెరుగైన రవాణా సదుపాయాలు, ప్రజా రవాణా వ్యవస్థ, రోడ్డు భద్రత, ఆటోమేషన్ మరియు ఆన్లైన్ సేవలు మెరుగుపడుతుందని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది. కానీ ఇది అమలయితే మాత్రం మోటార్ వాహనాల వర్కర్స్, డ్రైవర్స్ తో పాటు సామాన్య ప్రజలపై కూడా విపరీతమైన భారాలు పడతాయి. నిత్యవసర వస్తువుల ధరలతో పాటు అనేక రకాలైన వస్తువు సేవల ధరలు విపరీతంగా పెరుగుతాయి. 2019 కొత్త మోటార్ వాహనాల సవరణ చట్టం హిట్ అండ్ రన్ ద్వారా ట్రాఫిక్ ఆంక్షలు కఠినతరం చేసి అధిక జరిమానాలు విధించడం వల్ల రవాణా రంగంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. కొత్త చట్టం అమలు అయితే వాహన యజమానులతో పాటు డ్రైవర్లు, వర్కర్లు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఈ కొత్త చట్టం ప్రకారం 1).లైసెన్ లేకుండా డ్రైవింగ్ చేస్తే 5000 రూపాయలు జరిమాన కనీసం మూడు నెలల జైలు శిక్ష. 2).ఇన్సూరెన్స్ లేకుంటే 2000 రూపాయల జరిమానా మూడు నెలల జైలు శిక్ష. 3).నాన్ రిజిస్ట్రేషన్ వాహనాలకు 2000 రూపాయలు జరిమాన. 4).మైనర్ (జువానైల్ )వ్యక్తులు వాహనం నడిపితే వాహన యజమానికి 25 వేల రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష. 5).డ్రంక్ అండ్ డ్రైవ్ పదివేల రూపాయలు జరిమానా తోపాటు జైలు శిక్ష మూడుసార్లు కు పట్టుబడితే లైసెన్స్ రద్దు. 6).ర్యాస్ డ్రైవింగ్ 5000 రూపాయలు జరిమానా. 7). ఓవర్ స్పీడ్ 2000 రూపాయలు జరిమానా. 8).సిగ్నల్ జంపింగ్ వెయ్యి నుండి 5వేల వరకు జరిమానా విధించబడుతుంది. 9).హెల్మెట్ ధరించకపోవడం వల్ల వెయ్యి రూపాయల జరిమానా మూడు నెలల పాటు లైసెన్స్ రద్దు . 10).డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడితే 5000 రూపాయల జరిమానా. 11).ఓవర్ లోడింగ్ వాహనాల సైజును బట్టి 1000 నుండి 20,000 వరకు జరిమానా విధించబడుతుంది. 12). ఫిట్నెస్, రాంగ్ రూటు, సీట్ బెల్ట్, పైలట్ మరియు పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (పియుసి) లేకుండా డ్రైవింగ్ చేస్తే 500 రూపాయలకు పైన జరిమానా. 13).నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాన్ని నడపరాదు. దీనికి గాను 1000 రూపాయలు జరిమానా. 14).తక్కువ లైటింగ్ ఎక్కువ హారన్ ఉపయోగించిన 500 రూపాయల జరిమానా. 15).నో పార్కింగ్ జోన్లలో పార్కింగ్ చేసిన వాహనాలకు 500 రూపాయల ఫైన్ వేయబడుతుంది. ఇన్ని రకాల ఆర్థిక భారాలు, ఆన్లైన్ చాలాన్లు వేస్తే రవాణా కార్మికులకు మిగిలేది ఏమిటి.. కార్మికులు బ్రతికేది ఎట్లా.. రవాణా రంగం కార్మికుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ వెహికల్ యాక్ట్ హిట్ అండ్ రన్ సవరణ చట్టాన్ని తెచ్చామని కల్లబొల్లి మాటలు చెప్తుంది. ఈ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి. ఈ సవరణ చట్టం ద్వారా రవాణా రంగ కార్మికుల పైనే కాక పరోక్షంగా ప్రజలపై విపరీతమైన భారాలు పడతాయి. పైగా కొత్త చట్టం వల్ల రవాణా రంగ%శీ% అభివృద్ధి కోసమే అని, రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లు, హెల్పర్లకు మరియు కార్మికులకు ఎంతో మేలు చేస్తుందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సుద్దులు చెప్తుంది. ప్రైవేట్ యాప్ లను నియంత్రించి కేంద్ర ప్రభుత్వమే కేరళ రాష్ట్రం తరహాలో ప్రత్యేక యాప్ ను రూపొందించి అందుబాటులోకి తేవాలి. ప్రైవేట్ యాప్ ల దోపిడీని నియంత్రించాలి, నివారించాలి. భారీ పారిశ్రామిక సరుకు రవాణా, నిత్యావసర వస్తువుల రవాణా ప్రయివేట్ యాప్ లకు అనుసంధానం చేయడం వల్ల బేరం ఆడే అవకాశం ఉండదు. ఈ భారాలు, జరిమానాల మూలంగా వాహనదారులు ట్రాఫిక్, నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తారని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. ఈ-చాలన్ ద్వారా ట్రాఫిక్ డిజిటల్ మానిటరింగ్ జరుగుతుంది. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రమాద బాధితులకు నష్టపరిహారం సులభతరం అవుతుంది. ట్రాఫిక్ రూల్స్, చట్టాల అమలు వల్ల బాధ్యత పెరుగుతుంది. ప్రాణహానినీ కట్టడి చేయవచ్చు, మరణాలను తగ్గించవచ్చు . రోడ్ సేఫ్టీ వల్ల సమర్థవంతమైన రోడ్ నెట్ వర్క్, ఆన్లైన్ సేవల కోసమని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది. భారత రాష్ట్రపతి సంతకం చేసిన తర్వాత కొత్త మోటార్ వాహనాల (సవరణ) బిల్లు 2019 చట్టంగా మారబోతోంది. ఈ కొత్త చట్టం అమలు ఐతే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడంలో దోహదపడుతుందని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది. వాహన చోదకులు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తారని, వాహన యజమానులు మరియు డ్రైవర్ల పై విధించిన భారీ జరిమానాలనతో దేశంలో ప్రజలందరికీ మెరుగైన రవాణా వ్యవస్థను అందించడానికి దోహదపడుతుంది అని కేంద్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతుంది . ఇది నాణేనీకీ ఒకవైపు మాత్రమే. ఈ చట్టం అమలయితే జాతీయ రహదారుల పై టోల్ గెట్ బాదుడు అధికమవుతుంది. గ్రామీణ ప్రాంత సర్వీస్ రోడ్డు సేవలకు సర్వీస్ టాక్స్ పేరుతో చార్జీలు వసూలు చేపడతారు. వస్తు రవాణా, సేవలధరలు పెరుగుతాయి. దీనికి తోడు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం మూలంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలపై భారాలు పడతాయి....! రవాణా రంగ%శీ% కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ యాప్ లను నియంత్రించి దోపిడిని అరికట్టాలి. కొత్త చట్టం సవరణ ఉప సంబంధించి కోవాలి. కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. ప్రజా సౌకర్యార్థం ప్రభుత్వమే కొత్త యాప్ రూపొందించి అమలు చేయాలి. రవాణా రంగం కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల మార్చ్ 24వ తేదీన తలపెట్టిన చలో (ఢిల్లీ) పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పబ్లిక్ మరియు ప్రైవేటు రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లు, హెల్పర్, వర్కర్లందరూ పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపునిస్తోంది.

# కడ్తాల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాడి రైతుల చలో ప్రజా భవన్

**- పాడి పశువులతో ప్రజా భవన్ కు బయలుదేరిన ప్రజాప్రతినిధులను అరెస్టు చేసిన కడ్తాల్ పోలీసులు**

**- పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే అసెంబ్లీతోపాటు మంత్రుల ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరిక**




సత్యమేవ జయతే - కడ్తాల్ కడ్తాల్ : కడ్తాల్ మండలంలో పాడి రైతులు రోడ్డు ఎక్కారు. కడ్తాల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పాడి రైతులకు పెండింగ్ లో ఉన్న పాల బిల్లులను చెల్లించాలని చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు మన తెలంగాణ బీసి మహాసభ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పాడి పశువులతో మహా పాదయాత్ర చేసుకుంటూ ప్రజా భవన్ కు బయలుదేరారు. పాదయాత్ర చేసుకుంటూ ప్రజాభవన్ కి బయలుదేరిన నాయకులతో పాటు పలు ప్రజాప్రతినిధులను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ పాడి రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. నెలలు గడుస్తున్న పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించక రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తుందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టుల పర్వాన్ని కొనసాగి స్తుందని మండిపడ్డారు. పరితగతన పెండింగ్లో ఉన్న పాల బిల్లును చెల్లించకపోతే అసెంబ్లీతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ ఎంపీటీసీలు గోపాల్ ప్రియ రమేష్ రంగయ్య రైతు కోఆర్డినేటర్ వీరయ్య రైతు సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్ తులసి రామ్ కృష్ణయ్య పాడి రైతులు రాములు యాదవ్ రాజు పకీర నాయకులు నరసింహ రామచంద్రయ్య రమేష్ పాండు సిహెచ్ మహేష్ మల్లేష్ పవన్ హెచ్ ఆర్ మహేష్ అంజి శ్రీశైలం బాబా హం జద్ రమేష్ సరియా రవి శ్రీను కుమార్ శ్రీకాంత్ చందర్ మల్లేష్ రవి రమేష్ నాగార్జున సాయికుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగడి గురుకుల పాఠశాల విద్యార్థి తబిత ను పరామర్శించిన టీచర్ పై చర్యలు తీసుకుం టమని హామీ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్....





**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ . ..**వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఆత్మహత్య ప్రయత్నం చేసి గాయపడిన విద్యార్థిని తబితను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆయన స్వయంగా కలిశారు

సంఘటన పూర్వ వివరాలను తెలుసుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ విద్యార్థినికి ధైర్యం తెలపడంతో పాటు, విచారణ చేయించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.సంఘటన జరిగిన రోజు వెంటనే స్థానిక నాయకులను కొత్తగడి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వద్దకు పంపి గాయపడిన విద్యార్థిని తబిత కు అవసరమైన వైద్య సహాయం అందించాల్సిందిగా సభాపతి ప్రసాద్ కుమార్ ఆదేశాలు జారీ చేయడంతో పాటుగా విద్యార్థిని తబిత కు న్యాయం చేస్తాం అని అన్నారు.టీచర్ పై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ కార్య క్రమంలో వికారాబాద్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ తది తరులు పాల్గొన్నారు...

# ప్రధనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్య మేవ జయతే నగల్గిద్ద**నాగలిగిద్ద మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్ గారి సోదరుడు ప్రకాష్ గారి ప్రధనం కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి మండల యువత అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, శ్రీధర్ పటేల్, సునీల్ పటేల్ దిగంబర్ ఓంకార్ ధనరాజ్ తదితరులు ఉన్నారు.

# ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్య మేవ జయతే మనూర్** మనూర్ మండలం మైయికోడ్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చంద్రకాంత్ గారి కూతురి ఎంగేజ్మెంట్ వేడుకలకు హాజరై వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ సర్పంచ్ సుధాకర్, శివకుమార్, కర్ణం కృష్ణ, సంగప్ప తదితరులు ఉన్నారు.

# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేనారాయణఖేడ్ నిజాంపేట్ మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన పాశం బాల్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుమారులు మాణిక్ రెడ్డి,మోహన్ రెడ్డి,శ్రీనివాస్ లను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ సర్పంచ్లు మాణిక్ రెడ్డి,వెంకటేశం, నాయకులు బంగారు రాజు, తదితరులు ఉన్నారు.

సత్యమేవ జయతే

గురువారం 06 మార్చి 2025

## విశ్వేశ్వర ఆలయం లో ముగింపు పూజ కు వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.





**సత్య మేవ జయతే వికారాబాద్.. టౌన్..,** వికారాబాద్ మున్సిపల్ లోని న్యూ గాంధీ గంజ్ లో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త అర్ధ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చివరిరోజు సహస్ర కళాశాభిషేకం, అలంకారం, శివపార్వతుల కళ్యాణం, పూజ కార్యక్రమనికి విశిష్ట అతిధిగా బ్రహ్మ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు అదేవిదంగా ముఖ్య అతిధిగా తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్ విచ్చేసి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ మహోత్తర కార్యక్రమంలొ భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ఆధ్యాత్మిక సేవా సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కీలక నిర్ణయం తీసుకున్న మీనాక్షీ నటరాజన్ ...



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్.
కాంగ్రెస్ నేతలను మూడు కేటగిరీలుగా విభజించిన కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు మొదటి నుంచి కాంగ్రెస్ లోనే ఉన్నవాళ్లు ఒక గ్రూప్..
ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు రెండో గ్రూప్.. గా ఉంచారు
అధికారంలోకి వచ్చాక పార్టీలో చేరినవారు మూడో గ్రూప్ గా విభజించారు.పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో కేటగిరీల వారీగా ప్రాధాన్యత ఉంటుందని తెలిపిన మీనాక్షి నటరాజన్.. అన్నారు ఈమె తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి తీసుకున నిర్ణయం అర్థం కావడం లేదు ప్రజలు కొత్త మంది అభిప్రాయ పడుతున్నారు..

## ఏసీబీకి చిక్కిన కోరుట్ల ఎస్సై శంకరయ్య..



జగిత్యాల జిల్లా : 5 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఎసిబి డీఎస్పీ రమణ మూర్తి..పేకాట ఆడుతూ పట్టుబడ్డ 8 మందిని పట్టుకుని కేసు నమోదు చేస్తానని తెలపడంతో 5 వేల రూపాయలు లంచంగా తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు.

### ఈరోజు గద్వాల్ జిల్లా స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో భీమ్ దీక్ష పోస్టర్ ఘనంగా రిలీజ్ చేయడం జరిగింది



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు స్వేరోస్ భీమ్ దీక్ష పోస్టర్ రిలిజ్ ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వేరోస్ రాష్ట్ర కమిటీ మెంబర్ దేవన్నగారు ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. గద్వాల జిల్లా స్వేరోస్ ఉపాధ్యక్షులు రఫీ గారి ఆధ్వర్యంలో భీమ్ దీక్ష పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది అదేవిధంగా స్వేరోస్ నాయకులు మరియు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అతుకు రహమాన్ గారు మరియు శంకర్ గాజుల కృష్ణారెడ్డి రాము శీను తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం

**సత్యమేవ జయతే - ఖమ్మం**
ఖమ్మం : కమిషనర్ చాంబర్ ఎదుట పురుగుల మందు తాగిన మాధవి అనే ఉద్యోగిని
పబ్లిక్ హెల్త్ వర్కర్ గా పని చేస్తున్నపుడు మాదవిని కావాలనే అకారణంగా సస్పెండ్ చేసారని మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం
ఆర్ఐగా పని చేసిన సుదాకర్ తనని లైంగికంగా వేదించే వాడని ఆరోపించిన గతంలో అధికారులు పిర్యాదు చేసిన మాదవి



ఆర్ఐ సుధాకర్ వేదింపులు తాట్టుకోలేక 2019 పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన మాదవి
సుధాకర్ పై కేసు పెట్టిందని కావాలనే అసిస్టెంట్ కమీషనర్ తో కలిసి మాదవిని సస్పెండ్ చేశారని ఆరోపించిన మాదవి
గత నాలుగు రోజులు గా కమిషనర్ ను కలిసేందుకు ప్రయత్నించగా సిబ్బంది అడ్డుకోవడంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగిన మాధవి
ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు...

## ఎల్‌డీఎల్, హెచ్‌డీఎల్ అంటే ఏమిటి..? కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవాలంటే ఏం చేయాలి..?




**సత్యమేవ జయతే - హెల్త్ టిప్స్**
మన శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా చేరితే రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడి హార్ట్ ఎటాక్ సంభవిస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే. హార్ట్ ఎటాక్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే కొలెస్ట్రాల్ ఎక్కువగా చేరడం అనేది ఇందుకు ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మనం పాటించే ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్తమైన జీవన విధానం వల్లే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోతుంటాయి. ఈ క్రమంలోనే కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నవారు ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు కొన్ని రకాల ఆహారాలను అసలు తినకూడదు.
బ్రేక్‌ఫాస్ట్..
నిత్యం ఉదయాన్నే చాలా మంది ఇడ్లీ, దోశ వంటివి తింటుంటారు. వీటిని అధికంగా తింటే శరీరంలో పిండి పదార్థాలు ఎక్కువగా చేరుతాయి. ఇవి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. కనుక ఉదయం ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తినాలి. ముఖ్యంగా కోడిగుడ్లను తీసుకోవాలి. అలాగే తాజా పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, నూనె పదార్థాలను తినడం తగ్గించాలి. వీటి వల్లే కొలెస్ట్రాల్ అధికంగా పేరుకుపోతుంది. మద్యం సేవించడం మానేయాలి. ధూమపానం చేయకూడదు. ఉప్పును తగ్గించాలి. సర్వ రోగాలకు ఇదే ప్రధాన కారణం కనుక ఉప్పును తీసుకోవడాన్ని తగ్గించాలి. ఇక కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు ఈ జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు పలు ఆహారాలను నిత్యం తీసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు.
ఎల్‌డీఎల్, హెచ్‌డీఎల్..
మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్స్ ఉంటాయి. ఒకటి చెడు కొలెస్ట్రాల్ కాగా దీన్నే ఎల్‌డీఎల్ అంటారు. ఇంకొకటి మంచి కొలెస్ట్రాల్. దీన్నే హెచ్‌డీఎల్ అంటారు. ఎల్‌డీఎల్ తగ్గాలంటే హెచ్‌డీఎల్ పెరగాలి. ఇందుకు హెచ్‌డీఎల్‌ను పెంచే ఆహారాలను తినాలి. హెచ్‌డీఎల్‌ను పెంచేందుకు యాపిల్ పండ్లు ఎంతగానో దోహదం చేస్తాయి. రోజుకు ఒక యాపిల్‌ను తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం రాదని చెబుతుంటారు. ఆ మాట అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. రోజుకు ఒక యాపిల్‌ను తింటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడడడమే కాదు, కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. ముఖ్యంగా ఎల్‌డీఎల్ తగ్గి హెచ్‌డీఎల్ పెరుగుతుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.
ఆహారాలు..
బీన్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా ఎల్‌డీఎల్‌ను తగ్గించుకోవచ్చు. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రిస్తుంది. అలాగే బ్లాక్ టీ లేదా గ్రీన్ టీని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ రెండింటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గడమే కాదు, కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఈ రెండు రకాల టీలను రోజూ తాగుతుంటే అధిక బరువు తగ్గుతారు. హెడీఎల్ పెరిగి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే వెల్లుల్లిని కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఎల్‌డీఎల్‌ను తగ్గించి హెచ్‌డీఎల్‌ను పెంచుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.

## థైరాయిడ్‌తో బాధపడుతున్నారా..? ఈ ఆహారాలను తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..!

సత్యమేవ జయతే : హెల్త్ టిప్స్
మన శరీరంలో ఉన్న గ్రంథుల్లో థైరాయిడ్ గ్రంథి కూడా ఒకటి. ఇది గొంతు మీద సీతాకోక చిలుక ఆకారంలో ఉంటుంది. ఇది అనేక విధులను నిర్వహిస్తుంది. శరీర మెటబాలిజంను, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది. థైరాయిడ్ పనితీరులో అసమతుల్యతలు ఉంటే తద్వారా శరీరం మొత్తంపై ప్రభావం పడుతుంది. మన శరీర మెటబాలిజం, నిర్మాణం, శక్తి స్థాయిలకు అవసరం అయిన అనేక క్రియలను థైరాయిడ్ నిర్వహిస్తుంది. ఈ క్రమంలోనే శరీరంలో థైరాయిడ్ గ్రంథి పనితీరు కొందరికి మందగిస్తుంది. దీంతో థైరాయిడ్ వచ్చిందని అంటారు. శరీరంలో ఐయోడిన్ స్థాయిలు తగ్గితే థైరాయిడ్ సమస్య వస్తుంది. అందుకనే అయోడిన్ ఉన్న ఉప్పును తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది.
పప్పు దినుసులు, బీన్స్..
పప్పు దినుసులు, బీన్స్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో అయోడిన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తుంది. వీటిని రోజువారి ఆహారంలో సలాడ్స్ లేదా సూప్స్‌లో తీసుకోవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అలాగే మీరు తినే ఆహారంలో అయోడైజ్డ్ ఉప్పు ఉండేలా చూసుకోవాలి. ప్రస్తుతం చాలా వరకు కంపెనీలు అయోడైజ్డ్ ఉప్పును తయారు చేస్తున్నాయి. ఉప్పులో కచ్చితంగా అయోడిన్‌ను కలపాలని ఎప్పటి నుంచో ప్రభుత్వం ఆదేశాలు అమలులో ఉన్నాయి. కనుక అన్ని కంపెనీలు అయోడైజ్డ్ సాల్ట్‌ను మాత్రమే తయారు చేస్తున్నాయి. కాబట్టి మీరు వాడుతున్న ఉప్పు అయోడైజ్డ్ సాల్ట్ అవునా, కాదా.. అన్న విషయాన్ని నిర్దారించుకుని వాడాలి.



అయోడిన్ ఉన్న ఉప్పు వాడితే ఈ పోషక పదార్థ లోపం రాకుండా చూసుకోవచ్చు.
పాలు, పాల ఉత్పత్తులు..
పాలు, పాల ఉత్పత్తుల్లోనూ అయోడిన్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా చీజ్, పెరుగు, పాలలలో అయోడిన్ ఉంటుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి కావల్సినంత అయోడిన్ లభిస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో అనేక జీవక్రియలు సాఫీగా నిర్వహించబడతాయి. కోడిగుడ్లలోనూ అయోడిన్ అధికంగానే ఉంటుంది. కోడిగుడ్లలో అయోడిన్‌తోపాటు జింక్, సెలీనియం కూడా అధికంగానే ఉంటాయి. ఇవి థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తాయి. కోడిగుడ్లను మీరు రోజూ ఉడకబెట్టి తింటే ఎంతో మేలు జరుగుతుంది.
చేపలు..
చేపల్లో అనేక పోషక పదార్థాలు ఉంటాయి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతోపాటు అయోడిన్ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. బెర్రీ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా థైరాయిడ్ సమస్య రాకుండా చూసుకోవచ్చు. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీలు ఇందుకు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ బెర్రీ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. జీవక్రియల వేగం పెరుగుతుంది. థైరాయిడ్ వల్ల వచ్చే అనేక సమస్యలను తగ్గించుకోవచ్చు.

## : పీడకలలతో భార్య నిద్రపట్టనీయకుండా చేస్తోంది.. క్రమశిక్షణ నోటీస్‌కు కానిస్టేబుల్ వైరల్ రిప్లై

సత్యమేవ జయతే - ఉత్తరప్రదేశ్
లక్నో: క్రమశిక్షణ నోటీస్‌కు ఒక కానిస్టేబుల్ వినూత్నంగా రిప్లై ఇచ్చాడు. భార్య తనకు పీడ కలలు రప్పిస్తోందని, నిద్ర పోనివ్వడం లేదని ఆరోపించాడు. దీంతో నిద్ర లేమి వల్ల డ్యూటీకి ఆసల్యమవుతున్నదని పేర్కొన్నాడు. కానిస్టేబుల్ ఇచ్చిన ఈ రిప్లై సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఈ సంఘటన జరిగింది. ప్రావిన్షియల్ ఆర్మ్డ్ కానిస్టేబులరీ (పీఏసీ) విభాగానికి చెందిన ఒక కానిస్టేబుల్ ప్రవర్తనపై క్రమశిక్షణా నోటీస్ జారీ అయ్యింది. ఫిబ్రవరి 16న ఉదయం బ్రీఫింగ్‌కు అతడు ఆలస్యంగా వచ్చాడని, దుస్తుల సరిగ్గా ధరించలేదని, తరచుగా యూనిట్ కార్యకలాపాలకు హాజరుకావడం లేదని అందులో ఆరోపించారు. తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘనలపై సమాధానం ఇవ్వాలంటూ బెటాలియన్ ఇన్‌చార్జ్ దల్నాయక్ మధుసూదన్ శర్మ ఆ కానిస్టేబుల్‌కు ఫిబ్రవరి 17న నోటీస్ జారీ చేశారు. కాగా, ఈ నోటీస్‌కు ఆ కానిస్టేబుల్ వినూత్నంగా రిప్లై ఇచ్చాడు. వైవాహిక వివాదం కారణంగా నిద్రలేమితో తాను బాధపడుతున్నట్లు తెలిపాడు. 'నా భార్య నా ఛాతిపై కూర్చుని నన్ను చంపేందుకు, నా రక్తాన్ని తాగేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా పీడ కలలు వస్తున్నాయి. ఫలితంగా రాత్రి పూట నిద్రపోలేకపోతున్నా. దీనివల్ల అధికారిక బ్రీఫింగ్‌కు ఆలస్యంగా వస్తున్నా' అని సమాధానం ఇచ్చాడు. నిరాశ, చిరాకు తొలగడం కోసం మందులు వాడుతున్నట్లు పేర్కొన్నాడు. మరోవైపు తన తల్లి నరాల రుగ్మతతో బాధపడుతున్నదని, తన



బాధను ఇది మరింత పెంచిందని ఆ కానిస్టేబుల్ తెలిపాడు. దీంతో జీవించాలన్న కోరికను కోల్పోయానని, దేవుడి పాదాల చెంతకు చేరాలనుకుంటున్నానని చెప్పాడు. ఆధ్యాత్మిక మోక్షం వైపు తనను నడిపించడం ద్వారా తన బాధను అంతం చేయాలని ఉన్నతాధికారులను ఆ లేఖలో అభ్యర్థించాడు.

కాగా, పీఏసీ కానిస్టేబుల్ ఇచ్చిన ఈ రిప్లై నోట్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో బెటాలియన్ అధికారులు దీనిపై సీరియస్‌గా స్పందించారు. ఇలా సమాధానం ఇవ్వడానికి ఆ కానిస్టేబుల్ ఉద్దేశం, ఈ లేఖ ప్రామాణికత, సోషల్ మీడియాలో వైరల్ కావడంపై దర్యాప్తు చేస్తున్నారు.

## మాయావతి మేనల్లుడు ఆకాష్‌ను.. తన పార్టీలోకి ఆహ్వానించిన రాందాస్ అథావాలే

సత్యమేవ జయతే - ఉత్తరప్రదేశ్

లక్నో: ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) చీఫ్ రాందాస్ అథావాలే తన పార్టీలోకి ఆహ్వానించారు. బీఎస్పీ నుంచి బహిష్కృతుడైన ఆయన చేరితే తమ పార్టీ యూపీలో మరింత బలపడుతుందని తెలిపారు. 'ఆయన (ఆకాష్ ఆనంద్) బాబా సాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలనుకుంటే, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరాలి. ఆయన (ఆకాష్ ఆనంద్) పార్టీలో చేరితే, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా యూపీలో మరింత బలపడుతుంది' అని అన్నారు. కాగా, తన రాజకీయ వారసుడిగా ప్రచారం జరిగిన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను బీఎస్పీ నుంచి మాయావతి సోమవారం బహిష్కరించింది. దీనికి ముందు పార్టీలోని అన్ని పదవుల నుంచి ఆయనను తప్పించింది. పార్టీ జారీ చేసిన షోకాజ్ నోటీస్‌కు ఆకాష్ ఆనంద్ ఇచ్చిన ప్రతిస్పందన 'స్వార్థపూరితమైనది, అహంకారపూరితమైనది' అని ఆమె ఆరోపించారు. బాబాసాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ ఆత్మగౌరవం, ఉద్యమ ప్రయోజనాల దృష్ట్యా, కాన్షీరామ్ క్రమశిక్షణా సంప్రదాయాన్ని అనుసరించి, మామ అశోక్ సిద్ధార్థ్ ప్రభావంలో ఉన్న ఆకాష్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు మాయావతి పేర్కొన్నారు.





## యూజీసీ నూతన నిబంధనల ముసాయిదాను వ్యతిరేకించండి : డాక్టర్ కొండా నాగేశ్వర్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూజీసీ నూతన నిబంధనల ముసాయిదాను అందరూ వ్యతిరేకించాలని ఓయూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని చెప్పారు. యూజీసీ నూతన నిబంధనలను వ్యతిరేకిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్‌లో సదస్సును నిర్వహించారు.

ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. యూజీసీ నూతన నిబంధనల ద్వారా యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందన్నారు. ఇది పూర్తిగా యూనివర్సిటీల విధ్వంసానికి, రాజకీయ జోక్యానికి ఆద్యం పోసే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకించి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియామకంలో నూతన ముసాయిదా ప్రకారం వ్యాపారవేత్తలు, పరిపాలన అనుభవం లేని వారు వైస్ ఛాన్సలర్ అయ్యి వర్సిటీలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తారని ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను యూనివర్సిటీలలో జొప్పించేందుకు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకొని వివిధ రూపాలలో ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. విద్యాలయాలను కాషాయ కేంద్రాలుగా మార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోకపోతే భవిష్యత్తులో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్ష లా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.




ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కే వేణుగోపాల్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యలో డిటెన్షన్ విధానం తీసుకురావడం వలన బాల కార్మిక వ్యవస్థను పెంచి పోషించేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల సామర్థ్యం, ప్రమాణాలు పెరిగేందుకు ఇది ఎంత మాత్రం ఉపయోగపడదని అభిప్రాయపడ్డారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులు, కేంద్ర ప్రభుత్వం 10 శాతం నిధులు, దేశ జీడీపీలో ఆరు శాతం నిధులను కేటాయించి అట్టడుగు వర్గాల నుంచి ప్రతి ఒక్కరికి విద్య అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.. దాన్ని పక్కనపెట్టి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకోకుండా డిటెన్షన్ విధానం తీసుకువచ్చి తిరిగి 50 సంవత్సరాలు వెనుకకు తీసుకువెళ్లడమే అవుతుందని అన్నారు.

# పోలీసుల ఔదార్యం.. ఇంటర్ విద్యార్థిని సకాలంలో పరీక్ష కేంద్రానికి తరలింపు

సత్యమేవ జాయతే - జనగామ

జనగామ : పోలీసులు అందరు క్రౌర్యంగా ఉండరని, వారిలో సైతం మానవత్వం ఉంటుందనే సంఘటనలు పలు మార్లు రుజువు అవుతుంటాయి. ఖాకీలంటే కాఠిన్యమే కాదు, కరుణను సైతం పంచుతారనే ఉదంతం జనగామలో చోటు చేసుకుంది. పోలీసులు సకాలంలో విద్యార్థినిని పరీక్ష కేంద్రానికి చేర్చి శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు హాజరు కావాల్సిన ఓ విద్యార్థిని జనగామ అర్బన్ పోలీసులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేర్చి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు.

సునీత అనే ఫస్టియర్ విద్యార్థిని పొరపాటున తను పరీక్ష రాయాల్సిన సెంటర్‌కు బదులు మరొక సెంటర్‌కు వెళ్లింది. ఈ క్రమంలో ప్రెస్టన్ కాలేజీ వద్ద విద్యార్థిని సునీత కంగారు పడుతున్న తీరును గమనించిన సీఐ దామోదర్ రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు సదరు విద్యార్థినిని సకాలంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ సెంటర్ కు పోలీసు వాహనంలో చేర్చారు. పోలీసులు స్పందించిన తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది.కాగా, ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటలపాటు పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులను కాస్త ముందుగానే సెంటర్‌లోకి అనుమతిస్తారు. విద్యార్థులు ఉదయం 8:45 గంటలలోపు సెంటర్‌లో ప్రవేశించడం ఉత్తమమని అధికారులు సూచించారు. ఆలస్యంగా వచ్చే వారిని అంటే 9:05 గంటల తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించరు. బుధవారం ఫస్టియర్ విద్యార్థులకు రెండోభాష పేపర్-1కు పరీక్ష నిర్వహిస్తారు. గురువారం సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్టియర్‌లో 4,88,448 విద్యార్థులు, సెకండియర్‌లో 5,08,523 విద్యార్థుల చొప్పున 9,96,971 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. వీరిలో గతంలో ఫెయిలైన 67,735 మంది విద్యార్థులు కూడా పరీక్షలకు హాజరుకాబోతున్నారు. పరీక్షల కోసం 29,992 మంది ఇన్విజిలెటర్లు, 72 మంది ఫ్లయింగ్‌స్కాడ్, 124 సిట్టింగ్ స్కాడ్‌లకు విధులు కేటాయించారు. ఇంటర్‌బోర్డు అబ్జర్వర్లను (పరిశీలకులు) సైతం రంగంలోకి దించనున్నది.




# న్యూడ్ వీడియో కలకలం

### నకిరేకల్ ఎంఎల్ఎ వేముల వీరేశంకు సైబర్ నేరగాళ్ల బెదిరింపు

/కట్టంగూర్ : న ల్లగొండ జిల్లా, నకిరేకల్ ఎంఎల్ఎ వేముల వీరేశంకు సైబర్ నేరగాళ్లు న్యూడ్ వీడియో కాల్ చేసి డబ్బు లు ఇవ్వాలని బెదిరించడం జిల్లా లో కలకలం సృష్టించింది. మంగళవారం రాత్రి తన క్యాంపు ఆఫీస్ లో ఎంఎల్ఎ తన అనుచరులతో మాట్లాడుతుండగా సైబర్ నేరగా ళ్లు వీడియో కాల్ చేశారు. దీంతో ఆయన కాల్ లిఫ్ట్ చేయడంతో అ వతలి వ్యక్తి నగ్నంగా కనిపిస్తూ కా ల్ మాట్లాడాడు. ఈ క్రమంలో కే టుగాళ్లు ఫోన్‌స్క్రీన్ రికార్డు చే శా రు. అనంతరం సైబర్ నేరగాళ్లు ఆ వీడియోను ఆయనకే పంపించా రు. వీడియో విషయంపై బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేశారు. ఆయన స్పందించకపోవడంతో ఆ వీడియోను కొంతమంది కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు వారు పంపారు. ఎంఎల్ఎ అభిమానులు అంతా వెంటనే ఆయనకు ఫోన్ చేయడంతో పసిగట్టిన ఆయన అప్పటికప్పుడే అలర్ట్ అయ్యారు. ఈ సంఘటనపై ఎంఎల్ఎ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు స్పందించి వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల సలహాలతో సైబర్ నేరగాళ్ల నెంబర్‌ను బ్లాక్ చేశారు. నూడ్ ఫోన్‌కాల్ వచ్చిన నెంబర్‌ను బ్లాక్ చేయించారు. పోలీసులు వెంటనే స్పందించి ఆ ఫోన్ కాల్ మధ్యప్రదేశ్ నుండి వచ్చినట్లు గుర్తించారు.



సైబర్ కాల్ పై స్పందించిన వీరేశం :

సైబర్ నేరగాళ్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ ఎంఎల్ఎ వేముల వీరేశం అన్నారు. సైబర్ నేరగాళ్ల నుండి తనకు వచ్చిన న్యూడ్ వీడియో కాల్ కలకలంపై నకిరేకల్ లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపిందని అన్నారు. సైబర్ నేరగాళ్లు విఐపిలను కూడా టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. అమాయక ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడి ఆర్థికంగా నష్ట పోతున్నారని, సైబర్ నేరగాళ్ల వలలో ప్రజలు పడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ అలాంటి ఫోన్‌కాల్స్ వచ్చిన వెంటనే పోలీస్‌లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలంతా సెల్‌ఫోన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని కోరారు. సైబర్ నేరగాళ్ల విషయంలో ఆన్లైన్ గేమింగ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమాశంలో పిఎసిఎస్ ఛైర్మన్ నాగులంచ వెంకటేశ్వర్‌రావు, నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర పరివర్తన జ్ఞాన దీక్షలు జరుపుకుందాం : నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్



సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ భవనంలో స్వేరోస్ నాయకులు ముఖ్య సమావేశం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సీనియర్స్ నాయకులు ఆరకంటి మల్లయ్య మాట్లాడుతూ ఈరోజు మనమందరం అనుభవిస్తున్న హక్కులు,వసతులు మరియు అధికారులన్నీ మహనీయుల త్యాగమని కొనియాడారు,ఆ మహనీయులు మనకు అందించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని సమున్నత స్థాయికి ఎదిగి వాటి ఫలాలను మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మన మీద ఉందని తెలియజేశారు,ఈనెల మార్చ్ 15 నుంచి ఏప్రిల్ 14 వరకు మహనీయుల సాధించిన విజయాల స్ఫూర్తితో భీమ్ దీక్ష పవిత్ర మాసాన్ని చేపట్టనున్నట్టు తెలియజేశారు,ఖమ్మం జిల్లా నెలకొండపల్లిలో భీమ్ దీక్ష ప్రారంభ సభ నెలరోజులు అనంతరం ముగింపు సభ రంగారెడ్డి జిల్లాలో ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ స్వేరోస్ నాయకులు దుబ్బ నాగేష్,గిద్ద విజయ్,జిల్లా అధ్యక్షులు బండమీది కృష్ణ,ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, ఉపాధ్యక్షులు మోహన్ మిద్దె ధర్మరాజు,సంపత్ కుమార్, అసెంబ్లీ నాయకులు రాము,రమేష్, చింటూ,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కులం ఆదాయంసర్టిఫికేట్లు - ఒక్కసారి అప్లై చేస్తే ఎన్నిసార్లైనా తీసుకోవచ్చని మీకు తెలుసా?




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : మీ-సేవ కేంద్రాల ద్వారా పొందిన ఆదాయ, కుల ధ్రువపత్రాలు ఒక్కోసారి రెండో దఫా కూడా అవసరం అవుతాయి. ఆ టైంలో తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకుండానే 5 నిమిషాల్లోనే పొందవచ్చు. ఈ విషయం తెలియని చాలా మంది మళ్లీ మళ్లీ మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విలువైన టైం వృథా చేసుకుంటున్నారు. అలాంటి సమస్యలను అధిగమించేందుకు పరిష్కార మార్గాలు చూపించారు మీ-సేవ ఉన్నత అధికారులు. ఒకసారి పొందిన పత్రాలను సంవత్సరం లోపు ఎన్ని సార్లైనా రుసుం చెల్లించి తీసుకొనే వెసులుబాటును కల్పించారు.

- ఎలా తీసుకోవాలంటే? :

తొలిసారి తీసుకున్న ఆదాయ, కుల ధ్రువపత్రాలకు సంబంధించిన రసీదుపై అప్లికేషన్ నంబర్ ఉంటుంది. రెండో సారి అదే ధ్రువపత్రం అవసరం అయినప్పుడు మీ-సేవ కేంద్రానికి వెళ్లి అప్లికేషన్ లేదా ఆధార్ నంబర్ ఎంటర్ చేయగానే గతంలో పొందిన ధ్రువపత్రాల సమాచారం కంప్యూటర్లో కనిపిస్తాయి. అప్పుడు చిరునామా, సెల్‌ఫోన్ నంబర్ నమోదు చేసి రూ.35 చెల్లిస్తే సరిపోతుంది. చిటికెలో ఆదాయ, కుల ధ్రువపత్రం మన చేతికి వచ్చేస్తుంది.

## మల్కపేట రిజర్వాయర్ కు నీటి విడుదల



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి కృషితో మిడ్ మానేర్ నుంచి కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ కు మొదలైన నీటి పంపింగ్‌హర్షం వ్యక్తం చేస్తున్న రైతులురాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలోని మిడ్ మానేరు ప్రాజెక్ట్ నుండి కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ కు అధికారులు నీటిని విడుదల చేయడం జరిగింది..రైతులకు నీటి విడుదల కోసం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ గారు, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారు లు మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారితో మాట్లాడి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గారి ప్రత్యేక చొరవతో రైతులకు సాగునీటిని రైతులకు విడుదల చేయడం జరిగింది..కాగ మల్కపేట రిజర్వాయర్ కి నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షణ వ్యక్తం చేస్తున్నారు..

## రేపు ఐసెట్ నోటిఫికేషన్ విడుదల.. 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

TS ICET

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల కానుంది. అభ్యర్థులు మార్చి 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చు. ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు రూ. 550, బీసీలు, జనరల్ విద్యార్థులు రూ. 750 ఫీజుగా చెల్లించాలి. ఆలస్య రుసుము లేకుండా మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 8, 9 తేదీల్లో ఐసెట్ పరీక్షలను నిర్వహిస్తామని ఐసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రవి తెలిపారు.

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

# చిచ్చురాజేస్తున్న పునర్విభజన

నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేస్తున్న కొద్దీ ఈ ప్రక్రియపై అలముకున్న వివాదాల తేనెతుట్టె అంతకంతకూ కదలడం మొదలైంది. పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయే దక్షిణాది రాష్ట్రాల్లో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమం లో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పునర్విభజన విధివిధానాలను తప్పుబడుతూ, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో తమ తమ రాష్ట్రాల భాగస్వామ్యం ఆధారంగా పునర్విభజన జరగాలంటున్నారు. దక్షిణాదిలో రేకెత్తుతున్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల కేంద్ర హెూంమంత్రి.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదిన ఒక్క సీటు కూడా తగ్గదంటూ చేసిన ప్రకటన నమ్మదగినదిగా లేదు సరికదా, ఏ ఆధారంతో ఆయన అలా అన్నారో కూడా అర్థం కాదు.జనాభా ప్రాతిపదికన జరిగే పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే. ఎందుకంటే, ఉత్తరాదిన ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణ భారతంలోని అన్ని రాష్ట్రాలలోనూ జనాభా తక్కువ. కుటుంబ నియంత్రణపై గతంలో దక్షిణాది రాష్ట్రాలు సలిపిన కృషే ఇందుకు కారణం. కుటుంబ నియంత్రణపై కేంద్రంలోని పెద్దల ఆదేశాలను తూచ తప్పక పాటించి, జనాభా పెరుగుదలను నియంత్రించినందుకు తమకు దక్కిన ప్రతిఫలం ఇదేనా అన్న దక్షిణాది రాష్ట్రాల నేతల ప్రశ్న సముచితమైనదే. దేశ జనాభాలో తెలంగాణ జనాభా 2.8 శాతం మాత్రమే. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ప్రస్తుతం ఉన్న 19 కంటే సీట్ల సంఖ్య మరింత తగ్గక తప్పదు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు కలిపి ఉన్న 42 సీట్లు, మొత్తం 543 లోక్‌సభ సీట్లలో 7.73 శాతానికి సమానం.అలా చూసినా, ఈ రెండు రాష్ట్రాలలోనూ సీట్ల సంఖ్యలో కోత పడుతుందన్నమాటే.ప్రతి రాష్ట్రంలోనూ జనాభాను బట్టి నియోజకవర్గాల విభజన జరగాలని రాజ్యాంగంలోని 81వ అధికరణ నిర్దేశిస్తోంది. ఈమేరకు పదేళ్లకు ఒకసారి జనగణన జరిపి, నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాల్సి ఉండగా 1970 నుంచీ ఈ ప్రక్రియ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ముందుకు కదలలేదు. ఇందుకు కారణం దక్షిణాది రాష్ట్రాలనే చెప్పాలి. కుటుంబ నియంత్రణ సమర్థంగా అమలు చేసిన కారణంగా జనాభా తగ్గిందని, పునర్విభజన జరిపితే తాము నష్టపోతామంటూ దక్షిణాది రాష్ట్రాలు చేసిన వాదనను పరిగణనలోకి తీసుకుని 2001 వరకూ ఈ ప్రక్రియను వాయిదా వేస్తూ 42వ రాజ్యాంగ సవరణ అమలులోకి వచ్చింది. విచిత్రమేమంటే, 2001 నాటికి కూడా ఇదే పరిస్థితి ఉండటంతో పునర్విభజన ప్రక్రియ 2026కు వాయిదా పడింది. ఇప్పటికీ అదే పరిస్థితి నెలకొని ఉండటాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలి.జనాభా ప్రాతిపదికన కాకుండా ఆయా రాష్ట్రాలు సాధించిన ఆర్థిక ప్రగతిని, దేశాభివృద్ధిలో పోషిస్తున్న పాత్రను పరిగణనలోకి తీసుకుని పునర్విభజన ప్రక్రియకు శ్రీకారం చుట్టడం సముచితంగా ఉంటుందన్న మేధావుల సూచన పరిగణించదగినదే. ఈ నేపథ్యంలో 2026లో జనగణన జరిపి, దాని ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరపాలని కేంద్రం సంకల్పించడంతో సమస్య మళ్లీ మొదటకు వచ్చింది. జనాభాకే ప్రాముఖ్యమిచ్చి నియోజకవర్గాలను పునర్విభజన చేయడం వల్ల కొన్ని రాష్ట్రాలకు రాజకీయంగా, ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుంది. నియోజకవర్గాల సంఖ్య తగ్గితే రాజకీయ ప్రాతినిధ్యమూ తగ్గుతుంది. తమ రాష్ట్రం తరఫున చట్టసభల్లో గొంతు విప్పే సభ్యుల సంఖ్య తగ్గుతుంది.అలా కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో తమ రాష్ట్రాలు పోషిస్తున్న పాత్రను, సాధిస్తున్న ప్రగతిని దృష్టిలో ఉంచుకుని పునర్విభజన జరిగేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అలా జరగాలంటే, జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే నష్టపోయే రాష్ట్రాలన్నీ ఒక్కతాటిపైకి రావలసిన అవసరం ఉంది. రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడుకునేందుకు, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు దక్షిణాది రాష్ట్రాలన్నీ చేతులు కలపవలసిన తరుణమిది. అవసరమైతే పునర్విభజన ప్రక్రియ లో అసమానతలు, అన్యాయాలపై కోర్టు గడప తొక్కేందుకు వెనుకాడకూడదు. దక్షిణాదిన బిజెపికి ఎక్కువ సీట్లు లేని కారణంగా పునర్విభజన ద్వారా తమకు పట్టు ఉన్న ఉత్తరాదిలోనే సీట్లు పెంచుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ పన్నుతున్న కుట్రగా కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న ఆరోపణలకు స్పందించడం ద్వారా కమలనాథులు తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి. అవసరమైతే పునర్విభజన ప్రక్రియపై సందేహాలు లేవనెత్తుతున్న రాజకీయ పార్టీలతో అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసి, వారిని అనుమానాలను నివృత్తి చేసేందుకు పూనుకోవాలి.

# సవాళ్ల మధ్య సాగేనా అభివృద్ధి?

%భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 2047 కు వందేళ్లు పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే రాష్ట్రాలు, కేంద్రం పరస్ప ర అవగాహన సమన్వయంతో వ్యవహరిస్తేనే లక్ష్యాలను సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌కు 972 కి.మీ విస్తారమైన సముద్ర తీరం ఉండటం ఓ వరం. మౌలిక సదుపాయాలను వృద్ధి చేస్తూ, భారత ప్రభుత్వ సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయంపేట, నిజాం పట్నం, కృష్ణపట్నం రేవులను ఇతోధికంగా అభివృద్ధి చేసి ఉత్పత్తి కేంద్రాలతో అనుసంధానించి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలి. సోదర తెలుగు రాష్ట్రం తెలంగాణకు సముద్రతీరం లేనందున మచిలీపట్నం తదితర రేవులను తెలంగాణ సహకారంతో ఉభయ తారకంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలి.నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో నడిపేందుకు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం 2025- 26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 3,22,359 కోట్ల బడ్జెట్ భారీగా కనిపిస్తున్నా అమలుకు అవసరమైన వనరుల కొరత వెన్నాడుతోంది. సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల హామీల అమలుకుప్రాధాన్యమిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో చెప్పినా రాష్ట్ర సొంత ఆదాయం అంతంత మాత్రంగానే ఉన్నందున, నిధుల సమీకరణకు చేసే ప్రయత్నాలు సఫలం కాకపోతే బాహుబలి బడ్జెట్ పూర్తిగా అమలు కావడం సందేహాస్పదమే. అప్పులు, వడ్డీలకే రూ. 60 వేల కోట్లు చెల్లించవలసి ఉంటుంది. కార్పొరేషన్ల రుణాలు అదనం. నరేంద్ర మోడీ నాయకత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) ప్రభుత్వంకూడా గత 11 ఏళ్ళ ఏలుబడిలో ఎడాపెడా రుణాలు దూసి తెచ్చి అప్పుల భారతాన్ని మిగిల్చింది.

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అదే బాటలో నడుస్తూ అప్పులపై ఆధారపడిన భారీ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ ప్రతిపాదనలు అమలు చేయాలంటే లక్ష కోట్లకు పైగా రుణాలు తీసుకోక తప్పదని అంచనా. ఆర్థిక మంత్రి ఈ అంశాన్ని చెప్పకనే చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి సాగించిన విధ్వంసం నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించడం, పునర్నిర్మాణం కూటమికి కత్తిమీద సామేనని భావిస్తున్నారు. స్వర్ణాంధ్ర -2047 దార్శనిక పత్రంలో పేర్కొన్న లక్ష్యాల సాధనకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ పునాది వంటిదే. 95 కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు నిలిపివేయడం వల్ల రూ. 40 వేల కోట్లు కోల్పోవలసి వచ్చింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు దీటుగా నిధులు కేటాయించకపోవడం, కేంద్ర నిధులను మళ్లించడం వల్ల నవ్యాంధ్రకు రావలసిన లబ్ధి చేకూరలేదు. మూలధన చెల్లింపులు రూ. 24,430 కోట్లు కాగా, మూలధన వసూళ్లు రూ. 1,04,382 కోట్లు. కాగా రెవెన్యూ వసూళ్లు రూ. 2,17,976 కోట్లు, చెల్లింపులు రూ. 2,51,162 కోట్లు. ద్రవ్యలోటు రూ. 79,926 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు. ఈ అంతరం ఆందోళన కలిగించేదే.ఇప్పటికే భారీ రుణభారంతో తల్లడిల్లుతున్న ఆంధ్రప్రదేశ్‌కు కొత్త అప్పులు తేవడం మరింత భారమే. అయినా రాజకీయ పార్టీలు ఎన్నికలలో గెలవడానికి పోటాపోటీగా అలవిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ హామీలను అమలు చేసి తీరవలసిందే. మార్కెట్ నుండి, ఆర్థిక సంస్థల నుండి భారీగా అప్పులు చేయక తప్పదు. ప్రతిపాదిత రూ. 40,635 కోట్ల మూలధన వ్యయం నిధుల కొరత దృష్ట్యా ఏ మేరకు సాధ్యమో వేచిచూడాల్సిందే. రాష్ట్రానికి కీలకమైన సేద్యపు రంగాన్ని రూ. 48,341 కోట్ల బడ్జెట్‌తో మెరుగుపరచాలని ప్రతిపాదించారు. జగన్ ప్రభుత్వం పట్టించుకోని బిందు, తుంపర సేద్యానికి కూటమి ప్రభుత్వం మళ్ళీ సబ్సిడీలను పునరుద్ధరించడం పూలు, పండ్ల తోటలు, ఇతర ఉద్యాన పంటల అధికోత్పత్తికి, పండ్ల ఎగుమతులకు తోడ్పడగలదు. ఇటీవల అనంతపురం నుండి ప్రత్యేక రైలులో విదేశాలకు ముంబై ద్వారా అరటిపండ్లు ఎగుమతి చేశారు. సరైన అరటి మొక్కలు రాష్ట్రంలోనే రైతులకు సరఫరా చేస్తే పండ్ల ఉత్పత్తిని పెంచి ఎగుమతుల ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆర్జనకు తోడ్పడగలరు.కొన్ని హైదారాబాద్ కంపెనీలు వైరస్ సోకిన అరటి పిలకలను సరఫరా చేయడం వల్ల అరటి గెలలు కోతకు ముందే నేలకూలి రైతులు లక్షల్లో నష్టపోయారు. నకిలీ రోగగ్రస్థ మొక్కల కంపెనీలపై ఉద్యాన, వ్యవసాయ అధికారులు తగు నిఘా వుంచి అన్నదాతలను నష్టాల బారినుండి కాపాడాలి. బడ్జెట్‌లో బిసిల సంక్షేమానికి రూ. 33,260 కోట్లు, వైద్య ఆరోగ్యశాఖలకు రూ. 19,265 కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ. 10,909 కోట్లు, రవాణా శాఖకు రూ. 8,785 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖలకు రూ. 13,862 కోట్లు, ఇంధన శాఖకు రూ. 13,600 కోట్లు, పాఠశాల విద్యకు రూ. 31,806 కోట్లు కేటాయించారు. ఇదంతా అంకెల గారడీ అని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సంపద సృష్టించి అభివృద్ధి ఫలాలను పేదలకు అందించి రాష్ట్ర స్థూలఉత్పత్తి (జిఎస్‌డిపి)ని 2047 నాటికి రూ. 2.4 లక్షల కోట్లకు పెంచాలనే బృహత్ లక్ష్యం అమలుకు ఎన్నో అవరోధాలున్నాయి.ఇందుకు కేంద్రం, వివిధ సంస్థలు, అంతర్జాతీయ సహాయ సహకారాలతో నవ్యాంధ్రలో సేద్యం, పరిశ్రమలు, ఐటి, ఫార్మా, సేవా, శాస్త్ర, విజ్ఞాన సాంకేతిక రంగాలను ఉత్తేజితం చేసి, పారిశ్రామికీకరణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పనను మెరుగు పరచాలి. భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 2047 కు వందేళ్లు పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే రాష్ట్రాలు, కేంద్రం పరస్పర అవగాహన సమన్వయంతో వ్యవహరిస్తేనే లక్ష్యాలను సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌కు 972 కి.మీ విస్తారమైన సముద్ర తీరం ఉండటం ఓ వరం. మౌలిక సదుపాయాలను వృద్ధి చేస్తూ, భారత ప్రభుత్వ సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయంపేట, నిజాం పట్నం, కృష్ణపట్నం రేవులను ఇతోధికంగా అభివృద్ధి చేసి ఉత్పత్తి కేంద్రాలతో అనుసంధానించి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలి. సోదర తెలుగు రాష్ట్రం తెలంగాణకు సముద్రతీరం లేనందున మచిలీపట్నం తదితర రేవులను తెలంగాణ సహకారంతో ఉభయ తారకంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలి.

భారత ప్రభుత్వం ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా కోసం జలజీవన్ మిషన్ అనే ఉదాత్త కార్యక్రమం ప్రారంభించింది. దేశానికి స్వాతం త్ర్యం వచ్చి 78 ఏళ్ళైనా ఇప్పటికీ రక్షిత మంచినీరు సరఫరా లేని గ్రామాలెన్నో ఉన్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి. జలజీవన్‌కు బడ్జెట్‌లో రూ. 2800 కోట్లు కేటాయించి మారుమూల ప్రాంతాలకు సైతం నీరందించాలనే ఆర్థిక మంత్రి కేశవ్ ప్రయత్నం హర్షణీయం. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ. 6 వేల కోట్లు కేటాయించడం సరైందే. కేంద్ర ప్రభుత్వం పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినందున వచ్చే మూడేళ్ళలో పూర్తి చేసి గరిష్ఠ ప్రయోజనాన్ని ప్రజలకు అందించాలి. నిర్వాసితులకు సహాయ పునరావాసానికికేంద్రం నుండి గరిష్ఠంగా నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి కృషి చేయాలి. వెనుకబడిన కరవు ప్రాంతాలలో నీటి పారుదల ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రతి ఇంటిలో బడికి వెళ్ళే ప్రతి బాలబాలికలకు తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి రూ. 15 వేలు ఇవ్వడానికి బడ్జెట్‌లో రూ. 9,407 కోట్లు, ఆరుగాలం కష్టించి పని చేసే రైతన్నలకు అన్నదాతా సుఖీభవ పథకం క్రింద ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం ఇచ్చే రూ. 6 వేలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 14 వేలు ఇవ్వడానికి బడ్జెట్‌లో రూ. 9407 కోట్లు కేటాయించడం ఆహ్వానించదగినదే.నేటి బాలలే రేపటి పౌరులు గనుక సంపూర్ణ అక్షరాస్యత సాధనకు తల్లికి వందనం ఎంతో మేలు చేస్తుంది. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్‌లు, ఇతర సాంకేతిక సంస్థలను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా నవీకరించి, కృత్రిమ మేధ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తే ప్రపంచంలో వారు ఎక్కడైనా రాణించి దేశ ప్రతిష్ట పెంచుతూ స్వయం ఉపాధి పొందగలరు. మన పల్లె సీమల్లో ప్రజల ఆదాయాలు పెరగాలంటే పాడి పశువులు, కోళు ,, గొర్రెలు, చేపల పెంపకాన్ని ప్రోత్సహించి ఉపాధికి తోడ్పడాలి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామీణ రోడ్ల నిర్మాణం వంటి కేంద్ర పథకాలను గరిష్టంగా ఉపయోగించుకోవాలి. కేంద్రం నుండి పంచాయతీరాజ్ నిధులను రాబట్టి గ్రామసీమల రూపురేఖలు మార్చదానికి ఉపముఖ్యమంత్రి కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ నిధులను రాబట్టాలి.రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, నదులు, కాలువలు, యేరుల ఆక్రమణలు తొలగించి వాటిని పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాలను ప్రజా భాగస్వామ్యంతో చేపట్టాలి. రాష్ట్రంలో జాతీయ రహదార్ల అభివృద్ధికి కేంద్రం సానుకూలంగానే ఉన్నందున వాటి సత్వర పూర్తికి, కొత్త రైలు మార్గాల ద్వారా వివిధ ప్రాంతాలను చేరువచేయాలి. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వానికి చంద్రబాబు సారథ్యంలోని తెలుగుదేశం ప్రాణవాయువు అందిస్తున్నందున అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి పేదలకు అందించాలి. ప్రజాసేవ అంటే డబ్బు వెదజల్లి గెలిచి మళ్ళీ ప్రజల నుండి ప్రతీ పనికి కమిషన్‌లు గుంజే దోపిడీకి స్వస్తి చెప్పి ప్రజలకు మేలు చేసే పనులపై ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహించి రాజకీయమంటే సేవచేసే పవిత్ర కర్తవ్యమనే భావనను పెంపొందిస్తే వారిపై గౌరవం పెరుగుతుంది. బడ్జెట్ అమలుపై ప్రజాప్రతినిధులు నిమగ్నమైతేనే సార్థకత.

# అగ్రరాజ్యానికి దూరమవుతున్న మిత్రదేశాలు

ప్రపంచమంతా ప్రస్తుతం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ గురించే చర్చించుకుంటున్నది. బుల్లితెరపై ఒక హాస్యనటుడిగా పని చేసి, అనేక మంది ప్రజల అభిమానం సంపాదించుకుని అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా ప్రజలకు మరింత చేరువై, అవినీతి రహిత పాలన అందిస్తానని, రాజ్యాంగాన్ని మారుస్తానని వాగ్దానం చేసి, 2019 ఎన్నికల్లో ఉక్రెయిన్‌కు అధ్యక్షుడైన వ్లాదిమిర్ జెలెన్ స్కీ పరిపాలనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించలేకపోయారు. కోవిడ్ నుంచి ఉక్రెయిన్ కోలుకునేలోగా ఉక్రెయిన్‌ను రష్యా యుద్ధం ముంచెత్తింది. నాటోలో చేరాలనే జెలెన్ స్కీ వాదం రష్యాకు కోపం తెప్పించింది. నాటో దళాలు ఉక్రెయిన్ భూభాగాల్లోకి వస్తే అది అంతిమంగా రష్యా సార్వభౌమత్వానికి విఘాతం లా మారుతుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావించారు. జెలెన్ స్కీ అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, నాటో కూటమిని నమ్ముకుని రష్యాతో యుద్ధానికి దిగడం వ్యూహాత్మక తప్పిదమనే చెప్పాలి.అయినప్పటికీ రష్యాను ఎదుర్కోవడంలో జెలెన్ స్కీ సాహసోపేతంగానే పోరాడిన విషయం విదితమే. కోవిడ్ సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డారు. యుద్ధ సమయంలో స్వయంగా మిలిటరీ దుస్తులు ధరించి ప్రత్యక్షంగా యుద్ధరంగంలోకి దిగారు. అమెరికా నుండి లక్షల కోట్ల రూపాయల ఆర్థిక, ఆయుధ సహాయం పొంది, శత్రుభయంకరమైన బలమైన రష్యాతో దీటుగా యుద్ధరంగంలోకి దిగి, ఒకానొక సమయంలో రష్యా భూభాగాల్లోకి తన సైన్యాన్ని చొప్పించి, పుతిన్‌కు సైతం ముచ్చెమటలు పట్టించిన జెలెన్ స్కీ అమెరికా రాజకీయ ముఖచిత్రం మారడంతో, ట్రంప్ మధ్యవర్తిత్వంతో శాంతి ఒప్పందం కుదుర్చుకోక తప్పని పరిస్థితుల్లో వైట్‌హౌస్‌కు రావడం జరిగింది. ఉక్రెయిన్ దేశంలోని రేర్ ఎర్త్ మినరల్స్ కోసం డీల్ కుదుర్చుకోవాలని ఉబలాటపడిన ట్రంప్‌కు జెలెన్ స్కీ సంధించిన ప్రశ్నలు చిక్కుముడిగా మారిపోయాయి. శాంతి ఒప్పందం అటకెక్కింది. ఇప్పటి వరకు బిలియన్ డాలర్ల సహాయం చేసినందుకు ఉక్రెయిన్‌లో నిక్షిప్తమైన ఖనిజ సంపదలో 50% వాటా తమదే నంటూ ట్రంప్ పట్టుబట్టినా, ఉక్రెయిన్‌కు రష్యా నుండి భద్రత విషయంలో హామీ ఇవ్వకుండా ఎలాంటి ఒప్పందం చేసుకోబోనని జెలెన్ స్కీ ట్రంప్ మొహం పైనే తమ అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెప్పాడు.ట్రంప్ షరతులను అంగీకరించి, రష్యాతో సంధి కుదుర్చుకుని, జెలెన్ స్కీ ఒక కమెడియన్‌గా మారిపోతారని భావించిన వారి అంచనాలను తల్లక్రిందులు చేస్తూ, శ్వేతసౌధంలో జెలెన్ స్కీ ట్రంప్‌పై తిరుగుబాటు బావుటా ఎగుర వేసి ప్రపంచం దృష్టిలో అమెరికాను ధిక్కరించిన హీరోగా చరిత్ర సృష్టించాడు. నాటో కూడా జెలెన్ స్కీ వైపే నిలబడింది. యూరోపియన్ యూనియన్‌లోని పలు దేశాలు ఉక్రెయిన్ వైఖరిని సమర్థించాయి. ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థ బలోపేతానికి బ్రిటన్ ఏకంగా 3 బిలియన్ డాలర్ల సహాయం ప్రకటించడం ట్రంప్‌కు ఎదురుదెబ్బ కాగలదు. తన వితండవాదంతో, మూర□ంగా ప్రవర్తిస్తున్న ట్రంప్‌కు యూరోపియన్ దేశాలు ఎదురు తిరుగుతున్నాయి. మెక్సికో నాది, పనామా నాది, గ్రీన్‌లాండ్ నాది,- కెనడా నాది అంటూ తనకు తానే స్వయంగా ప్రకటించుకున్న డొనాల్డ్ ట్రంప్‌కు క్రమేపీ మిత్రదేశాలు కూడా దూరమైపోతున్నాయి. యూరప్ నుంచి 30 దేశాలు, ఉత్తర అమెరికా నుంచి అమెరికా, కెనడాలు నాటో సభ్యదేశాలుగా ఉన్నాయి. తనకు చిరకాల ప్రత్యర్థిగా ఉన్న రష్యాకు అనుకూలంగా ఐక్యరాజ్య సమితిలో అమెరికా ఓటేయడం మిత్రదేశాలుగా ఉన్న యూరప్ దేశాలను నిందించడం, తటస్థ వైఖరి అవలంబిస్తున్న భారత్‌కు ఎందుకు సహాయం చేయాలని గర్జించడం అమెరికాకు తగనిపని. ట్రంప్ పాలనలో అమెరికా ఎటు వైపు పయనిస్తుందో ఎవరికీ అవగతం కావడం లేదు.క్లీన్ ఎనర్జీ విషయంలో కూడా విభేదించి, వాతావరణ మార్పులకు సంబంధించిన పారిస్ ఒప్పందంనుంచి మరోసారి వైదొలగడం ట్రంప్ అహానికి పరాకాష్ఠ. ఇప్పటికే అమెరికా డబ్ల్యుహెచ్‌ఓ నుండి వైదొలగింది, సమీప భవిష్యత్తులో నాటోలో ఉంటుందో లేదో తెలియదు, ఐక్యరాజ్య సమితిలో ఉంటుందో లేదో తెలియదు. పనామా కాలువ విషయంలో ట్రంప్ పోకడ అభ్యంతకరం. ఒకప్పుడు స్పానిష్ పాలనలో ఉండి, తర్వాత కొలంబియాలో ఒక ప్రావెన్స్‌గా ఉన్న పనామా 1903లో కొలంబియా నుండి స్వాతంత్ర్యం ప్రకటించుకుని ప్రత్యేక దేశంగా అవతరించింది. ఫసిఫిక్, అట్లాంటిక్ మహాసముద్రాలను కలుపుతూ పనామా కాలువ నిర్మాణం జరిగింది. ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా ఖండాలను కలిపే పనామా కాలువ నిర్మాణం ఫ్రెంచ్‌వారు ప్రారంభించగా, అమెరికా దశాబ్దకాలం కష్టించి, పనమా కాలువ నిర్మాణం పూర్తిచేసింది. అప్పటి అమెరికా అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ హయాంలో పూర్తయిన పనామా కాలువ నిజానికి అమెరికా కృషి ఫలితమే. పనామా కాలువను అమెరికా నిర్మించినా, జిమ్మీ కార్టర్ పనామా కాలువను పనామా దేశానికి 48 ఏండ్ల క్రితం అప్పగించాడు. ఈ కారణంగా పనామా కాలువపై అమెరికాకు ప్రస్తుతం ఎలాంటి అధికారం లేదు. ఇతర దేశాల మాదిరిగానే అమెరికా కూడా తన వాణిజ్య అవసరాల కోసం పనామా కాలువను ఉపయోగించుకోవచ్చు.ట్రంప్ ఆరోపిస్తున్నట్టుగా పనామా కాలువలో చైనా జోక్యం లేదని చైనా, యూరోపియన్ యూనియన్, యుఎస్‌లకు పనామా కాలువతో సంబంధం లేదని ప్రస్తుత పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో ఇటీవల పేర్కొన్నారు. పనామా జలమార్గాన్ని వాణిజ్య అవసరాల కోసం వినియోగించే దేశాల్లో అమెరికాది ప్రథమ స్థానం, తర్వాత స్థానాల్లో చైనా, జపాన్‌లున్నాయి. పనామా కాలువను ఆక్రమించుకోవడానికి ప్రస్తుతం ట్రంప్ ప్రయత్నించడం క్షంతవ్యం కాదు. యూరోపియన్ యూనియన్ పట్ల విముఖత, బ్రిక్స్ దేశాల పట్ల ఆగ్రహం ట్రంప్ అసహనాన్ని సూచిస్తున్నది. ప్రపంచ దేశాల వాణిజ్య వ్యవహారాలన్నీ డాలర్‌తోనే జరగాలని అమెరికా శాసించడం విజ్ఞత కాబోదు. ప్రతీ దేశం ఇతర దేశాలకు దీటుగా, ఆర్థికంగా ఎదగాలని కోరుకోవడంలో తప్పులేదు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అనే ట్రంప్ తన నినాదాన్ని సాకారం చేసుకోవడానికి ప్రయత్నించడాన్ని కూడా తప్పుపట్టలేం. అయితే తన ఖజానా నింపుకోవడానికి ఇతరుల జేబులు కొట్టడమే అభ్యంతరకరం. భయపెట్టి ఇతర దేశాల సంపద కొల్లగొట్టి, ఎదురు తిరిగిన దేశాల భరతం పట్టాలనే ధోరణి సముచితం కాదు.ఇతర దేశాలను ఆక్రమించాలనుకోవడం, ఇతర దేశాల వస్తువులపై అధిక శాతం సుంకాలు విధించడం, ఇతర దేశాల అభివృద్ధిని నాశనం చేయాలనుకోవడం అమెరికా దివాళా కోరుతనానికి నిదర్శనం. ట్రంప్ విధానాలతో విసుగెత్తిపోయిన అమెరికా మిత్రదేశాలు కూడా అమెరికాకు దీటైన ప్రత్యామ్నాయంగా ఎదగాలని ఆశించడం అత్యాశ కాబోదు. ఇప్పటికే అమెరికా డాలర్ ప్రపంచ వాణిజ్యవిపణిని శాసిస్తున్న నేపథ్యంలో చాలా దేశాల కరెన్సీ విలువ దారుణంగా తగ్గిపోతున్నది. డాలర్ ప్రభావంతో భారత కరెన్సీ చాలా సంవత్సరాలుగా పతనంలో పయనిస్తున్నది. ఇది అభివృద్ధికి చిహ్నం కాదు. అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ దేశాలు స్వంత కరెన్సీ రూపకల్పనకు ప్రయత్నాలు చేయడం ట్రంప్‌కు రుచించడం లేదు. అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్- రష్యాల మధ్య సాగుతున్న యుద్ధాన్ని నివారించాలనుకోవడం హర్షించదగ్గ విషయమే. అయితే ఇందుకు అనుసరిస్తున్న పద్ధతి ఆక్షేపణీయం. ట్రేడ్ డీల్ పేరుతో ఉక్రెయిన్‌లోని రేర్ ఎర్త్ మినరల్స్ కొల్లగొట్టాలనుకోవడం, ఉక్రెయిన్ భద్రతకు హామీని ఇవ్వకపోవడం సరైన చర్య కాదు. జెలెన్ స్కీ కూడా ఆవేశంతో దౌత్య నియమాలను ఉల్లంఘించి, శ్వేత సౌధానికున్న విలువను దిగజార్చడానికి యత్నించడం అనుచితం.ఎవరు ఉక్రెయిన్‌కు అండగా నిలబడాలనుకున్నా, అమెరికా సహకారం లేనిదే జెలెన్ స్కీ సాధించేదేమీ ఉండదు. ఉక్రెయిన్ యుద్ధాన్ని సాగదీయాలనుకుంటే, ఇప్పటికే 20% భూభాగాలను కోల్పోయిన ఉక్రెయిన్ పూర్తిగా రష్యాపరమయ్యే సూచనలు అధికంగా ఉన్నాయి. ఇదే సందర్భంలో ఆపదలో ఉన్న ఉక్రెయిన్ బలహీనతను ట్రంప్ అవకాశంగా తీసుకోవడం సమంజసంగా లేదు. తన స్వంత బలం మీద ఆధారపడకుండా ఇతర దేశాల ఆయుధ బలగంపై ఆధారపడుతూ మూడేండ్లు యుద్ధం చేసిన జెలెస్కీ ఉక్రెయిన్ ప్రజల దృష్టిలో ట్రంప్‌ను, పుతిన్‌ను ధిక్కరించిన హీరోగా మిగలవచ్చు. రష్యాతో ఇంకా యుద్ధాన్ని కొనసాగిస్తే, రాగల పరిణామాలు భయంకరంగా మారే అవకాశాలున్నాయి.

# సిద్దిపేట నియోజకవర్గం, చిన్నకోడూరు మండలం, చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టు సందర్శన.

ఈ సందర్భంగా మాట్లాడుతూ..

◈ రంగనాయక సాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌసుల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు.

◈ సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుంది.

◈ పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని విజ్ఞప్తి చేయగా, అనంతసాగర్ నుండి 1 టిఎంసి నీళ్లను రంగనాయక సాగర్‌కు పంపినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు.

◈ గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తుంది.. ప్రజలకు నష్టం చేయకూడదు.

◈ ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి.

◈ ఎస్సారెస్పీ నీరు తగ్గినప్పటికీ, కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశాం.

◈ కాళేశ్వరంలో 15 రిజర్వాయర్లు బాగున్నాయి, 23 కిలోమీటర్ల టన్నెల్లు బాగున్నాయి, 19 సబ్ స్టేషన్లు బాగున్నాయి, 21 హౌసులు బాగున్నాయి, ప్రెజర్ మైన్లు బాగున్నాయి.

◈ మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయింది. కానీ గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారు. అధికారంలోకి వచ్చారు..

◈ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. ఈ 15 నెలల్లో మేడిగడ్డలో పొంగిన పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదు.



◈ నేడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. ఆ నీళ్లను లిఫ్ట్ చేసి లక్షల ఎకరాల పంటను కాపాడే అవకాశం ఉంది.

◈ కేసీఆర్ మీద కోపంతోనే, బీఆర్ఎస్ మీద కోపంతోనే, తెలంగాణ రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

◈ ఈ ప్రాంతంలో 500-1000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఈ రోజు రంగనాయక సాగర్ కింద, అనంతసాగర్ కింద, మల్లన్న సాగర్ కింద పండే పంట కాళేశ్వరం పంట కాదా?




◈ కళ్లు ఉండి చూడలేని కబోధుల్లా%% చెవులు ఉండి చెవిటి వాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది.

◈ పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి.

◈ కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి?

◈ రైతులో పాటు మత్స్య సంపద కూడా పెరిగి, మత్స్యకారులకు ఆదాయం వస్తుంది. అన్ని వర్గాలకు మంచిచేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకూడదు.

◈ కాళేశ్వరం తెలంగాణకి వరప్రదాయిని.

◈ ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవండి.. లేదంటే చరిత్ర మిమ్ములను క్షమించదు

# విద్యను నిర్లక్ష్యం చేసిన కేసీఆర్

**ప్రొఫెసర్ హరగోపాల్**

**ప్రభుత్వం పాఠశాలల వైపు ప్రజల్ని మళ్ళించాలి**

**భవిష్యత్తులో ఆదర్శ పాఠశాలగా మొగిలిగిద్ద - సీనియర్ జర్నలిస్ట్ ఎల్ మోహన్ రెడ్డి**

**షాద్ నగర్ జర్నలిస్టులకు ప్రొఫెసర్ హరగోపాల్ ఆధ్వర్యంలో సత్కారం**



విద్యారంగాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలోనీ ఫరూక్ నగర్ మండలం
మొగలిగిద్ద పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు జర్నలిస్టులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 150 సంవత్సరాల చరిత్ర కలిగిన మొగలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం బ్రహ్మాండంగా విజయవంతం చేసినందుకు అందరికీ ప్రొఫెసర్ హరగోపాల్ గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. విద్యారంగం అభివృద్ధి చెందితేనే పేదరికం నిర్మూలించబడుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12 శాతం విద్యారంగానికి నిధులు కేటాయిస్తే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేసీఆర్ వాటిని ఆరు శాతానికి తగ్గించి నిధులు కేటాయించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో సందర్భాల్లో విద్యారంగానికి నిధులు పెంచమని విన్నవించిన పట్టించుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యాక ఈ విషయంపై పలు సందర్భాల్లో కలిసి విద్యారంగానికి 12 శాతం నిధులు కేటాయించాలని చెప్పడంతో ఆయన కూడా అంగీకరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలోని మొగలిగిద్ద పాఠశాల ఒక ఆదర్శ పాఠశాలగా రూపుదిద్దుకునేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు సరైన వసతులు ఉండవని, అర్హత గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటారని ఈ విషయాన్ని ఎక్కువగా ప్రచారం చేసి విద్యార్థులు అత్యధికంగా ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లించే విధంగా కృషి చేయాలని కోరారు. 150 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రావడం పాఠశాల అభ్యున్నతికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం ఎంతో గొప్ప పరిణామం అని ఇది చరిత్రలో ఎల్లప్పటికి నిలిచి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత స్థాయి ప్రమాణాలతో చదువులు లభిస్తాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

చరిత్రలో ఆదర్శ పాఠశాలగా మొగలిగిద్ద – సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రెడ్డి

తెలంగాణ చరిత్రలోనే ఒక ఆదర్శ పాఠశాలగా మొగలిగిద్ద రూపుదిద్దుకుంటుందని షాద్ నగర్ ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి అన్నారు. పది కోట్ల రూపాయలు పాఠశాల భవనం కోసం అత్యాధునికంగా నిర్మించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి ఎనలేనిదని కొనియాడారు. భవిష్యత్తులో ఇలాంటి గొప్ప పాఠశాలలను చూసి ఎంతోమంది ఆదర్శంగా తీసుకుంటారని అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మొగలిగిద్ద గ్రామ వాస్తవ్యులు అయినందుకు ఈ గ్రామ ప్రజలు ఎంతో అదృష్టవంతులని ఆయన తెలిపారు. ప్రొఫెసర్ అరగోపాల్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించి పెద్ద ఎత్తున గ్రామ అభివృద్ధికి నిధులు పాఠశాల అభ్యున్నతికి పది కోట్ల రూపాయలు తీసుకురావడం గొప్ప పరిణామం మోహన్ రెడ్డి తెలిపారు.

జర్నలిస్టులకు సన్మానం..

షాద్ నగర్ కు చెందిన పలువురు జర్నలిస్టులకు ప్రొఫెసర్ అరగోపాల్ వనమాల దంపతులు తదితర గ్రామస్తుల సమక్షంలో సన్మానించారు. 150 వార్షికోత్సవ వేడుకలకు సంబంధించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎంతో సహకారం అందించారని వారు ఈ సందర్భంగా కొనియాడారు. గ్రామ కీర్తిని నలుదిశల వ్యాపించే విధంగా ఎన్నో కథనాలు ప్రజలకు అందించారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులను శాలువాతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# కమలం ఖుష్

**రెండు ఎంఎల్‌సిలలో విజయభేరి**

**సోమవారంకరీంనగర్ టీచర్స్ ఎంఎల్‌సినికైవసం చేసుకున్న బిజెపి**

**బుధవారం నాడు హెూరాహెూరీగాజరిగిన కరీంనగర్ పట్టభద్రుల స్థానాన్ని గెలుచుకున్నకమలనాథులు రాష్ట్ర బిజెపిలో విజయోత్సాహం**




హైదరాబాద్: తెలంగాణలోని ఏ డు ఉమ్మడి జిల్లాల పరిధిలో జరిగిన ఎమ్మెల్సీ ఎ న్నికల్లో బిజెపి మద్దతు ఇచ్చిన అభ్యర్థులు విజయ కేతనం ఎగురవేయడం ఆ పార్టీలో జోష్ నిం పింది. బిజెపి అనుసరించిన వ్యూహాత్మక ఎత్తుగడ ఫలించడంతో ఆ పార్టీ నేతలు, శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. పార్లమెంట్ ఎన్నికలలో ఉహించని విధంగా 8 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఆ తర్వాత వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికలలోనూ అదే వరవడిని క నబర్చడం భవిష్యత్‌లో ఇక తమకు ఎదురు ఉండదని ఆ పార్టీలో ధీమా వ్యక్తం అవుతోంది. వాస్తవానికి ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ కంటే బీజేపీనే సీరియస్‌గా తీసుకుంది. విజయం సాధించడమే ఏకైక లక్షంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్ఠాకరంగా తీసుకుంది. ఆ పార్టీ టార్గెట్‌గా పెట్టుకున్నట్టుగానే అధికార పార్టీపై పై చేయి సాధించింది. ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ బరిలో లేకపోవడాన్ని బీజేపీ తనకు అనుకూలంగా మలుచుకోగలిగింది.బీఆర్ఎస్ నాయకత్వం కూడా తా ము బరిలో లేకపోయినా బీజేపీ గెలిచినా ఫర్వాలే దు, అధికార కాంగ్రెస్ గెలువకూడదని భావించిం ది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు బిజెపిలో జోష్‌ను పెంచగా, గుడ్డిలో మెల్లగా కాంగ్రెస్ మాత్రం గెలువలేదని బీఆర్ఎస్ సరిపెట్టుకుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మరో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో పాటు ఎంపిలు, ఎమ్మెల్యేలు సైతం ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి బాగా కలిసొచ్చింది. మూడు చోట్ల అభ్యర్థులను నిలిపి, ప్రతి 20 నుంచి 50 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించడం వంటి వ్యూహం బీజేపీ అభ్యర్థుల గెలుపునకు దోహదపడ్డాయని భావిస్తున్నారు. ఇక జీవో 317 అంశంలో ప్రభుత్వం పట్ల ఉపాధ్యాయుల వ్యతిరేకతను బీజేపీ తనకు అనుకూలంగా మలుచుకోవడంలో సఫలికృతం అయిందని చెప్పవచ్చు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ మినహా మిగిలిన ఏడు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగడం, బిజెపి బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించడంతో రాష్ట్రంలో చాపకింద నీరులా బిజెపి తన బలం పెంచుకుంటున్నట్టుగా రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఎంపి, ఎమ్మెల్సీ ఎన్నికలలో వరుస విజయాలు బీజేపీ శ్రేణులలో మరింత జోష్ పెంచడానికి దోహదంచేస్తున్నదన్న దాంట్లో ఎలాంటి సందేహం లేదని చెప్పవచ్చు.రాష్ట్రంలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు బిజెపి మద్దతు ఇస్తున్న అభ్యర్థులను ముందే ప్రకటించింది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే అభ్యర్థిని ప్రకటించింది. ఇక బిఆర్ఎస్ అయితే అసలు పోటీ చేయడం లేదని ముందుగానే కాడి దించేసిన విషయం తెలిసిందే. ఈ రెండు అంశాలను బిజెపి రాష్ట్ర నాయకత్వం తనకు అనుకూలంగా మలుచుకొని పకడ్బందీ వ్యూహంతో తన అభ్యర్థులను గెలిపించుకోగలిగింది. అలాగే ఉపాధ్యాయుల పాలిట శరాఘాతంగా మారిన 317 జివోను గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చింది.ఆ జివోను తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని అధికారంలోకి రాకముందు ప్రతిపక్ష హెూదాలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అయితే అధికారంలోకి వచ్చి ఏడాది మూడు నెలలు దాటినా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం తమకు కలిసివచ్చిన అంశంగా బీజేపీ నేతలు విశ్లేషిస్తున్నారు. మరో వైపు ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ బరిలో లేకపోవడం బిజెపికి కలిసి వచ్చిందని చెబుతున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ విజయం ఎంతో ఉపయోగపడుతుందని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. భవిష్యత్‌లో అధికార కాంగ్రెస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయం అవుతామన్న ధీమా ను బీజేపీ వ్యక్తం చేస్తోంది.

# నేడు కేబినెట్

**బిసి రిజర్వేషన్లు, ఎస్‌సి వర్గీకరణపై**

**విధాన నిర్ణయం తీసుకునే అవకాశం**

**మహిళల కోసం మరికొన్ని ప్రత్యేక**

**పథకాలు ప్రవేశపెట్టే అంశంపై చర్చ**



హైదరాబాద్ : రాష్ట్ర మం త్రివర్గ సమావేశం నేడు మధ్యాహ్నం సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జ రుగనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహ ణ, ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై ఈ భేటీలో చర్చించి ఆమోదించనున్నట్టుగా తెలిసింది. బిసి కులగణను రెండోసా రి నిర్వహించిన నేపథ్యంలో ఈ అంశంపై మంత్రివర్గం చర్చించనున్నట్లు సమాచారం. ఎస్సీ వర్గీకరణపై పలు విజ్ఞప్తులు వచ్చిన నే పథ్యంలో దీనిపై మంత్రివర్గంలో చర్చించి విధానపరమైన కీలక నిర్ణయం తీసుకునే అ వకాశం ఉందని తెలిసింది. ఇందిరా మహిళాశక్తిని బలోపేతం చేయడంపై ఇప్పటికే దృష్టి పెట్టిన ప్రభుత్వం ఇటీవల స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ పంపులను కేటాయించడం, ఆర్టీసి అద్దె బస్సుల్లో మహి ళా సంఘాలకు అవకాశం ఇవ్వడం వంటి కార్యక్రమాలను అమల్లోకి తీసుకొచ్చింది. వీటితోపాటు మరికొన్ని కార్యక్రమాలను ఇందిరా మహిళా శక్తి ద్వారా అమలు చేయడంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్టుగా తెలిసింది. యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డుకు సంబంధించి ఎండోమెంట్ సవరణ బిల్లును కూడా ఈ కేబినెట్ భేటీలో చర్చించి ఆమోదించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది.వీటితో పాటు బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్టుగా తెలిసింది. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. జస్టిస్ షమీమ్ అక్తర్ కమి షన్ సిఫార్సుల్లో మూడింటిని ఇప్పటికే ఆమోదించిన కేబినెట్ ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చర్చించనుంది. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం బిల్లుపై చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరపాలి, బడ్జెట్ సమావేశాల్లో ఏయే బిల్లులు ప్రవేశపెట్టాలా అన్న విషయంపై ఈ కేబినెట్‌లో స్పష్టత రానుంది. వీటితో పాటు ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రధానితో సమావేశం, ఎపితో ఉన్న నీటి వివాదంపై అనుసరించాల్సిన వ్యూహం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అదే విధంగా ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు లబ్ధి చేకూరేలా మరిన్ని కొత్త పథకాలు తీసుకు రానున్నట్టు గా తెలిసింది. సమాచారం.

## ప్రధనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవ జయతే మనూర్** మనూర్ మండలం తోర్నల్ గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి కుమారుడు వివేకానంద రెడ్డి గారి ప్రధనం కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్,పండరి, మాజీ సర్పంచ్లు శివలింగప్ప, జనార్దన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోసిన్, నాయకులు దత్తారెడ్డి, నిజానంద్ రెడ్డి, కాశీనాథ్, బసవరాజ్, గుండ్రెడ్డి, శ్రీధర్ పటేల్, కృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## నూతన రాఘవేంద్ర హెూల్ సెల్ కిరణం షాప్ ప్రారంభం వేడుకల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మరియు యువనేత సాగర్ షేట్కార్



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం పోట్ పల్లి గ్రామానికి చెందిన నర్సారెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ లో నూతన రాఘవేంద్ర హెూల్ సెల్ కిరణం షాప్ ప్రారంభ వేడుకల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మరియు యువనేత సాగర్ షేట్కార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు న్యాయవాది సంగన్న,మనోజ్ పటేల్,బాబు తదితరులు కలరు

## ఎల్ఓసి అందజేసిన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ...



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ . వికారాబాద్ మున్సిపల్ పరిధి లోని ఎన్నెపల్లి చెందిన అబ్దులకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 1.25 ,000/రూపాయలు విలువగల ఎల్ ఓ సీ అందజేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఎప్పుడు అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ తది తరులు పాల్గొన్నారు

### కరీంపూర్ లో చర్చి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.






**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్..**కోట్ పల్లి మండలం కారీంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన క్రీస్తుబండ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ ప్రజలు మంచి మార్గంలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు గ్రామస్తులు బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ సర్పంచ్ అనిల్ తది తరులు పాల్గొన్నరు

# కార్మికులంటే ప్రభుత్వాలకు అంత నిర్లక్ష్యమా.









**కార్మికులంటే ప్రభుత్వాలకు అంత నిర్లక్ష్యమా.**

**కనీస వేతనం 26,000 నిర్ణయించాలి.**

**73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాల జీవోలను సవరించాలి.**

**కనీస వేతనం సాధనకు మేము సిద్ధం అంటున్న కార్మికులు.**

**ఈనెల 7న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి.**

**సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు.**

**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాలు డ్రాఫ్ట్ జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని, మార్చి ఒకటి నుండి ఏడు వరకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపెయిన్ జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు శివంపేట గ్రామ పరిధిలోని సిబిఎల్ పరిశ్రమ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు ఉపాధ్యక్షులు పి.భాగరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది జిల్లాలో 5 లక్షల మంది కార్మికులు కష్టపడి పని చేస్తున్న పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు కావడం లేదని అన్నారు. కష్టపడి సంపాదన సృష్టిస్తున్న కార్మిక వర్గం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించడం లేదని కార్మికుల అంటే అంత చిన్న చూపా అని ప్రశ్నించారు. చాలా సంవత్సరాల నుండి కనీస వేతనాలు జీవోలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సవరణలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు కార్మికుల కోసం పట్టించుకోలేదని, మేము అధికారంలోకి వస్తే కార్మికుల సౌకర్యాలు మెరుగుపరుస్తామని చెప్పిన కాంగ్రెస్ సంవత్సరం దాటిన ఇప్పటికీ ఇచ్చిన హామీలు అమలు లేదని కనీస వేతనం కోసం పోరాటానికి సిద్ధమని అన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ డ్రాఫ్ట్ కనీస వేతన జీవులను సవరించాలని ఈనెల 7న జరిగే కలెక్టర్ ఆఫీస్ లో ముందు ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రసన్న రావు దేవరాజ్ విట్టల్ లక్ష్మణ్ సురేష్ రమేష్ చంద్రయ్య కార్మికులు పాల్గొన్నారు

## 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ డ్రాఫ్ట్ కనీస వేతనాల జీ వోలను సవరించాలి.

**బికనీసవేతనం నెలకు 26000 నిర్ణయించాలి.**

**బి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి,**

**బి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ కార్మికులందరికి కనీస వేతనం 26000 వేలు నిర్ణయించి అమలు చేయాలనీ, 73 షెడ్యూల్ పరిశ్రమ జీఓ లను విడుదల చేయాలనీ సీఐటీయూ ఆధ్వర్యంలో నర్సాపూర్ %ూూూ% కార్యాలయం సబ్ ఆర్డినేటర్ విమల కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు మాట్లాడుతూ కనీసవేతనాల చట్ట సవరణ జరిగి 15 సంవత్సరలు గడిచిన నేటివరకు తిరిగి 73 షెడ్యూల్ పరిశ్రమ జీవో లను సవరణ చేయకపోవడం కార్మికులకు తీవ్ర నష్టం అనీ గుర్తుచేసుకొచ్చారు. 2005 నుండి నేటి వరకు పెరిగిన ఆర్థిక భారలు, అధిక ధరల పెరుగుద్దలతో కొనుగోలు శక్తి లేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలి



చాలని వేతనాలతో కార్మికులు విద్యా, వైద్యం అందుకోలేని పరిస్థులలో అప్పుల పాలవుతున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల అవసరాలు, కొనుగోలు శక్తి పెరగాలంటే 73 షెడ్యూల్ పరిశ్రమ జీవో లను సవరించి కార్మికులకు నేటి పరిస్తుతులకు అనుగుణంగా మార్చాలని డిమాండ్ చేశారు లేదంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగభూషణం, కృష్ణ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి నారాయణఖేడ్ శాసనసభ్యులు

**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గంలో తాగునీటి సమస్యపై అధికారులు ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కోరారు. బుధవారం నారాయణఖేడ్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో ఎండా కాలంలో నీటి ఎద్దడి ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, తాను ఈఎన్సీని కోరానన్నారు. ఈమేరకు అధికారులు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారన్నారు. మిషన్ భగీరథ ద్వారా నిరంతరం నీటి సరఫరా ఉం డడం కోసం డెడికేటెడ్ విద్యుత్ లైన్ అంతరాయం లేకుండా విద్యుత్ను సరఫరా చేయడం కోసం పనులు చేయిస్తున్నామన్నారు. ఇప్పటికే బోరంచ వద్ద విద్యుత్ మోటార్లకు మరమ్మత్తులు చేయించామని, అంతే కాకుండా గూడురు వద్ద కొత్త మోటార్లను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోరంచ పథకం ద్వారా నీటి సరఫరా మెరుగు పడిందని, ప్రత్యేకంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీతో పాటు నీటి ఎద్దడి గ్రామాలకు నీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, దుదగొండ మాజీ సర్పంచ్ రాజు ,న్యాయవాది సంగన్న తదితరులు కలరు



## మనబడి మన బాధ్యత విద్యార్థుల సంక్షేమమే ఉపాధ్యాయుల లక్ష్యం

సత్యమేవజయతేమనూర్విద్యార్థుల క్షేమమే ఉపాధ్యాయుల లక్ష్యమని మనూర్ మండలం బోరంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్ కుమార్ అన్నారు. గురువారం త్రాగు నీటి కోసం వాటర్ ఫిల్టర్ మిషన్ ను ప్రారంభించారు. వాటర్ ఫిల్టర్ ఏర్పాటుకు సహకరించిన ఉపాధ్యాయుల బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు సౌకర్యాలు కూడా ముఖ్యం అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య



అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు త్రాగడానికి మంచి నీరు అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి మంచిగా చదువుకొని ఉన్నత సాయి ఎదగాలని మేము ఎల్లప్పుడూ మీ ఎదుగుదలకు మొదటి మెట్టుల ఉంటామని తెలిపారు.

# బీమాతో వెళ్లి.. ధీమాగా రండి

విదేశీ విహారానికి ఖాతాలో డబ్బులు, వాలెట్‌లో క్రెడిట్ కార్డులు ఉంటే సరిపోదు. అనుక్షణం రక్షణనిచ్చే ప్రయాణ బీమా ఉండాలి. క్లయిమ్ చేయాల్సి రాకపోతే మంచిదే! కానీ, అవసరానికి బీమా లేకపోతేనే అసలు సమస్య. ఏ చిక్కులు లేకుండా విహారం చక్కగా సాగాలంటే బీమా ఉండాలి. చాలామంది ప్రయాణ బీమాను తేలికగా తీసుకుంటారు. కానీ, అత్యవసర పరిస్థితిల్లో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. విదేశాల్లో వైద్యం చాలా ఖరీదు. బీమా తోడుగా ఉంటే తప్ప ఆ ఖర్చులు భరించలేం. అందుకే కొన్ని షెంజన్ దేశాలు ట్రావెల్ ఇన్సూరెన్స్ తప్పనిసరి చేశాయి.



ఎవరు తీసుకోవచ్చు?
ఆరేళ్ల చిన్నారుల నుంచి 70 ఏళ్ల పెద్దలూ ప్రయాణ బీమా తీసుకోవచ్చు.

బీమాల్లో సిల్వర్, గోల్డ్, ప్లాటినమ్ రకాలు ఉంటాయి. వేటి ప్రత్యేకతలు వాటివి.

పరిశీలించాల్సినవి

ఒకసారికే కాదు అనేకసార్లు ప్రయాణానికీ కవరేజీ లభించే పాలసీలూ ఉంటాయి.

ప్రయాణ బీమా పాలసీల గడువు ఒక రోజు నుంచి రెండేళ్ల వరకు ఉంటుంది.

పర్యటిస్తున్న దేశం, అక్కడ వైద్యానికయ్యే ఖర్చు వివరాలు తెలుసుకొని బీమా చేయాలి. బీమా మొత్తాన్ని బట్టి ప్రీమియం ఉంటుంది.

సాధారణ ప్రయాణ బీమా ప్రీమియం ప్రయాణ ఖర్చులో 5 నుంచి 8 శాతంగా ఉంటుంది. సాహస క్రీడల్లో పాల్గొనే పనైతే.. ప్రత్యేక పాలసీ తీసుకోవాలి. ఇలాంటి బీమాలకు ప్రీమియం కూడా ఎక్కువే.

**ప్రయోజనాలు**

అనారోగ్యంతో ఆస్పత్రి పాలైతే.. చికిత్సకయ్యే ఖర్చంతా బీమా కంపెనీ భరిస్తుంది.

బ్యాగులు, బ్యాంక్ కార్డులు అపహరణకు గురైనా, పోగొట్టుకున్నా పరిహారం ఇస్తుంది.

పాస్‌పోర్ట్ పోతే.. కొత్త/ డూప్లికేట్ పాస్‌పోర్ట్ తీసుకునేందుకు అయ్యే ఖర్చు చెల్లిస్తుంది.

అనివార్య పరిస్థితుల్లో ప్రయాణం వాయిదా పడినా, విమానాన్ని అందుకోలేకపోయినా.. ఇలాంటి సమయాల్లో హొటల్‌లో బస, భోజనం, మళ్లీ టికెట్ కొనుగోలుకు అవసరమయ్యే డబ్బును బీమా కంపెనీలు అందజేస్తాయి.

పాలసీదారు విదేశాల్లో మరణిస్తే.. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అయ్యే ఖర్చులు బీమా సంస్థే భరిస్తుంది.

వీటికి వర్తించవు

ముందస్తు వ్యాధులకు పరిహారాన్ని ఇవ్వవు.

ఉగ్రవాదుల దాడి, భూకంపాలు, ప్రకృతి విపత్తులు కలిగినప్పుడు పరిహారం రాదు.

పాలసీదారు ఆత్మహత్యకు పాల్పడితే పరిహారం లభించదు.

పాలసీ తీసుకునే ముందు వేటికి పరిహారం ఇస్తారు.. వేటికి ఇవ్వరు అనే విషయాలను స్పష్టంగా తెలుసుకోవాలి.

పాలసీ రద్దు

వివరాలు తప్పుగా నమోదు చేయడం, దాచి పెట్టినపుడు.

అంతర్జాతీయ నేరాలకు పాల్పడినపుడు.

క్రూయిజ్ లైనర్స్ బుకింగ్స్ ఆరు నెలల ముందు నుంచే మొదలవుతాయి. తీరా సమయానికి ప్రయాణించే పరిస్థితులు ఉండకపోవచ్చు..

టికెట్లు రద్దు చేస్తే నష్టం తప్పదు. ప్రయాణ బీమా ఉంటే నష్టం పూడ్చుకోవచ్చు.

గతంలో ప్రయాణ బీమాలు దంత వైద్యానికయ్యే ఖర్చులు ఇచ్చేవి కావు. ఇప్పుడు పోటీ పెరగడంతో పలు కంపెనీలు దంత సమస్యలకూ ఇన్సూరెన్స్ అందిస్తున్నాయి.

విదేశీ విహారాల్లోనే కాదు.. స్వదేశీ ప్రయాణాల్లోనూ ప్రయాణ బీమాలు ఉన్నాయి.

# బ్రహ్మాండమాన్ అద్భుత ద్వీపాలు.. ఆహ్లాద తీరాలు



ఒకప్పుడు స్వతంత్ర సమరయోధులు బందీలక్కడ. ఇప్పుడు ప్రకృతి ఆరాధకులంతా బందీలే! సుందర తీరాల్లో కాలం కరిగిపోతుంది. అలల జడిలో మేను పరవశిస్తుంది. పచ్చదనంతో మనసు పులకరిస్తుంది. కొత్త జంటలు.. పాత స్నేహితులు.. విదేశీయులు.. ఎవరైనా ఒకటే! అక్కడ అడుగు పెట్టాక అండమాన్ అందాల్లో అందరూ చిక్కుకుపోవాల్సిందే! ఆ జాబితాలో మీరూ చేరాలనుకుంటున్నారా..? ఈ సుందర ద్వీపాల సమూహం గురించి తెలుసుకోండి. భారతదేశానికి పక్కగా.. బంగాళాఖాతంలో ఉన్న 572 ద్వీపాల సముదాయమే అండమాన్ అండ్ నికోబార్. ఇందులో జనాలు ఉన్న దీవులు సుమారు 32. పర్యాటకులను అలరిస్తున్నవి ఓ తొమ్మిది వరకూ ఉంటాయి. ఈ కేంద్రపాలిత ప్రాంతం మినీ ఇండియాను తలపిస్తుంది. ఎందుకంటే ఇక్కడ తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ తదితర భాషలు మాట్లాడేవాళ్లు కనిపిస్తారు. శతాబ్దాల కిందటే కొందరు రాజులు అండమాన్‌ను విడిది కేంద్రంగా మలుచుకున్నారు. చోళులు, మరాఠాలు ఈ దీవుల్లో కార్యకలాపాలు కొనసాగించారు. ఆంగ్లేయులు ఒక అడుగు ముందుకేసి ఈ దీవులను తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారు. స్వతంత్ర సమరయోధులను బందీలు చేసి ఇక్కడికి తరలించేవారు. కాలాపాని జైలు నిర్మించడానికి ముందు.. రాస్, వైపర్ ద్వీపాల్లో బందీలను ఉంచేవారు. పరదేశీయుల పాలనలో భయాందోళనలు కలిగించిన ప్రాంతాలు ఇప్పుడు పర్యాటక కేంద్రాలుగా అలరిస్తున్నాయి.



**ఉదయం.. సాయంత్రం..**

అండమాన్ అనగానే ముందుగా గుర్తొచ్చేది కాలాపాని జైలే! భారత స్వతంత్ర సమరయోధులకు ఈ జైలులోనే కఠిన శిక్షలు విధించేవారు. 1906లో నిర్మించిన ఈ జైలు ఏడు విభాగాలతో నక్షత్రాకారంలో ఉండేది. ప్రస్తుతం మూడు మాత్రమే ఉన్నాయి. మ్యూజియంగా రూపుదిద్దుకున్న సెల్యులార్ జైలులో నాటి చరిత్రను కళ్లముందుంచే ఏర్పాట్లు చేశారు. స్వతంత్ర సమరయోధులను ఉంచిన గదులు, వారికి విధించిన శిక్షలు, ఉరి కొయ్యలు.. ఇలా అన్నీ చూడొచ్చు. ప్రతి రోజూ సాయంత్రం సౌండ్ అండ్ లైట్ షో నిర్వహిస్తున్నారు. జైలు గురించి, అక్కడ శిక్షను అనుభవించిన సమరయోధుల త్యాగాల గురించి వ్యాఖ్యానం సహా లైట్‌షో జరుగుతుంది. ఉదయం కాలాపానిలో కలియ తిరిగిన పర్యాటకులు.. సాయంత్రం ప్రత్యేక షోను తిలకించేందుకు మళ్లీ వస్తుంటారు.

**ఇలా చేరుకోవచ్చు**

విశాఖపట్టణం నుంచి అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నుంచి సింగిల్ స్టాప్ సర్వీసులు ఉన్నాయి. చెన్నై నుంచి నాన్‌స్టాప్ సర్వీసులు నడుస్తున్నాయి.

విశాఖపట్టణం, చెన్నై నుంచి పోర్ట్‌బ్లెయిర్‌కు నౌకలు కూడా నడుస్తాయి. అయితే ప్రయాణానికే మూడు, నాలుగు రోజుల సమయం పడుతుంది. అందుకే చాలామంది ప్రయాణికులు విమానయానానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తారు.



**కడలి లోతుల్లో..**

సముద్ర క్రీడలకు అండమాన్ పెట్టింది పేరు. సర్ఫింగ్, స్కూబాడైవింగ్, స్నోర్కిలింగ్, బోటింగ్ తదితర క్రీడలు జోరుగా సాగుతాయి. స్కూబా డైవింగ్‌లో శిక్షణ ఇచ్చే సంస్థలూ ఉన్నాయి. పోర్ట్‌బ్లెయిర్, హేవ్‌లాక్ ద్వీపాల్లో జలక్రీడలు ఎక్కువ. స్కూబాడైవింగ్‌కు రూ.3000 నుంచి రూ.5000 వరకు ఛార్జి చేస్తారు. 45 నిమిషాల ప్రత్యేక శిక్షణ తర్వాత సముద్ర గర్భంలోకి తీసుకెళ్తారు. ఇక్కడ ఫిషింగ్ భలేగా ఉంటుంది. పర్యాటకులు సముద్రంలోకి వెళ్లి పట్టిన చేపలను మళ్లీ అందులోనే వదిలేయాలి. సముద్రంలో పది అడుగుల లోతులో నడుస్తూ వెళ్లడం విచిత్రమైన అనుభూతిని కలిగిస్తుంది. పోర్ట్‌బ్లెయిర్, హేవలాక్ తీరాల్లో సీ-వాకింగ్ అవకాశం ఉంది.



**ఏ సంబంధం లేకుండా..**

అండమాన్‌కు వెళ్లిన పర్యాటకులకు మిగతా లోకంతో సంబంధం ఉండదు. కొత్త జంటలకైతే మరీనూ. వానాకాలం మరింత మంచి తరుణం. నిమిషాల వ్యవధిలో మేఘాలు కమ్ముకొస్తాయి. గంటల తరబడి ముసురు పట్టేస్తుంది. చలి గిలిగింతలు పెడుతుంది. ఇవేవీ లెక్క చేయకుండా తీరానికి తరలిపోతారు ప్రేమికులు. అలలొచ్చి పాదముద్రలను తీసుకెళ్లిపోతాయి. ఇక వారి లోకం వారిదే! పరుపుల్లాంటి ఇసుక తిన్నెలపై వాలిపోతారు. నిమిషాలు, గంటలు.. గడిచిపోతుంటాయి. ఊసులు పంచుకోవడానికి ఇంతకన్నా అనువైన చోటు ఏముంటుంది చెప్పండి. అందుకే హనీమూన్ అనగానే ఈ దీవి పేరు వినిపిస్తుంది. అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్, నీల్ ద్వీపం, హేవ్‌లాక్ ఐలాండ్‌లు ప్రేమయాత్రలకు చిరునామాగా నిలుస్తున్నాయి. భారీ రిసార్ట్‌లు హనీమూన్ జంటల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. టూర్ ఆపరేటర్లు ప్రత్యేక హనీమూన్ ప్యాకేజీలు కూడా నిర్వహిస్తున్నారు.

**సొంతంగా తిరిగేద్దాం**

అండమాన్‌లో ఒక ద్వీపం నుంచి మరో ద్వీపానికి ఫెర్రీలు, బోట్లలో ఎక్కువగా వెళ్తుంటారు. సీప్లేన్‌లోనూ విహరించవచ్చు. హెలికాప్టర్ సౌకర్యమూ ఉంది. అయితే ఇవి ఖర్చుతో కూడుకున్నవి. అందుకే చాలామంది ఫెర్రీలపై ప్రయాణానికే ఓటేస్తారు. దీవుల్లో విహారానికి రిక్షాలు, ట్యాక్సీలు ఉంటాయి. మోటర్‌బైక్‌లు అద్దెకు తీసుకోవచ్చు. వీటి అద్దె రూ.500 నుంచి రూ.1,000 వరకు ఉంటుంది. పోర్ట్‌బ్లెయిర్, నీల్, హేవ్‌లాక్ వంటి ద్వీపాల్లో అద్దెబైక్‌లు లభిస్తాయి.

**సుందర తీరాలు**

అండమాన్ అందమైన తీరాలకు పెట్టింది పేరు. ఒక బీచ్ నుంచి మరో బీచ్‌కు గంటల వ్యవధిలో బోట్లలో వెళ్లిపోవచ్చు. అండమాన్‌లో ప్రధాన బీచ్‌లివి..

భరత్‌పూర్ బీచ్
రాధానగర్ బీచ్
ఎలిఫెంట్ బీచ్
లక్ష్మణ్‌పూర్ బీచ్
కాలాపత్తర్ బీచ్
డిగ్లిపూర్ బీచ్

**ఎన్నెన్నో అద్భుతాలు**

**లైమ్‌స్టోన్ గుహలు :** బరతంగ్ దీవిలో లైమ్‌స్టోన్ గుహలు ప్రత్యేకమైనవి. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఈ గుహల్లో విచిత్రాకృతులు కళాఖండాల్లా కనువిందు చేస్తాయి. పోర్ట్‌బ్లెయిర్ నుంచి స్పీడు బోటులో బరతంగ్ చేరుకోవచ్చు. ఈ ప్రయాణంలో దట్టమైన అడవి, అక్కడ నివసించే జార్వా ఆదివాసీలు కనిపిస్తారు. వారితో మాట్లాడటం, ఫొటోలు తీయడం నిషేధం.

**మెరీనా పార్క్ అక్వేరియం:** పోర్ట్‌బ్లెయిర్‌లోని మెరీనా పార్క్ అద్భుతంగా ఉంటుంది. ఐదు భాగాలున్న పార్క్‌లో భౌగోళిక సమాచారం, పురావస్తు, స్థానిక ప్రజల జీవన విధానం, సముద్ర జీవుల విశేషాలు, అండమాన్-నికోబార్ చరిత్ర గురించి చెబుతారు. భారతీయ నౌకాదళం మెరైన్ పార్క్‌ను నిర్వహిస్తోంది. పోర్ట్‌బ్లెయిర్‌లోనే రాజీవ్‌గాంధీ వాటర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉంటుంది. ఇందులోని ఆటలు చిన్నారులకు కావాల్సినంత వినోదాన్ని అందిస్తాయి.

**లిటిల్ అండమాన్:** ఈ చిట్టి దీవి సర్ఫింగ్‌కు కేరాఫ్‌గా నిలుస్తోంది.

ఇది పోర్ట్‌బ్లెయిర్‌కు 120 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి బీచ్‌లో ఏనుగుపై విహారం భలేగా ఉంటుంది.

# గ్లౌవ్స్ వేసుకున్నా.. బ్రౌజ్ చేయొచ్చు



చలికాలంలో విహారయాత్రలకు ఎక్కువగానే వెళ్తుంటాం. ఎముకలు కొరికే చలిని తట్టుకోవడానికి ఆపాద మస్తకం రక్షణ కవచాలు ధరిస్తుంటాం! అందులో చేతులకు వేసుకునే గ్లౌవ్స్ కూడా ఉంటాయి. ఇవే పెద్ద చిక్కు తెచ్చిపెడతాయి. గ్లౌవ్స్ ఉన్న చేతులతో చరవాణి తాకేతెరను ఎంత తడిమినా అది తెరుచుకోదు. పోనీ.. ఫోన్ వాడిన ప్రతిసారీ గ్లౌవ్స్ తొలగిద్దామా అంటే అదీ కుదరదు. టచ్ స్క్రీన్ వింటర్ గ్లౌవ్స్ వేసుకుంటే ఈ ఇబ్బందులు ఉండవు. వీటికి ఉండే గ్రిప్‌తో సులువుగా ఫోన్ ఆపరేట్ చేయొచ్చు. ఇంటర్నెట్ బ్రౌజ్ కూడా చేయొచ్చు. వేలిముద్ర లాక్ పెట్టుకుంటే మాత్రం.. గ్లౌవ్స్ తీసేయాల్సిందే! ఆన్‌లైన్ అంగట్లో టచ్ స్క్రీన్ గ్లౌవ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.500 నుంచి రూ.2,000 వరకూ ఉంది.

# కీటకాలకు షర్ట్‌సర్క్యూట్



విహారమన్నాక ఏ తీరానికో వెళ్లిపోతుంటాం. అడవిలో ఉండిపోతాం. పుణ్యక్షేత్రానికి చేరుకుంటాం. ఎక్కడికి వెళ్లినా.. అంతటా ఎదురయ్యే ఇబ్బంది దోమల బెడద. ఈ షర్ట్ వేసుకుంటే.. దోమలు మీ దగ్గరికి రావు. ఇందులోని ప్రత్యేకమైన ఫ్యాబ్రిక్ దోమలను మీ దరికి రానీయదు. దోమలే కాదు.. ఏ కీటకాలూ దగ్గరకు రావు. ఆన్‌లైన్ మార్కెట్‌లో మస్కిటో రిప్పెలెంట్ దుస్తుల డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.2,500 నుంచి మొదలవుతోంది. దుస్తులే కాదు.. మస్కిటో రిప్పెలెంట్ బాండ్లు, కీచెయిన్లు కూడా లభిస్తున్నాయి. వీటిని దగ్గరుంచుకున్నా.. కీటకాల ఆటలు సాగవిక.

# విహారంలో ఆహారం

విహార యాత్రలో తినే వేళలు.. తినే పదార్థాల విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ఎక్కడపడితే అక్కడ, ఏది పడితే అది తినేస్తుంటారు. దీనివల్ల మీ ప్రయాణం భారంగా మారే ప్రమాదం ఉంది. ఆహారం విషయంలో ఈ సూచనలు పాటిస్తే మీ ప్రయాణం ఆద్యంతం ఆనందంగా సాగిపోతుంది.



- ప్రయాణంలో ఉన్నప్పుడు ప్రతి రెండు గంటలకోసారి తేలికపాటి ఆహారం తీసుకోవాలి. దీనివల్ల జీవక్రియలు సాఫీగా సాగుతాయి.
- అన్ని ప్రదేశాల్లో మనకు నచ్చిన ఆహారం దొరకదు. అందుకే పళ్లు, డ్రైఫ్రూట్స్, చాక్లెట్లు, బిస్కెట్లు దగ్గరుంచుకోవాలి.

సోడా, కూల్‌డ్రింక్స్‌కు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలి. కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు తాగండి.

తరచూ నీళ్లు తాగుతుండాలి. దీనివల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల జోలికి వెళ్లకపోవడం మంచిది.

ప్రయాణంలో ఫలానా ఆహారమే కావాలంటే కుదరదు. పట్టువిడుపులు ఉండాలి. ఏది తిన్నా.. మితంగా తినడం ఉత్తమమైన మార్గం. మసాలాలు లేని పదార్థాలను ఎంచుకోండి.

సత్యమేవ జయతే



# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,800.0 | 87,700.0 |
| ముంబయి | 87,490.00 | 87,390.00 |
| న్యూఢిల్లీ | 87,670.00 | 87570.00 |



# వ్యాపారం

## యూపీఐ ఖాతాదారులకు అలెర్ట్.. ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు



భారతదేశంలో నోట్ల రద్దు తర్వాత నగదు లావాదేవీలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్‌పీసీఐ ద్వారా యూపీఐ సేవలను పౌరులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. తక్కువ సమయంలోనే యూపీఐ సేవలను ప్రజలను ఆకర్షించాయి. చిన్న మొత్తాల చెల్లింపులకు చాలా మంది యూపీఐను వాడుతున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు యూపీఐ రూల్స్‌ను ఏప్రిల్ 1 నుంచి మార్చునున్నాయి. ఆ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి.(ఎన్‌పీసీఐ) ఏప్రిల్ 1 నుంచి యూపీఐ సేవల విషయంలో కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకురానుంది. ముఖ్యంగా బ్యాంకులు డిస్‌కనెక్ట్ చేసిన, లేదా సరెండర్ చేసిన నంబర్‌లను ఎప్పటికప్పుడు తొలగించడం ద్వారా వారి జాబితాను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయాలని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. నంబర్ ఆధారిత యూపీఐ చెల్లింపుల్లో వినియోగదారు సౌలభ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కీలక అప్‌డేట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. జూలై 16, 2024న స్టీరింగ్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలకు అనుగుణంగా ఈ కొత్త నిబంధనను ఎన్‌పీసీఐ రూపొందించింది. తాజా మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు మొబైల్ నంబర్ రద్దు జాబితా తెలుసుకోవడానికి డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించాలి. అలాగే కనీసం వారానికోసారి క్రమం తప్పకుండా వారి డేటాబేస్‌ను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.

యూపీఐ నంబర్‌ను సీడింగ్ లేదా పోర్ట్ చేయడానికి యూపీఐ యాప్‌లు స్పష్టమైన ఆప్ట్-అవుట్ ఎంపికతో స్పష్టమైన యూజర్ యాక్సెప్‌టెన్సీ పొందాలి. యూపీట్కు యాప్ తప్పుదారి పట్టించే/బలవంతపు సందేశాలు లేకుండా స్పష్టమైన కమ్యూనికేషన్‌ను అందించాల్సి ఉంటుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ లావాదేవీ సమయంలో లేదా సమయంలో యూజర్ యాక్సెప్టెన్సీను తీసుకోకూడదు. ఈ చర్యల కారణంగా యూపీఐ నంబర్ సీడింగ్ లేదా పోర్టింగ్ కమ్యూనికేషన్‌లు తప్పుడు కమ్యూనికేషన్‌ను తొలగించవచ్చు. ఈ నూతన మార్గదర్శకాలను బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ సంస్థలు మార్చి 31, 2025 లోపు పాటించాలని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. మార్చి 31, 2025 నాటికి అన్ని బ్యాంకులు, యూపీఐ సర్వీస్ ప్రొవైడర్లు ఈ కొత్త నియమాలను పాటించాలి. ఏప్రిల్ 1, 2025 నుంచి ఎన్‌పీసీఐతో వివరణాత్మక నెలవారీ నివేదికలను కూడా పంచుకోవాల్సి ఉంటుంది. మొబైల్ నంబర్లకు లింక్ చేసిన యూపీఐ ఐడీలు, నెలకు క్రియాశీల ప్రత్యేక వినియోగదారుల వివరాలను వెల్లడించాలి. అలాగే అప్‌డేట్ చేసిన మొబైల్ నంబర్ వ్యవస్థను ఉపయోగించి నిర్వహించిన లావాదేవీల సంఖ్యను కూడా పేర్కొనాల్సి ఉంటుంది. అలాగే స్థానికంగా పరిష్కరించిన యూపీఐ నంబర్ ఆధారిత లావాదేవీల వివరాలను తెలపాల్సి ఉంటుంది. ఎన్‌పీసీఐ చర్యల కారణంగా బ్యాంకులు వారానికోసారి మొబైల్ నంబర్ రికార్డులను అప్‌డేట్ చేయాలి. ఇలా చేస్తే విఫలమైన లేదా తప్పుదారి పట్టించే లావాదేవీల ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## స్టాక్ ట్రేడింగ్‌లో నష్టాలకు చెక్..పేటీఎంలో కొత్త ఫీచర్..!



ఆధునిక కాలంలో డిజిటల్ లావాదేవీలు విపరీతంగా పెరిగాయి. స్మార్ట్ ఫోన్లలోని వివిధ రకాల యాప్ ల ద్వారా యూపీఐ విధానంలో సులభంగా నిర్వహించుకునే వీలు కలిగింది. రోడ్డు పక్కనే ఉండే చిన్న కిరాణా షాపు నుంచి ఫైవ్ స్టార్ హోటళ్ల వరకూ బిల్లులను వీటి ద్వారా చెల్లించవచ్చు. ఇలాంటి యాప్ లలో పేటీఎం ఒకటి. దీనికి అనేక మంది యూజర్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పేటీఎం తన కస్టమర్లకు కొత్త ఫీచర్ అందుబాటులోకి తీసుకువచ్చింది. యూపీఐ ట్రేడింగ్ బ్లాక్ లకు వీలుండేలా అవకాశం కల్పించింది.

ప్రస్తుతం స్టాక్ మార్కెట్ విపరీతంగా విస్తరించింది. ప్రతి ఒక్కరూ దానిలో పెట్టుబడులు పెడుతున్నారు. పేటీఎం కొత్త ఫీచర్ తో బ్రోకరేజ్ యాప్ లలో ట్రేడింగ్ చేస్తున్నప్పుడు స్టాక్ ట్రేడర్లు తమ బ్యాంక్ ఖాతాలో నిధులను నేరుగా బ్లాక్ చేసుకోవచ్చు. దీనివల్ల ట్రేడింగ్ ఖాతాలకు పెద్ద మొత్తాలను బదిలీ చేయనవసరం ఉండదు. బ్రోకర్లు డబ్బులను బదిలీ చేయడానికి బదులుగా వ్యాపారులు తమ ఖాతాలో నిధులను బ్లాక్ చేస్తారు. పేటీఎంగా పిలిచే వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ తీసుకువచ్చిన యూటీఐ ట్రేడింగ్ బ్లాక్ ఫీచర్ ను సింగిల్ బ్లాక్ మల్టిపుల్ డెబిట్స్ అని క్షూడా పిలుస్తారు. దీని వల్ల స్టాక్ ట్రేడర్లకు బ్రోకింగ్ అనుభవం సులభతరం అవుతుంది. బ్లాక్ చేసిన డబ్బు వినియోగదారుడి ఖాతాలోనే ఉంటుంది. ట్రేడ్ జరిగే వరకూ దాని మీద వడ్డీ అందుతుంది. ట్రేడింగ్ పూర్తయిన తర్వాత యూపీఐ పిన్ అవసరం లేకుండానే అవసరమైన మొత్తాన్ని తీసుకుంటుంది. యూపీఐ ట్రేడింగ్ బ్లాక్ ల వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బ్రోకర్లకు నిధులను బదిలీ చేయాల్సిన అవసరం లేదు. వాటిని బ్యాంకు ఖాతాలోనే బ్లాక్ చేసుకోవచ్చు.

ప్రముఖ బ్యాంకుల మద్దతుతో పేటీఎం యాప్ లో బ్లాక్ చేసిన నిధులను ఒకే చోట చాలా సులభంగా ట్రాక్ చేసుకోవచ్చు.

ట్రేడింగ్ పూర్తయ్యే వరకూ నిధులు బ్యాంకు ఖాతాలో ఉంటాయి కాబట్టి తద్వారా వడ్డీని సంపాదించుకోవచ్చు.

ట్రేడింగ్ సమయంలో యూపీఐ పిన్ అవసరం లేకుండానే లావాదేవీలను వేగవంతంగా జరపవచ్చు.

ట్రేడింగ్ బ్లాక్ ను ప్రారంభించే విధానం

ముందుగా మీ బ్రోకింగ్ ప్లాట్ ఫాం ఖాతాకు లాగిన్ అవ్వాలి.

నిధులను జోడించు అనే విభాగానికి వెళ్లాలి.

సింగిల్ బ్లాక్ మల్టిపుల్ డెబిట్స్ అనే ఆప్షన్ ను ఎంపిక చేసుకోవాలి.

అందుబాటులో ఉన్న చెల్లింపు ఎంపికల నుంచి పేటీఎం యాప్ ను ఎంచుకోవాలి.

ప్రక్రియ పూర్తి కావడానికి మీ యూపీఐ పిన్ నంబర్ ను నమోదు చేయాలి.



# క్రీడలు

## సచిన్ రికార్డ్‌కే చెమటలు పట్టించిన ధోని ఖతర్నాక్ ప్లేయర్.. రోహిత్, కోహ్లీలకూ అందని ద్రాక్ష..



ఛాంపియన్స్ ట్రోఫీ రెండవ సెమీఫైనల్లో రచిన్ రవీంద్ర అద్భుతమైన సెంచరీ సాధించాడు. దక్షిణాఫ్రికాపై అతను 108 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. సెంచరీ చేయడంతో పాటు, ఈ ఆటగాడు తన పేరు మీద ఒక భారీ ప్రపంచ రికార్డును కూడా నమోదు చేసుకున్నాడు.రచిన్ రవీంద్ర ఐసీసీ టోర్నమెంట్లలో సెంచరీలు చేయడం అలవాటు చేసుకున్నాడని అతని రికార్డులే చెబుతుంటాయి. న్యూజిలాండ్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ఛాంపియన్స్ ట్రోఫీ రెండవ సెమీఫైనల్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. దక్షిణాఫ్రికాపై రచిన్ 108 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సెంచరీతో, అతను రోహిత్, విరాట్ వంటి గొప్ప ఆటగాళ్లకు కూడా అందని ప్రపంచ రికార్డును తన పేరిట సృష్టించాడు. నిజానికి, రచిన్ రవీంద్ర ఐసీసీ టోర్నమెంట్‌లో 5 సెంచరీలు చేశాడు. అతను అతి తక్కువ ఇన్నింగ్స్‌లలో ఈ ఘనతను సాధించడం గమనార్హం.

రచిన్ రవీంద్ర కేవలం 13 ఇన్నింగ్స్‌లలో 5 సెంచరీలు సాధించాడు. అసలు విషయం ఏమిటంటే అతను తన వన్డే కెరీర్‌లో కేవలం ఐదు సెంచరీలు మాత్రమే చేశాడు. అవన్నీ ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలలో సాధించడం విశేషం. అతను 2023 ప్రపంచ కప్‌లో 3 సెంచరీలు చేశాడు. ఇప్పుడు ఈ బ్యాట్స్‌మన్ ఛాంపియన్స్ ట్రోఫీలో 2 సెంచరీలు చేశాడు.

రచిన్ రవీంద్ర గణాంకాలు..

30 ఏళ్ల వయసులోపు ఐసీసీ వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్లు సచిన్, రచిన్ మాత్రమే. ఇద్దరూ చెరో 5 సెంచరీలు సాధించారు.

25 ఏళ్లు లేదా అంతకంటే తక్కువ వయసులో ఐసీసీ టోర్నమెంట్లలో అత్యధికంగా 50o స్కోర్లు చేసిన ప్లేయర్లు..

సచిన్ టెండూల్కర్ - 9 సార్లు
రచిన్ రవీంద్ర - 7 సార్లులి
జాక్వెస్ కల్లిస్ - 6 సార్లు
ఉపుల్ తరంగ - 6 సార్లు

## డబ్బులు లేక, 8 నెలలుగా కూతురిని స్కూల్‌కి పంపలేదు.. దీన స్థితిలో బాబర్ ఆజం సోదరుడు..



బాబర్ అజామ్ బంధువు ఉమర్ అక్మల్ ఒక టాక్ షోలో మాట్లాడుతూ చాలా భావోద్వేగానికి గురయ్యాడు. తన కూతురిని స్కూల్‌కి కూడా పంపలేకపోయానంటూ ఈ పాకిస్తాన్ మాజీ క్రికెటర్ బాధపడ్డాడు. పాకిస్తాన్ తరపున 16 టెస్టులు, 121 వన్డేలు, 84 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఉమర్, కొన్ని తప్పులు చేయడంతో తన కెరీర్‌ను నాశనం చేసుకున్నాడు.ఒక వైపు, క్రికెట్ ఆటగాళ్ళు ఒక మ్యాచ్, టోర్నమెంట్ నుంచి లక్షలు, కోట్లు సంపాదిస్తుంటారు. మరోవైపు, పాకిస్తాన్ తరపున అనేక మ్యాచ్‌లను గెలిచిన ఆటగాడు మాత్రం.. ఎవరూ ఊహించలేని విధంగా అత్యంత దయనీయమైన స్థితిలో నిలిచాడు. ఈ ఆటగాడు మరెవరో కాదు ఉమర్ అక్మల్. పాకిస్తాన్ తరపున 16 టెస్టులు, 121 వన్డేలు, 84 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఉమర్ అక్మల్ ఒక టాక్ షోలో మాట్లాడుతూ.. తన ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉందని, తన కూతురిని స్కూల్‌కి పంపించడానికి కూడా తన దగ్గర డబ్బు లేదని చెప్పుకొచ్చాడు.

టాక్ షోలో ఉమర్ అక్మల్ మాట్లాడుతూ, 'మెక్‌డొనాల్డ్స్‌లో నా కూతురిని తినిపించేత డబ్బు నా దగ్గర లేదు. నేను చాలా నిజాయితీగా ఈ విషయం చెబుతున్నాను. ఫీజు కట్టడానికి నా దగ్గర డబ్బు లేకపోవడంతో నేను నా కూతురిని 8 నెలలుగా స్కూల్‌కి పంపలేదు. నా కుటుంబంలో ఎవరూ నాకు మద్దతు ఇవ్వలేదని, కష్ట సమయాల్లో నా భార్య మాత్రమే నాకు అండగా నిలిచిందని ఉమర్ అక్మల్ భావోద్వేగం చెందాడు. 'నా భార్య నాకు ప్రాణ స్నేహితురాలు. ఏది ఏమైనా, నేను మీతోనే నిలబడతాను' అంటూ నాకు ధైర్యం చెప్పిందంటూ ఉద్వేగం చెందాడు.

ఉమర్ అక్మల్‌ను పాకిస్తాన్‌లో సూపర్‌స్టార్‌గా పరిగణించేవారు. కానీ, కొన్ని తప్పుల కారణంగా అతని కెరీర్ అకస్మాత్తుగా ముగిసింది. ఉమర్ అక్మల్, బాబర్ ఆజం ఇద్దరూ బంధువులు. బాబర్ క్రికెట్ ప్రాథమికాలను నేర్చుకుంటున్నప్పుడు, ఉమర్ అక్మల్ పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మన్. కానీ, బాబర్ తనకు ఏమాత్రం సహాయం చేయలేదని ఉమర్ అక్మల్ ఇటీవల ఆరోపించాడు. తనకు ఇష్టమైన అబ్బాయిలను ఆడించేవాడని, పాకిస్తాన్ బెంచ్ స్ట్రెంత్‌ను పట్టించుకోలేదంటూ విమర్శలు గుప్పించాడు.

ఉమర్ అక్మల్ పాకిస్తాన్ తరపున 16 టెస్టుల్లో 35 కంటే ఎక్కువ సగటుతో 1003 పరుగులు చేశాడు. వన్డేల్లో, అతను 121 మ్యాచ్‌ల్లో 3194 పరుగులు చేశాడు. అందులో అతను 2 సెంచరీలు, 20 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ ఆటగాడు టీ20లో 26 సగటుతో 1690 పరుగులు కూడా చేశాడు. ఉమర్ అక్మల్ తన కెరీర్‌లో మొత్తం 25 సెంచరీలు సాధించాడు. అక్మల్ గత 6 సంవత్సరాలుగా అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. అతను తన చివరి మ్యాచ్‌ను 2019లో ఆడాడు. ఈ ఆటగాడు కేవలం 28 సంవత్సరాల వయసులో జట్టుకు దూరంగా ఉన్నాడు. ఆ తర్వాత అతను తిరిగి రాలేదు.

సత్యమేవ జయతే

# చార్‌ధామ్ యాత్రికులకు గుడ్ న్యూస్..



చార్‌ధామ్ యాత్రికులకు గుడ్ న్యూస్.. ఇకపై నడక శ్రమ తప్పినట్టే..! కేదార్‌నాథ్‌కు రోడ్డు మార్గం నిర్మించడం చాలా కష్టతరం. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం చార్‌ధామ్ యాత్రికుల సౌకర్యార్థం ఓ భారీ ప్రాజెక్టు చేపట్టింది. కాలినడక శ్రమను తప్పిస్తూ భారీ రోప్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బుధవారం (మార్చి 5) నాడు సమావేశమైన కేంద్ర మంత్రివర్గం కేదార్‌నాథ్, హేమ్‌కుండ్ సాహిబ్ క్షేత్రాలకు భారీ రోప్ వే ప్రాజెక్టులను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది.%హిందూ పుణ్యక్షేత్రాలను సందర్శించే తీర్థయాత్రల్లో కొన్ని సాహసోపేతమైన యాత్రలు. ముఖ్యంగా హిమాలయ పర్వతాల్లో కొలువైన అమర్‌నాథ్, కేదార్‌నాథ్, కైలాస్ %-% మానస సరోవర్ వంటివి మచ్చుకు కొన్ని ఉదాహరణలు. వీటిలో అధిక సంఖ్యలో యాత్రికులు సందర్శించేవాటిలో చార్‌ధామ్‌గా పేరొందిన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ క్షేత్రాలు ముఖ్యమైనవి. తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో చార్‌ధామ్ యాత్ర చేస్తుంటారు. ఈ నాలుగు ధామ్‌లలో గంగోత్రి, బద్రీనాథ్ వరకు నేరుగా వాహనాల్లో చేరుకునే అవకాశం ఉంది. కానీ యమునోత్రి, కేదార్‌నాథ్ క్షేత్రాలకు చేరుకోవాలంటే నేరుగా రోడ్డు మార్గం లేదు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన "కేదార్‌నాథ్"కు వెళ్లాలంటే.. యాత్రికులు 'గౌరీకుండ్' వరకు రోడ్డు మార్గం ద్వారా చేరుకుని, అక్కణ్నుంచి ఎత్తైన హిమగిరుల అంచు మీదుగా నడక సాగించాల్సి ఉంటుంది. గుప్తకాశీ సమీపంలోని ఫటా నుంచి హెలీకాప్టర్ సదుపాయం ఉన్నప్పటికీ.. వాటి ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండవు. అందుకే అత్యధిక సంఖ్యలో కాలి నడకన, కొందరు గుర్రాలు లేదా పల్లకీల సహాయంతో కేదార్‌నాథ్ చేరుకుని ఆ పరమశివుడి దర్శనం చేసుకుంటూ ఉంటారు.

ఇందులో ఏ మార్గమైనా ప్రమాదాలతో కూడుకున్నదే. కాలినడకన వెళ్లే మార్గం పూర్తిగా పర్వతాల అంచు మీదుగా ఉంటుంది కాబట్టి.. జారి లోయల్లోకి, నదుల్లోకి పడిపోయే ప్రమాదాలు పొంచి ఉంటాయి. ఏ క్షణంలో ఎలా మారుతుందో తెలియని వాతావరణ పరిస్థితులు అక్కడ ఉంటాయి కాబట్టి హెలీకాప్టర్ ప్రయాణాల్లో అనేక సందర్భాల్లో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అలాగని సముద్ర మట్టానికి 3,583 మీటర్లు (11,968 అడుగులు) ఎత్తున ఉన్న కేదార్‌నాథ్‌కు రోడ్డు మార్గం నిర్మించడం కూడా చాలా కష్టతరం. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం యాత్రికుల సౌకర్యార్థం ఓ భారీ ప్రాజెక్టు చేపట్టింది. కాలినడక శ్రమను తప్పిస్తూ భారీ రోప్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బుధవారం (మార్చి 5) నాడు సమావేశమైన కేంద్ర మంత్రివర్గం కేదార్‌నాథ్, హేమ్‌కుండ్ సాహిబ్ క్షేత్రాలకు భారీ రోప్ వే ప్రాజెక్టులను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది.

మందాకిని నది వెంట రోప్ వే

కేదార్‌నాథ్ ఆలయం వెనుకాల ఉన్న హిమానీనదాల నుంచి జన్మించిన మందాకినీ నది 2013లో సృష్టించిన విళయం వేల సంఖ్యలో యాత్రికులను బలి తీసుకుంది. క్లౌడ్‌బరస్ట్ కారణంగా మెరుపు వరద ముంచెత్తి నదీ తీరాన ఉన్న గ్రామాలకు గ్రామాలనే తనలో కలిపేసుకుని చరిత్రలోనే అతి పెద్ద విషాదాన్ని తీసుకొచ్చింది. ప్రస్తుతం కేదార్‌నాథ్ చేరుకోవాలంటే ఆ నదిని ఆనుకుని ఉన్న పర్వత శిఖరాల అంచుల మీదుగానే నడక సాగించాల్సి ఉంటుంది. ఇప్పుడు కొత్తగా నిర్మించబోయే రోప్ వే ప్రాజెక్టు కూడా ఆ నదికి సమాంతరంగా సగం దూరం ఎడమవైపు, మిగతా సగం కుడివైపుగా సాగేలా నిర్మాణం జరుపుకోనుంది. సోన్‌ప్రయాగ్ నుంచి మొత్తం 12.9 కి.మీ పొడవుతో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది.

"పర్వతమాల పరియోజన" పేరుతో పర్వత ప్రాంతాల్లో రవాణా సదుపాయాలను పెంపొందించేందుకు కేంద్ర సర్కారు సరికొత్త ప్రయత్నం మొదలుపెట్టింది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనా×%) నేతృత్వంలో "నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ (%చీనామీ%)" సంస్థను ఏర్పాటు చేసి, ఉత్తరాఖండ్ టూరిజం డెవలప్మెంట్ బోర్డ్‌తో కలిసి ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ద్వారా ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయనుంది. ఇందుకోసం రూ. 4,081 కోట్లు ఖర్చు చేయనుంది. దీన్ని డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ (%ఐదీఖీూ%) విధానంలో నిర్మించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రకారం నిర్మాణ సంస్థ ప్రాజెక్టును నిర్మించిన తర్వాత 35 ఏళ్ల పాటు నిర్వహించి, ఆ తర్వాత ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంటుంది. నిర్వహణ కోసం యాత్రికుల నుంచి వసూలు చేసే రుసుము ద్వారా నిర్మాణ వ్యయాన్ని, ఆపై నిర్వహణ ఖర్చులు, లాభాలను గడించవచ్చు. అయితే నిర్మాణ సంస్థలు రెండూ ప్రభుత్వ రంగ సంస్థలే కావడంతో లాభాపేక్షలేకుండా తక్కువ ఖర్చుతో ప్రయాణానానికి వీలు కల్పిస్తుంది. ప్రాజెక్టును 6 ఏళ్లలోగా పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

మొత్తంగా ఈ ప్రాజెక్టు ద్వారా యాత్రికులకు నడక శ్రమ తప్పడమే కాదు, ప్రయాణ సమయం సైతం పెద్ద మొత్తంలో ఆదా అవుతుంది. సాధారణంగా గౌరీకుండ్ నుంచి నడక మార్గంలో కేదార్‌నాథ్ చేరుకోడానికి 8-10 గంటల సమయం పడుతుంది. అదే ఇప్పుడు గౌరీకుండ్ కంటే 6 కి.మీ ముందే ఉన్న సోన్‌ప్రయాగ్ నుంచి 36 నిమిషాల్లో కేదార్‌నాథ్ చేరుకోవచ్చు. ఒక డైరెక్షన్లో ఏకకాలంలో 1,800 మందిని తీసుకెళ్లే సామర్థ్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనున్నారు.

వీటన్నింటి కంటే హెలీకాప్టర్, రోడ్ ప్రయాణాల్లో శిలాజ ఇంధనాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి జరిగే నష్టాన్ని కూడా ఈ రోప్ వే ద్వారా నివారించవచ్చు. ఇది పూర్తిగా విద్యుత్ శక్తి ఆధారంగా నడుస్తుంది కాబట్టి పర్యావరణానికి నష్టం కలిగించే ఎలాంటి కర్బన ఉద్గారాలు ఉండవు. నడవాల్సిన శ్రమ లేకపోవడంతో దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారులకు ఈ రోప్ వే ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

ఇదే మాదిరిగా హిమాలయాల్లో కొలువైన సిక్కు మతస్థుల పవిత్ర క్షేత్రం హేమ్‌కుండ్ సాహిబ్ చేరుకోడానికి కూడా కేంద్ర మంత్రివర్గం రోప్ వే ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేసింది. రూ. 2,730 కోట్ల ఖర్చుతో 12.4 కి.మీ పొడవున ఈ రోప్ వే నిర్మాణం జరగనుంది.

## పార్లమెంట్ హౌస్‌లో ఏర్పాటు చేయబోతున్న వేద గడియారం.. దీని ప్రత్యేకమేంటంటే




మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఆధునిక వేద గడియారాలు తయారవుతున్నాయి. ఇవి హిందీ, ఇంగ్లీషులో మాత్రమే కాకుండా 189 భాషలలో సమయాన్ని తెలియజేస్తాయి. ప్రస్తుతం, విక్రమాదిత్య పరిశోధన కేంద్రంలో ఒక వేద గడియారం ఏర్పాటు చేయడం జరిగింది. దీని యాప్ కూడా లాంచ్ కానుంది. ప్రారంభంలో, ఈ గడియారాన్ని ప్రధానమంత్రి కార్యాలయం, కొత్త పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేస్తారు.%గత సంవత్సరం ఫిబ్రవరి 29న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విక్రమాదిత్య వేద గడియారాన్ని ప్రారంభించారు. విక్రమాదిత్య వేద గడియారం ప్రపంచంలోనే మొట్టమొదటి గడియారం. ఇది భారతీయ సమయ గణనపై ఆధారపడి ఉంటుంది. ఈ గడియారం ప్రారంభించిన ఒక సంవత్సరం తర్వాత, 2025 మార్చి 30న విక్రమాదిత్య వేద గడియారం యాప్ ప్రారంభించడం జరుగుతోంది. దీంతో పాటు, 100 కంటే ఎక్కువ చిన్న వెర్షన్ల వేద గడియారాలు కూడా తయారు చేయడం జరిగింది. వీటిని దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ముఖ్యమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇది మన దేశ ప్రతిష్టను పెంచుతుందని భావిస్తున్నారు. ఈ వేద గడియారాలను ప్రత్యేక పద్ధతిలో తయారు చేస్తున్నామని విక్రమాదిత్య పరిశోధనా కేంద్రం డైరెక్టర్ శ్రీరామ్ తివారీ తెలిపారు. ఇందులో హిందీ, ఇంగ్లీషుతో పాటు దాదాపు 189 భాషలు ఉంటాయని అన్నారు. ఈ గడియారం ప్రత్యేకత గురించి మనం మాట్లాడుకుంటే, కరెంటు పోయినా ఈ గడియారం ఆగకుండా, దాని సమయం స్వయంచాలకంగా నడుస్తూ ఉండేలా ప్రత్యేక చిప్‌ని ఉపయోగించి దీనిని తయారు చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం, భోపాల్‌లో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ ఈ వేద గడియారం కొత్త వెర్షన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహూకరించారు. దీనిని ప్రధానమంత్రి కూడా ప్రశంసించారు. ప్రస్తుతం, ఇటువంటి వేద గడియారాలు విక్రమాదిత్య శోధపీఠ్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. కానీ త్వరలో ఇటువంటి 100 కు పైగా వేద గడియారాలు దేశ విదేశాలకు పంపించడం జరుగుతుంది. మొదటగా దీనిని ప్రధానమంత్రి కార్యాలయం, కొత్త పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విక్రమాదిత్య వేద గడియారం యాప్‌ను సిద్ధం చేసినట్లు విక్రమ్ విశ్వవిద్యాలయ పురావస్తు శాస్త్రవేత్త రామన్ సోలంకి తెలిపారు. ఈ యాప్ %ఉూ% ద్వారా ఆధారితమైనది. ఇది ఏ ప్రదేశంలోనైనా సూర్యోదయ సమయాన్ని ఖచ్చితంగా గుర్తించడంలో సహాయపడుతుంది. తదనుగుణంగా వేద సమయాన్ని లెక్కిస్తుంది. ఈ యాప్‌ను 189 కంటే ఎక్కువ భారతీయ మరియు ప్రపంచ భాషలలో చూడవచ్చు. ఈ గడియారం సూర్యోదయం నుండి చెల్లుతుంది. ఏ ప్రదేశంలో సూర్యోదయం అయ్యే సమయం ఏదైనా. అది ఆ స్థలం సమయ గణన ప్రకారం ఉంటుంది. ప్రామాణిక సమయం కూడా దానికి లింక్ చేయడం జరుగుతుంది. ఈ యాప్ ద్వారా, వేద సమయం, స్థానం, భారత ప్రామాణిక సమయం, గ్రీన్విచ్ సగటు సమయం, ఉష్ణోగ్రత, గాలి వేగం, తేమ, భారతీయ క్యాలెండర్, విక్రమ్ సంవత్, నెల, గ్రహ స్థానం, యోగా, భద్ర స్థానం, చంద్ర స్థానం, పండుగ, శుభ, అశుభ సమయం, ఘటి, నక్షత్రం, జయంతి, ఉపవాసం, పండుగ, చౌఘడియ, సూర్యగ్రహణం, చంద్రగ్రహణం, ఆకాశం స్థానం, గ్రహాలు, నక్షత్రరాశులు, గ్రహాల భ్రమణం మొదలైన వాటి గురించి సమాచారం ఈ వేద గడియారంలో ఇమిడి ఉంది.

# భారతదేశంపై సుంకాలు విధిస్తామన్న ట్రంప్..

## ఏప్రిల్ 2 నుంచి అమలు..!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా కాంగ్రెస్(పార్లమెంటు)ను ఉద్దేశించి ప్రసంగించారు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి చేసిన తొలి ప్రసంగం ఇది. ప్రపంచం మొత్తం ట్రంప్ ప్రసంగాన్ని చూస్తోంది. ఈ తరుణంలో ఆయన సుంకాలపై సంచలన ప్రకటన చేశారు. తమ నుంచి ఎవరు సుంకాలు వసూలు చేసినా, వారి నుంచి సుంకాలు వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు.%అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం(మార్చి 4) అమెరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. అతను సుంకాల విషయంలో భారతదేశం మరియు చైనాలను ఇరుకున పెట్టాడు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా నుంచి ఎవరు సుంకాలు వసూలు చేసినా, వారి నుంచి సుంకాలు వసూలు చేస్తామని ట్రంప్ అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ తన ప్రభుత్వ పనితీరు గురించి వివరించారు. అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ జాయింట్ సెషన్‌లో డొనాల్డ్ ట్రంప్ ప్రసంగించారు. జనవరి 20న అధికారంలోకి వచ్చిన తర్వాత తన ప్రభుత్వం ఏమి చేసిందో, భవిష్యత్తు ప్రణాళికలు ఏమిటో ఆయన వివరించారు. ఈ సందర్భంగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించడానికి ప్రయత్నిస్తూనే ఉంటానని ట్రంప్ అన్నారు. అమెరికా త్వరలోనే తిరిగి అగ్రస్థానానికి వచ్చిందని అన్నారు. అమెరికా గర్వం తిరిగి వచ్చిందని ట్రంప్ అన్నారు. విశ్వాసం తిరిగి వచ్చిందన్నారు. నాలుగేళ్లు, ఎనిమిదేళ్లలో సాధించిన దాని కంటే ఎక్కువగా తాను ఈ 43 రోజుల్లోనే సాధించినట్లు తెలిపారు. 6 వారాల్లో 400 కి పైగా నిర్ణయాలు తీసుకున్నానన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. అమెరికాను మళ్ళీ గొప్పగా మార్చడానికి అందరూ కలిసి పనిచేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. %ఔనూ% నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. తన మొదటి పదవీకాలంలో చాలా నియమ నిబంధనలు రూపొందించానని, ఈసారి కూడా అదే చేస్తున్నానన్నారు. అమెరికాకు వాక్ స్వాతంత్ర్యం తిరిగి వచ్చింది. అమెరికా అధికారిక భాషగా ఇంగ్లీషును చేస్తూ ఒక ఉత్తర్వుపై సంతకం చేశానని ట్రంప్ తెలిపారు. ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలకు నియామకాలు చేపడతామని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. బిడెన్‌ను లక్ష్యంగా చేసుకుని ట్రంప్ మాట్లాడుతూ, తన ప్రభుత్వ హయాంలో గుడ్ల ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. కానీ ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతున్నామన్నారు. ఒక విద్యుత్ ప్లాంట్ నిర్మిస్తున్నామని, తమ ప్రభుత్వం అలాస్కాలో గ్యాస్ పైప్‌లైన్‌పై కూడా పని చేస్తోందన్నారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేయడానికి, %ఇూ+జు%ని ఏర్పాటు చేసామన్నారు. దాని బాధ్యతను ఎలోన్ మస్క్‌కి అప్పగించానని, అతను ఇక్కడ ఉన్నట్లు తెలిపారు. భారీ పన్ను కోతలను ప్రకటించారు డోనాల్డ్ ట్రంప్. చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలు మన నుంచి సుంకాలు వసూలు చేస్తున్నాయని, ఇది మంచిది కాదన్నారు. ఏ దేశం మన నుండి సుంకాలు వసూలు చేసినా, మనం కూడా వారి నుంచి వసూలు చేస్తామని ఆయన అన్నారు. ఇది ఏప్రిల్ 2 నుండి ప్రారంభమవుతుంది. అమెరికాను మళ్ళీ ధనవంతులుగా మార్చడానికే సుంకాలు అని ట్రంప్ అన్నారు. తన ప్రసంగంలో, ట్రంప్ పోలీసుల కోసం ఒక కీలక ప్రకటన చేశారు. అమెరికాలో పోలీసు అధికారిని చంపడం మరణశిక్ష అని ఆయన అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి తాను అన్ని ప్రయత్నాలు చేస్తానని ట్రంప్ అన్నారు.